సూర్య www.suryaa.com 18 వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం | 30 జూలై 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 279
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం...నిరుద్యోగులకు మార్గనిర్దేశం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ షష్ఠి రా.2.10 వరకు, హస్త రా.10.32 వరకు వర్జ్యం ఉ.5.41 నుంచి 7.24 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.37 నుంచి 12.29 వరకు

## భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి
# విజయోత్సవాలు

● లోక్‌సభలో వాడి వేడిగా ఆపరేషన్ సిందూర్‌పై చర్చ ● దేశ భద్రతపై మేం కేంద్రానికి అండగా ఉంటామన్న విపక్షం ● 22 నిమిషాల్లోనే ఆపరేషన్ ముగిసిందంటూ విపక్షాలు విమర్శలు ● కలుగులో దాక్కున్న ముష్కరులకు పొగపెట్టిమరీ మట్టిలో కలిపేసాం ● పాక్ అణు హెచ్చరిక అబద్ధమని నిరూపించాం ● సైన్యాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేయటం సరికాదని వ్యాఖ్యలు ● ప్రతిపక్షాల వ్యాఖ్యలపై ప్రధాని మోడీ ధీటైన సమాధానం


6 లో

## వినే ధైర్యం మీకు లేదా మోడీజీ : ఖర్గే

● అదే లేకుంటే మీరు ప్రధాని పదవికి అనర్హులు ● చర్చ జరుగుతుంటే సభకు ప్రధాని ఎందుకు రారు? ● భద్రతా లోపాల వల్లే పహల్గాం ఉగ్రదాడి ఘటన జరిగిందన్నది నిజం, ● టెర్రర్ ఇన్‌ఫ్రా నడ్డివిరిగిందని కేంద్రం చెబుతున్నప్పుడు ఉగ్రదాడి ఎలా సాధ్యం ● పహల్గాం వరకు ఉగ్రవాదులు ఎలా వచ్చారు... ? పౌరులను ఎలా హతమార్చారు? ● పార్లమెంటులో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఆగ్రహం


6 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

● భారత స్టాక్ మార్కెట్ ర్యాలీ ● కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్న బెంచ్‌మార్క్ సూచీలు ● 446.93 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ ● 140.20 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## కాల్పులు విరమించడం తప్పే


6 లో

● పాక్‌పై పైచేయి సాధించే మంచి అవకాశం జారవిడిచారు ● కేంద్రం నిర్లక్ష్యం వల్లే అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు ● ప్రజల భావోద్వేగాలను తమకు ప్రయోజనకారిగా సర్కారు మార్చుకుంటోంది ● లోక్ సభలో సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్

## ఆపరేషన్ సిందూర్‌కు విపక్షాల సంపూర్ణ సహకారం

● హహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అత్యంత కిరాతకం ● దాడిలో పిల్లలు, యువకులు, వృద్ధులు చనిపోయారు ● భార్య కళ్ల ముందే భర్తను కాల్చి చంపేశారు ● లోక్‌సభలో కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆవేదన


6 లో

## ముగ్గురు తీవ్రవాదులను
# ఏరివేశాం

### ఆపరేషన్ మహదేవ్ పేరుతో హతం : అమిత్ షా

● పార్లమెంట్‌లో పహల్గమ్ దాడిపై చర్చలో పాల్గొన్న హోమ్‌మంత్రి ● అనేక కీలక విషయాలు వెల్లడించిన షా

పహల్గాంలో అమాయక టూరిస్ట్‌లను అతి దారుణంగా కాల్చి చంపిన ఉగ్రవాదులు వీరు. ఈ ముగ్గుర్నీ తాజాగా భారత సైన్యం మట్టుబెట్టింది. ఈ ఏరివేతకు ఆపరేషన్ మహదేవ్ అనే పేరు పెట్టారు. శ్రీనగర్ సమీపంలోని లిడ్వాస్ ప్రాంతంలోని దాచిగాం నేషనల్ పార్క్ సమీపంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఆపరేషన్ మహదేవ్ మొదలైంది.


6 లో

## అలాంటి సమయంలో యుద్ధాన్ని ఎందుకు ఆపారు?

● నాయకత్వం అంటే క్రెడిట్ తీసుకోవడం కాదు.. బాధ్యత అన్న ప్రియాంక గాంధీ ● కాల్పుల విరమణ ప్రకటన ట్రంప్ చేయడం ప్రధానమంత్రి బాధ్యతారాహిత్యమన్న ఎంపీ ప్రియాంక

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## కాలుష్యరహితమే
# హైదరాబాద్ లక్ష్యం

● పాతికేళ్ల అవసరాలకు తగినట్లు ప్రణాళికలు ● మెట్రో పనులు వేగవంతం చేయాలి ● నగరానికి ఐకానిక్‌గా మూసీ అభివృద్ధి ఉండాలి ● సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... అటువంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదన్నారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని సీఎం ఆదేశించారు.


3 లో

## మీనాక్షి నటరాజన్ పర్యటనను విజయవంతం చేయాలి


3 లో

● ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి ● మీనాక్షి నటరాజన్ చేపట్టిన పాదయాత్రలో స్వచ్ఛందంగా కార్యకర్తలు వేలాదిగా పాల్గొనాలి ● అందోల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి దామోదర్ రాజనరసింహ వెల్లడి

## బీసీలు బీజేపీకి బుద్ధిచెప్పే రోజులు వస్తాయి


2 లో

● అసెంబ్లీలో బీసీ బిల్లును చట్టం చేశాం ● స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇచ్చేలా పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించాం ● మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

## పామ్ ఆయిల్ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులతో ఆర్థికంగా బలపడాలి


2 లో

● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ● వికారాబాద్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో కలిసి ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ లో పాల్గొన్న మంత్రి

## అంతా ఇంతే!



అందుకేనేమో 'ఆపరేషన్ మహాదేవ్'..!

## ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు
# సమస్యలు లేకుండా చూస్తాం

● ప్రజా సమస్యలను పరిష్కరించడం ప్రజా ప్రతినిదుల భద్యత : డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ● తాండూరులో మంత్రి శ్రీధర్ బాబు, స్పీకర్ ప్రసాద్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

ప్రజా సమస్యలను పరిష్కరించడం ప్రజా ప్రతినిధి లక్ష్యం, లక్షణమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో పలు సంక్షేమ అభివృద్ధి శంకుస్థాపనలు,రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు శాసనసభ్యులు భుయ్యాని మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌లతో కలసి పాల్గొన్నారు.


3 లో

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్
# జెండా ఎగరేస్తాం


3 లో

## బీసీ ఉద్యమంలో పెద్దన్న పాత్ర

● బిసి ఇంటలెక్చువల్ ఫోరం ● రాజ్యాధికార ఉద్యమానికి కీలక భూమిక ● తొమ్మిదో షెడ్యూల్‌పై ఎత్తి చూపిన బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు


7 లో

## ఢిల్లీ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ సమావేశం

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్‌లు హాజరు


3 లో

● నూతన కార్యవర్గం ఎన్నిక ● ఢిల్లీ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా టి. శ్రీనివాసరావు, ● ప్రధాన కార్యదర్శిగా టీ.సూర్య ప్రకాష్ ● వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి.గోపికృష్ణ

## రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం - పూడిక తీస్తాం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని,అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లతో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల లోని 22 లక్షల ఎకరాలకు సాగునీరందుతుందని చెప్పారు. జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ స్వర్ణోత్సవాలు, నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంట్ సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిపి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, పండించడం జరిగిందని, ఇందులో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమైనది అన్నారు.సాగునీటితో పాటు నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

# కాలుష్యరహిత హైదరాబాదే లక్ష్యం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... అటువంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదన్నారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని సీఎం ఆదేశించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని... ఇందుకు రానున్న 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపొందించాలని

● పాతికేళ్ల అవసరాలకు తగినట్లు ప్రణాళికలు ● మెట్రో పనులు వేగవంతం చేయాలి...
● నగరానికి ఐకానిక్‌గా మూసీ అభివృద్ధి ఉండాలి ● ఎంఏయూడీ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి సూచించారు. ఇందుకుగానూ ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్పై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్లు తయారు చేయాలని సీఎం సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను నిషేధించాలని... నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలని సీఎం సూచించారు. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు. మార్గదర్శకాల రూపకల్పనలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాతబస్తీలో మెట్రో పనుల పరిస్థితిపైనా సీఎం ఆరా తీశారు. అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించబోమని హెచ్చరించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్గూడ జంక్షన్లో మూసీ రివర్ ఫ్రంట్కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్ను నిర్మించాలని సీఎం సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అనుమతులు, నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని అధికారులకు తెలిపారు. నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపైనా సీఎం సమీక్షించారు. మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని సీఎం ఆదేశించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలని... పార్క్, మీరాలం ట్యాంక్ తోపాటు నగరాన్ని వీక్షించేలా హోటల్ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి (హెచ్ఎండీఏ ఏరియా) కార్యదర్శులు ఇలంబర్తి, టి.కె.శ్రీదేవి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎఫ్సీడీఏ కమిషనర్ కే.శశాంక, వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఇ.వి. నరసింహారెడ్డి, జేఎండీ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

● ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి ● మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్టీసీకి రూ.6,800 కోట్లు
● 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం ● రైతు భరోసా ,రైతు రుణమాఫీ..సన్న వడ్లకు 500 బోనస్ అందించాం
● నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ నేతలు అజారుద్దీన్, నవీన్ యాదవ్ లతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 కోట్ల ఉచిత టికెట్లు ఇప్పటి వరకు పూర్తయ్యే..6800 కోట్ల రూపాయలు విలువైన ఉచిత ప్రయాణం జరిగింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం .లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నారు. రైతు భరోసా ,రైతు రుణమాఫీ..సన్న వడ్ల కు 500 బోనస్ అందించాం. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. హైదరాబాద్ నగరానికి సంబంధించి గత ప్రభుత్వం సిటీ అవతల కొల్లూరు లో ఇల్లు కట్టినారు..అక్కడ కి పోయే పరిస్థితి లేదు. వారి ఉపాధి ఇక్కడ.. వారి నివాసాలు అక్కడ ఉండలేకపోతున్నారు. ప్రభుత్వం వారు నివసించే దగ్గరే ఇల్లు కట్టాలని ప్రణాళికలు వేస్తుంది. స్థలాలు ఉన్న వారికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు స్థలాలు లేని వారికి ఎలా ఇల్లు ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నాం. హైదరాబాద్ లోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నూతన్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. హైదరాబాద్ లో దాదాపు 50 వేల రేషన్ కార్డులు వెరిఫికేషన్ పూర్తయ్యాయి..వాటిని పంపిణీ చేస్తాం. 2 లక్షల 80 వేల యూనిట్లు ఆరు కిలోల సన్న బియ్యం తీసుకునే అవకాశం పొందాయి. లక్షా 50 వేల కొత్త యూనిట్లు పేర్లు కొత్తగా రేషన్ కార్డుల్లోకి వచ్చాయి. రాజకీయాలకు అతీతంగా అర్హతలను బట్టి రేషన్ కార్డులు మంజూరు చేశాం. తెలంగాణ వచ్చిన తర్వాత గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంది. గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచాం. పేదలకు మాత్రమే పరిమితమైన సన్న బియ్యం పేదలకు పంపిణీ చేస్తుంది. హైదరాబాద్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అనేక ఫ్లై ఓవర్ లు అండర్ పాస్ లు ,ఎస్టీపి లు, పార్క్ లు డ్రెయినేజీ లు నిర్మిస్తున్నాం. తెలంగాణ వచ్చిన తర్వాత హైదరాబాద్ కి కృష్ణ గోదావరి తప్ప అదనంగా ఒక్క చుక్క నీరు తేలేదు... కాంగ్రెస్ హయాంలో తెచ్చిన నీరు తప్ప మళ్ళీ రాలేదు. గోదావరి ఫేజ్ 2 కింద 15 టీఎంసీ ల నీళ్ళు తెచ్చే ప్రక్రియ కొనసాగుతుంది. హైదరాబాద్ నగరం పెరుగుతుంది . వాటర్ హార్వెస్టింగ్ చేసి అండర్ గ్రౌండ్ వాటర్ పెంచడానికి అవగాహన కల్పిస్తున్నాం. హైదరాబాద్ కాలుష్య రహితంగా మారుస్తున్నాం.. రింగ్ రోడ్డు లోపల ఈవి, సిఎన్జీ, ఎల్పిజి ఆటో లు మాత్రమే అనుమతులు ఇచ్చాం. ఆర్టీసీ బస్సులు కూడా ఎలక్ట్రిక్ బస్సులు మారుస్తున్నాం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెరుగైన సేవలు అభివృద్ధి కోసం అధికార పార్టీకి గెలిపించండి. గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తున్నాం. ప్రజయుత కార్యక్రమాలు చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి. ముఖ్యమంత్రి సహచర మంత్రుల సహకారంతో క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నాం అభివృద్ధి చేస్తున్నాం. అభ్యర్థులు స్థానిక జూబ్లీహిల్స్ నియోజకవర్గం కి చెందిన వారే ఉంటారు. అభ్యర్థులు ఎవరున్నా అందరూ కలిసి పనిచేస్తారు..టికెట్ ఎవరు అనేది పార్టీ నిర్ణయిస్తుంది. ఆశావహులు అన్ని డివిజన్ లలో తీరుతారు..పాత్ బలోపేతం చేస్తారు. బయట వారికి టికెట్ ఇవ్వం.. అందరం కలిసి పనిచేస్తాం. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
అభ్యర్థుల పై సర్వే జరుగుతుంది ఎవరు మెరుగ్గా ఉంటే వారికి అవకాశాలు వస్తాయి.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నాం..ఇక్కడ కూడా గెలుస్తాం. స్థానిక ప్రజలతో మమేకమై.. వారికి అందుబాటులో ఉన్నవారికి అవకాశం ఇస్తాం. పార్టీ నేతల సమన్వయం కోసం ఆరుగురు కార్పొరేషన్ చైర్మన్లు ముగ్గురు మంత్రులం మా ప్రభుత్వ కార్యక్రమాలు తీసుకుపోతున్నాం. ప్రజా సమస్యల పరిష్కారం అయి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ను గెలిపించండి. అందరం ఐక్యంగా పోరాడతామని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

**సింగిరెడ్డి నారాయణ రెడ్డికి మంత్రి పొన్నం నివాళి**

తెలుగు సాహితీవేత్త ,జ్ఞానపీఠ పురస్కార గ్రహీత సింగిరెడ్డి నారాయణ రెడ్డి జయంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి ఘన నివాళులు అర్పించారు. తమ పూర్వ కరీంనగర్ జిల్లా హనుమాజీపేట గ్రామానికి చెందిన సీ నారాయణ రెడ్డి పద్య ,గేయ కావ్యాలు, చలనచిత్ర గీతాలు ,యాత్ర కథనాలు, సంగీతం, నృత్య రూపకాలు, విమర్శన గ్రంథాలు రాశారు. ఆయన రాసిన విశ్వంభర కావ్యానికి జ్ఞానపీఠ పురస్కారం లభించింది. సినారె అనేక రచనలు చేశారని అవి సమాజాని ప్రభావితం చేసేలా ఉండేవని ఆయన మూడు వేలకు పైగా సినిమా పాటలు రాశారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు.తన పాండిత్యం తెలుగు భాషాభివృద్ధి కి విశేష కృషి చేసిన సినారె తెలుగు సాహితీ వినీలాకాశంలో ధృవతార గా నిలిచారు. ఆయన రాజ్యసభ సభ్యుడి తో పాటు ఎన్నో గొప్ప గొప్ప పదవులు అనుభవించిన సింగిరెడ్డి నారాయణ రెడ్డి జయంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన నివాళులు అర్పించారు.



# బీసీలు బీజేపీకి బుద్ది చెప్పే రోజులు వస్తాయి

● అసెంబ్లీలో బీసీ బిల్లును చట్టం చేశాం ● స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇచ్చేలా పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించాం ● కేంద్రం వద్ద పెండింగ్‌లో బీసీ బిల్లు ● బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును వెంటనే కేంద్రం ఆమోదించాలి ● బిల్లుకు చట్టబద్ధత లభించేలా తెలంగాణ బీజేపీ ఎంపీలు కృషి చేయాలి ● బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు బీసీలు కలిసి రావాలి ● పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ(సీతక్క)

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీ రిజర్వేషన్ల పెంపునకు అసెంబ్లీలో బిల్లు పాస్ చేశామని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ(సీతక్క) స్పష్టం చేశారు. మంగళవారం మంత్రి సీతక్క కామారెడ్డిలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇచ్చేలా పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించాం
బిల్లు, ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును వెంటనే కేంద్రం ఆమోదించాలి. బిల్లుకు చట్టబద్ధత లభించేలా తెలంగాణ బీజేపీ ఎంపీలు కృషి చేయాలి. బీసీలకు ప్రస్తుతం 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు బీసీలు కలిసి రావాలి.
బీజేపీకి కావాలంటే అంతకన్నా ఎక్కువ కూడా ఇవ్వవచ్చు. కొర్రీలు పెట్టి కాలయాపన చేయడం బీజేపీకి తగదు. బీజేపీ ఎంపీలకు బీసీ రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి లేదు, అందుకే కుల గణనలో పాల్గొనలేదు. బీసీ సోదరులే బీజేపీకి బుద్ధి చెబుతారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు కోసం అన్ని పార్టీలను కలువుకుని పార్లమెంటును స్థంబింప చేస్తాం. బీజేపీ ఢిల్లీ ప్రభుత్వం దిగి రాకపోతే, బీజేపీ పని గల్లీలో చూస్తామని మంత్రి సీతక్క హెచ్చరించారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం ఢిల్లీ స్థాయిలో మూడు రోజుల పోరాటం. బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్ స్తంభింప చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. చట్ట బద్ధత కోసం రాష్ట్ర పతిని కలుస్తాం. 42శాతం బీసీ బిల్లు ఆమోదం కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాడుతాం. బీజేపీ నేతలు కోడి గుడ్డుపై ఈకలు పీకడం మానుకోవాలి. బీసీ బిల్లు పై అభ్యంతరాలు ఉంటే చర్చిద్దాం, కానీ కొట్లాటలు సృష్టించవద్దు. గ్రామ పంచాయతీ లకు రెండేళ్లుగా ఎన్నికలు లేక 6వేల కోట్లు నష్టపోయాం. ప్రజల ఇబ్బందులు చూస్తే పంచాయతీ రాజ్ మంత్రిగా బాదేస్తుంది. బీసీ రిజర్వేషన్ల ను బీజేపీ అడ్డుకునే కుట్ర చేస్తుంది. బీసీ బిల్లు పై అభ్యంతరాలు ఉంటే పార్లమెంట్ లో చర్చకు పెట్టండి అని మంత్రి సీతక్క బీజేపీ నేతలకు సవాల్ విసిరారు.

# పామ్ ఆయిల్ పంటలు సాగు చేస్తూ అధిక ఆదాయం, ఆర్థికంగా బలపడాలి

● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
● వికారాబాద్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో కలిసి ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ లైవ్‌లో పాల్గొన్న మంత్రి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జూలై 29):పామ్ ఆయిల్ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులతో ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు.మంగళవారం వికారాబాద్ పరిసర ప్రాంతంలోని కొత్రేపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాన్ టేషన్ డ్రైవ్ లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రైతులను ఆదుకునే దిశగా పనిచేస్తుందన్నారు. పామ్ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు ఆర్జించడంతో పాటు మూడు సంవత్సరాల పాటు అంతర్గత కూరగాయ పంటలతో వ్యవసాయం సాగు చేయవచ్చునని మంత్రి తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రైతులకు మొక్కలు ఇవ్వడంతో పాటు డ్రిప్ పరికరాలను అందించే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని అదేవిధంగా మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక దిగుబడి వచ్చే విత్తనాలను రైతులకు అందించాలని మంత్రి సూచించారు. జిల్లాలో పెద్ద మొత్తంలో ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసినట్లయితే రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఫ్యాక్టరీని శంకుస్థాపన చేసుకుందామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునే దిశగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను అమలుపరుస్తున్నామని, త్వరలోనే పంటల బీమా ను కూడా వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాముఖ్యత నిస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర లోనే వ్యవసాయ రంగం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని, రైతులను రుణ బారం నుండి విముక్తులను చేయడానికి 25 లక్షల మంది రైతులకు చెందిన 21 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని సభాపతి తెలిపారు. రైతు భరోసా ను ఏడాదికి ఎకరాకు 12 వేలకు పెంచి కేవలం తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో వేయడం జరిగిందని ఆయన అన్నారు. రైతు బీమా, సన్న రకాల వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.రైతుల కష్టాలు తీర్చడానికి భూ భారతి తీసుకువచ్చని ఆయన అన్నారు.మన వికారాబాద్ జిల్లాలో మంచి సారవంతమైన భూములు ఉన్నాయని, ఆయిల్ ఫాం పంటకు అనుకూలంగా ఉంటాయని ఆయన తెలిపారు. వరి పంటకు అవసరమైన ఒక్క ఎకరం నీటితో నాలుగు ఎకరాల ఆయిల్ ఫాం తోటలను సాగు చేయవచ్చని, నాటిన మొదటి నాలుగు సంవత్సరాలు 50 వేల 918 రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందని ఆయన తెలిపారు.ఆయిల్ ఫాం మొక్కలను ఒకసారి నాటితే 40 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని ఆయన అన్నారు.దొంగల భయం, కోతుల బెడద, చీడపీడలు బాధ ఉండదని ఆయన అన్నారు.ఆయిల్ ఫాం గెలలను ఫ్యాక్టరీ వాళ్ళే డైరెక్ట్ గా కొనుగోలు చేస్తారు కాబట్టి మార్కెటింగ్ ఇబ్బందులు కూడా ఉండవని సభాపతి తెలిపారు.మన దేశం ఏడాదికి లక్ష కోట్ల విలువైన ఆయిల్ ఫాం ను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటుందనికాబట్టి మన దగ్గర ఎప్పటికీ డిమాండ్ ఉంటుందని ఆయన అన్నారు.ఆయిల్ ఫాం తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలని , ఆయిల్ ఫాం తోటల సాగుకు ఆసక్తి ఉన్న రైతులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని సభాపతి అన్నారు.గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సాగునీరు అందించే పథకాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ప్రాణహిత- చేవెళ్ల మరియు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పనులకు నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల పథకం ద్వారా వచ్చే అయిదేళ్ళలో మన ప్రాంతానికి సాగు నీరు తెస్తానని సభాపతి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ షేక్ మన్ భాష, డిప్యూటీ డైరెక్టర్ నీరజ గాంధీ , జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి సత్తార్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజా రత్నం, ఆర్డీఓ వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

**గతంలో భూవివాదం కేసులో దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్లో హైకోర్టు తీర్పునకు సంబంధింన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి .. తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. అయితే ఈ అంశంపై పిటిషనర్ తరవు న్యాయవాది రితీష్ పాటిల్.. కోర్టు సాక్షిగా క్షమాపణ కోరారు. కేసు విత్డ్రా చేసుకునేందుకు అనుమతివ్వాలని కోరారు. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ సీజేఐ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీస్పై లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. సమాధానం ఆమోదయోగ్యంగా ఉంటేనే.. కోర్టు పరిగణలోకి తీసుకుంటుందని సీజేఐ పేర్కొన్నారు. ఈ కేసుపై తదుపరి విచారణను ఆగస్టు 11 కు వాయిదా వేశారు.

## ఆదివాసులను హిందూ మతంలో విలీనం చేయాలన్న కుట్ర

**భద్రాచలం మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మిడియం బాబురావు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆదివాసులను హిందూ మతంలో విలీనం చేయాలన్న ప్రయత్నం పూర్తిగా రాజకీయ లక్ష్యాలతో కూడినదనే విషయాన్ని ఆదివాసులు గ్రహించాలని, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న 2027 జనాభా లెక్కల మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్ లేక ప్రకృతి ఆరాదకులుగా ప్రత్యేక క్యాటగిరిగా గిరిజన తెగలను గుర్తించాలని భద్రాచలం మాజీ పార్లమెంట్ సభ్యులు ( ఎంపీ ), తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మిడియం బాబురావు అన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జనగణనలో షెడ్యూల్ ట్రైబ్స్ కాలం కేటాయించాలానే అంశంపై సెమినార్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘం పూసం సచిన్ అధ్యక్షతన జరిగింది. బాబురావు మాట్లాడుతూ.. ఆదివాసులను హిందూ మతంలో విలీనం చేయాలన్న ప్రయత్నం పూర్తిగా రాజకీయ లక్ష్యాలతో కూడినదనే విషయాన్ని ఆదివాసులు గ్రహించారు. దేశవ్యాప్తంగా తమ మతాన్ని ప్రత్యేక మతంగా గుర్తించాలనే డిమాండ్తో బలంగా ముందుకు వస్తున్నారు. ఇది సెంట్రల్ ఇండియాలో మరింత బలంగా ఉంది. 1951లో 18.4 లక్షల మంది ఓఆర్పీ కింద నమోదు కాగా, 2011లో ఇది 79.3 లక్షలకు పెరిగింది. సర్ణాధర్మంగా నమోదు చేసుకున్న వారి సంఖ్య 1991లో 18 లక్షల నుంచి 2011లో 35 లక్షలకు పెరిగింది. సర్ణ ధర్మం, సర్ణ మతం లేదా పవిత్ర అడవుల మతం అని కూడా పిలుస్తారు. ఇది గిరిజన వర్ణాలు, ముఖ్యంగా చోటా నాగపూర్ పీఠభూమి ప్రాంతంలో ఆచరించే, ప్రకృతిని ఆరాధించే విశ్వాసం. ఆదివాసులు చారిత్రకంగా గ్రామ, కుల వ్యవస్థకు బయట అడవుల్లో జీవించారు. క్రమంగా వారు తమ భాష, మతం, సంస్కృతిని ఏర్పరచుకుని... ప్రత్యేకతను నిలబెట్టుకున్నారు. వారి పోరాటంలో వారి చరిత్రే వారికి ఆయుధంగా ఉంది. వారి ప్రత్యేక మత, భాష, సంస్కృతి ఉనికిని తొలగించడాన్ని వారి చరిత్రను చెరిపివేసే ప్రయత్నంగా చూడాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో 33 తెగలు 33 లక్షల మంది ఉన్నారు. వీరు ప్రధానంగా ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 1180 షెడ్యూల్డ్ గ్రామాలు, మైదాన ప్రాంతంలోని అన్ని జిల్లాల్లో నివసిస్తున్నారు. ఆదివాసి గిరిజన తెగల్లో ముఖ్యంగా కోయ, గోండి,కొలామి, లంబాడా,ఎరుకల భాషలు స్వంత మాండలికాలలో మాట్లాడతారు. వీరు మాట్లాడే భాషలకు లిపి లేకపోవడం వలన ఉనికిని కోల్పోతున్నాయి. ఆదివాసి గిరిజన తెగలు తరతరాలుగా పూర్వీకుల నుండి కొండలు, నదులు, చెట్లు, జంతువులు,ప్రకృతిని దైవంగా కొలుస్తారు.ఇవి వారి వారి తెగల సాంప్రదాయ మతపరమైన ఆచారంగా కొనసాగుతువస్తున్నది.వీరు విగ్రహారాధన కాకుండా ప్రకృతినే ఆరాధ్య దైవంగా కొలుస్తూ వస్తున్నారు. తెగల సంస్కృతి,ఆచారాలు,క్రతువులు పాటిస్తూ ఇతర మతాల ఆచారాలకు దూరంగా ఉంటూవస్తున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఇతర మతాల ప్రభావంలో పడుతున్నారు. దీనివలన ఆదివాసి గిరిజన తెగల స్వంత సాంస్కృతిక మరియు సామాజిక అస్థిత్వం ప్రమాదంలో పడుతోంది. దేశంలో ఇప్పటివరకు జరిగిన జనాభా లెక్కల్లో ఇతర మతపరమైన ఆచారాలలో నమోదు చేయబడ్డారు. వారు వేర్వేరు ఆదివాసి గిరిజన విశ్వాసాలు మరియు ఆచారాలకు చెందినవారనే వాస్తవాన్ని ఇది అస్పష్టం చేస్తుంది. తెలంగాణలోని 33 షెడ్యూల్ తెగల ప్రజల గణన కోసం కేంద్ర ప్రభుత్వం 2027లో చేపడుతున్న జనాభా లెక్కల్లో మతం అనే క్యాటగిరిలో షెడ్యూల్ తెగలు లేదా ప్రకృతి ఆరాదకులుగా ప్రత్యేక కాలంను చేర్చేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘం పూసం సచిన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవి కుమార్, ఎర్మ వున్నం, సహాయ కార్యదర్శులు ఆత్రం తనుష్, తొడసం శంబు, కోరేంగా మాలశ్రీ, దుగ్గి చిరంజీవి, అశోక్, భాగల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ గేట్లు ఎత్తి నీటి విడుదల



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఎగువ నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 590.00(312.04 టీఎంసీలకు) అడుగులకుగాను ప్రస్తుతం 586.60 అడుగులకు చేరింది. ప్రాజెక్టు గేట్లు ఎత్తిన నేపథ్యంలో.. దిగువ భాగంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. 18 ఏళ్ల తర్వాత.. నెల ముందుగానే నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. సాగర్ గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాగార్జున సాగర్ మనకు ఆధునిక దేవాలయం. సాగర్కు నెహ్రూ పునాది వేస్తే.. ఇందిరాగాంధీ ప్రారంభించారు. 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే గొప్ప ప్రాజెక్టు ఇది అని పేర్కొన్నారు.

**ఉత్తమ్పై కోమటిరెడ్డి ఆగ్రహం..!**

ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. నాగార్జున సాగర్ డ్యాం గేట్లు ఎత్తడానికి బేగంపేట ఎయిర్పోర్ట్ నుంచి హెలికాప్టర్లో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, జిల్లా ఇంఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ బయలుదేరాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకే బేగంపేట ఎయిర్పోర్టుకు కోమటిరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ చేరుకున్నారు. అయితే.. 10 గంటల వరకు మంత్రి ఉత్తమ్ రాకపోవడంతో.. కోమటిరెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో బేగంపేట విమానాశ్రయం నుంచి ఆయన అలిగి వెళ్లిపోయినట్లు సమాచారం.

# ఢిల్లీ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ సమావేశం!



న్యూఢిల్లీ, జులై 29: దేశ రాజధాని న్యూఢిల్లీలో పనిచేస్తున్న తెలుగు జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, సి.ఆర్.మీడియా అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ హామీ ఇచ్చారు.న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు ప్రింట్, ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ఐజేయూ సభ్యుల సమావేశం మంగళవారం న్యూఢిల్లీ ఏపీ, తెలంగాణా భవన్ సముదాయం లోని గురజాడ సమావేశ మందిరంలో టీవీ 5 ప్రతినిధి టి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. తాము ఎదుర్కుంటున్న సమస్యలను వివరిస్తూ, వాటిని పరిష్కారం చేయాలని రెండు తెలుగు రాష్ట్రాల మీడియా అకాడమీల చైర్మన్ లను ఆయన కోరారు. టీ.యు.డబ్ల్యు.జే. అధ్యక్షుడు కే.విరాహత్ అలీ, ఏపీ యూడబ్ల్యూజే అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు సమావేశంలో మాట్లాడుతూ డిల్లీ లోని తెలుగు జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తామని, డిల్లీ జర్నలిస్టులకు అండగా ఉంటామనివారిద్దరూ హామీ ఇచ్చారు. ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ గతంలో డిల్లీ తెలుగు జర్నలిస్టుల సంక్షేమానికి జరిగిన కృషిని, ఐజేయూ సాగించిన ప్రయత్నాలను వివరించారు.అనంతరం డిల్లీ తెలుగు జర్నలిస్టుల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐ. జే.యూ. స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం. ఎ.మాజిద్, జాతీయ కార్యదర్శులు వై.నరేందర్ రెడ్డి , డి.సోమసుందర్, టి.యు.డబ్ల్యు.జే. ప్రధాన కార్యదర్శి కే.రామ్ నారాయణ్ పాల్గొన్నారు. ఢిల్లీ తెలుగు జర్నలిస్టులు సమావేశంలో పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం :** ఢిల్లీ తెలుగు జర్నలిస్ట్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా టి. శ్రీనివాసరావు( టివి 5 బ్యూరో చీఫ్ )ను ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి.గోపికృష్ణ (10 టివి బ్యూరో చీఫ్) ప్రధాన కార్యదర్శిగా టి.సూర్య ప్రకాష్ (ఆంధ్రజ్యోతి చీఫ్ రిపోర్టర్)లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శ్రీమతి పి.కళ శ్రీనివాస్ ( ప్రైమ్ 9 బ్యూరో చీఫ్ ) ఎండి.మదార్ (వి6 బ్యూరో చీఫ్), కోశాధికారిగా ఎం.వి. శివరావు ( బిగ్ న్యూస్ బ్యూరో చీఫ్ ), సంయుక్త కార్యదర్శులుగా ఎం.సత్య (ఆంధ్రప్రభ బ్యూరో చీఫ్), విద్యాసాగర్ (ఆంధ్రజ్యోతి కరస్పాండెంట్), ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తాం



- ప్రజా సమస్యలను పరిష్కరించడం ప్రజాప్రతినిదుల భద్యత : రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క
- తాండూరు నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు,స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, నూతన రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 29):ప్రజా సమస్యలను పరిష్కరించడం ప్రజా ప్రతినిధి లక్ష్యం, లక్షణమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో పలు సంక్షేమ అభివృద్ధి శంకుస్థాపనలు,రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు శాసనసభ్యులు భయ్యాని మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కందనెల్లి జిపిఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సభలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ.... ప్రజా సమస్యలు, బాధలను అర్థం చేసుకొని ప్రజా పాలనను చేపట్టడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాల్లో చేపట్టని పనులన్నింటిని పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇంకా భవిష్యత్తులో అధిక నిధులను కేటాయిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డు లేని అర్హులైన పేదవారికి కార్డులను అందిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల కుటుంబాలకు గాను 95 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణాల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 మంజూరు చేస్తూ, ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుడికి 5 లక్షల చొప్పున దంగదును జమ చేయడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడికి వైద్య సదుపాయి నిమిత్తం ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయలను అందించడం జరుగుతుంది ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేందుకు వీలుగా 25 ఎకరాల్లో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి పాఠశాలలు భవిష్యత్తు తరాలకు ఎంతగానో దోదపడుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం నిన్నేం తీసుకుందని ఆయన అన్నారు. జనాభాలో సగభాగమైన మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందజేయడం జరుగుతుందని, ఒక సంవత్సరంలోనే 21 వేల కోట్ల రుణాలను అందించిన ఘనత ప్రజాపాల ప్రభుత్వందని ఆయన తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయంగా మహిళలకు ఆర్టీసీల్లో బస్సులను అద్దెకివ్వడం, సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం మహిళలకు తోడ్పాటు అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రైతుల పక్షపాతిగా రైతుల బాధలను తెలుసుకున్న ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలతో ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. వసతి గృహాల్లో మెస్ చార్జీలను పెంచి నాణ్యమైన భోజనాన్ని అందించడంతో పాటు వసతి గృహాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. లో వోల్టేజ్ ని అధిగమించేందుకు గాను రాష్ట్రంలో అవసరానున్న ప్రాంతంలో విద్యుత్తు సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జనాభా ప్రాతిపదికన బహుజనుల రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వ తీర్మానాన్ని కేంద్రానికి సమర్పించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఆమోదం తెలువుతుందని ఆశిస్తున్నామని మంత్రి అన్నారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ....తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు.గత ముఖ్యమంత్రి పదేళ్లలో ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేశారని, ఇప్పుడు దానికి నెలకు ఆరు వేల 500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు.అప్పులకు వాయిదాలు, వడ్డీలు కడ్తూనే మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల లోపు కరంటు వాడుకునే పేదల కుటుంబాలకు ఉచిత కరంటు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంపు, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు మంజూరు ఇలా పేదలకు మేలు జరిగే పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పంచాయితీ రాజ్ , ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు కాగా పనులు వేగంగా జరుగుతున్నాయి. అదేవిధంగా కోట్ పల్లి ప్రాజెక్టు అభివృద్ధి కోసం 90 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయనీ అని తెలిపారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సంక్షేమ కార్యక్రమాలు పొందేందుకు రేషన్ కార్డు ఎంతగానో దోదపడుతుందన్నారు. రేషన్ కార్డులు ఉన్నవారికి సన్న రకం బియ్యం పొద్దు తారని, దీనివల్ల ఎంతమంది పేదలు లబ్ధి పొందుతారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి అరుడైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో 75 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు రుణమాఫీని చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వికారాబాద్ నుండి తాండూర్ వరకు 63 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణాలకు నాంది పలకడం జరిగిందని మంత్రి సందర్భంగా తెలిపారు.ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం కొత్త రేషన్ కార్డులు పంపిణీ ఆయన తెలిపారు.మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ లు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కొత్తగా 22,503 రేషన్ కార్డులు ఇస్తూ 71 వేల మందికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. తాండూర్ నియోజకవర్గం లో కొత్తగా 7,043 కార్డులు మంజూరు కాగా దీనితో 22,292 మంది కి లబ్ధి చేకూరుతుంది. ఇలా బషీరాబాద్ లో 706, పెద్దెముల్ లో 1939, తాండూరు మండలం మరియు మున్సిపల్ లో 3315,యాలాలలో 1083 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, డిసిసిబి చైర్మన్ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రవాస భారతీయ సేవా కేంద్రాలకు ప్రత్యేక బడ్జెట్ లేదు

### బీజేపీ ఎంపీ అరవింద్ ధర్మపురి ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



న్యూఢిల్లీ : లోక్సభలో ప్రవాస భారతీయ సేవా కేంద్రాలు ఎలా పనిచేస్తున్నాయన్న అంశాన్నిజరిగిన సమావేశంలో, బీజేపీ ఎంపీ అరవింద్ ధర్మపూరి ప్రస్తావిస్తూ, ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వలస వెళ్ళే భారతీయ కార్మికుల హక్కులు మరియు భద్రతపై ప్రభుత్వ చర్యల గురించి ప్రశ్నించారు.ఈ సందర్భంగా విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ సమాధానం ఇస్తూ, ప్రస్తుతానికి నాలుగు ప్రవాస భారతీయ సేవా కేంద్రాలు విదేశాల్లో కౌలాలంపూర్ (మలేసియా), దుబాయ్ (యుఏఈ), జెడ్డా మరియు రియాద్ (సౌదీ అరేబియా) పనిచేస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో ఢిల్లీలో ఒక ప్రవాస భారతీయ సేవా కేంద్రాలుఉండగా, కోచి, హైదరాబాద్, చెన్నై, లక్నో, పాట్నా మరియు చండీగఢ్లలో ఆరు ప్రాంతీయ ప్రవాస భారతీయ సేవా కేంద్రాలు కార్యకలాపాల్లో ఉన్నాయని వివరించారు. విదేశాలలోని ప్రవాస భారతీయ సేవా కేంద్రాలుఅందించే సేవల ఖర్చు భారతీయుల సంక్షేమ నిధి ద్వారా నిర్వహించబడుతుందని మంత్రి పేర్కొన్నారు. వీటి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదని తెలిపారు.సురక్షిత మరియు చట్టబద్ధమైన వలసను నిర్ధారించేందుకు ఈ మైగ్రేట్ పోర్టల్ ప్రధాన పాత్ర పోషిస్తోందని ఆయన తెలిపారు. ఈ డిజిటల్ ప్లాట్ఫామ్లో విదేశీ దారులు, నమోదు చేసుకున్న రిక్రూటింగ్ ఏజెంట్లు మరియు వలసదారులు ఒకే వేదికపై కలుసుకుంటారు. అలాగే మోసపూరిత నియామక ప్రక్రియలపై హెచ్చరికలు జారీ చేయడం, ప్రత్యేక హెల్ప్లైన్ నడిపించడం వంటి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రవాసి భారతీయ బీమా యోజన , మరియు ప్రీ–డిపార్చర్ ఓరియెంటేషన్ అండ్ ట్రైనింగ్ కార్యక్రమాలు కూడా కార్మికులకు దేశవిదేశాలలో ఉద్యోగానికి సిద్ధం అయ్యేలా చేస్తున్నాయని వివరించారు. ప్రీ–డిపార్చర్ ఓరియెంటేషన్ అండ్ ట్రైనింగ్ కార్యక్రమం ద్వారా కార్మికులకు స్థానిక భాష, సంస్కృతి, చట్టాలు మరియు ఉద్యోగ ప్రామాణికాలపై అవగాహన కలిగించబడుతుంది. అని వివరించారు. అంతేకాకుండా, గల్ఫ్ దేశాలలో ఉద్యోగానికి వెళ్తున్న మహిళా కార్మికుల నియామకం మాత్రమే ప్రభుత్వ నడువుతున్న రిక్రూటింగ్ ఏజెన్సీల ద్వారానే జరగాలని నిబంధన విధించారని మంత్రి పేర్కొన్నారు, ఇది ఇమిగ్రేషన్ చెక్ రిక్వైర్డ్ వర్గానికి చెందినవారికి మరింత రక్షణ కల్పించే ఉద్దేశంతో చేపట్టిన చర్యగా చెప్పారు.

చివరిగా, వేతన చెల్లింపులు నిలిపివేత, అత్యవసర సెలవు తిరస్కరణ లేదా పాస్పోర్ట్ నిల్వ వంటి సమస్యల కారణంగా చిక్కుల్లో ఉన్న భారతీయులకు సహాయం చేయడం కోసం భారత దౌత్య మిషన్లు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయని మంత్రి తెలిపారు. ఈ కోణంలో, అవసరమైన వారికి ఎమర్జెన్సీ సర్టిఫికెట్లు ఉచితంగా జారీ చేస్తారని చెప్పారు.

# అందోల్‌లో మీనాక్షి నటరాజన్ పర్యటనను విజయవంతం చేయాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆగస్టు 1న సాయంత్రం 5 గంటలకు అందోల్ నియోజక వర్గంలో చేపట్టిన పాదయాత్ర తో పాటు ఆగస్టు 2న జరిగే శ్రమదానం , పార్టీ కార్యకర్తల తో సమావేశం ను విజయవంతం చేయటానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారి అధ్యక్షతన సంగారెడ్డి లోని తన నివాసం లో నియోజక వర్గ స్థాయి ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ లో ఉన్న అన్ని విభాగాల శ్రేణులు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పార్టీ ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా కోరారు. ఈ ఆత్మీయ సమన్వయ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , అందోల్ నియోజక వర్గం లోని కాంగ్రెస్ పార్టీ 9 మండలాల అధ్యక్షులు , ఆత్మ కమిటీ ల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు , మాజీ జడ్పీటీసీ లు . మాజీ ఎంపీపీ లు , మాజీ సర్పంచ్ లు , మాజీ ఎంపీటీసీ లు , మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల అధ్యక్షులు, యూత్ విభాగం నియోజక వర్గ ముఖ్య నేతలు , పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అందోల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి దామోదర్ రాజనరసింహ వెల్లడి



గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఫలక్‌నుమా సర్కిల్ - 10, ఛార్మినార్ జోన్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.29/EE-10/CHMRZ/GHMC/2025 తేదీ: 28-07-2025
పని పేరు: ఫలక్‌నుమా సర్కిల్ 10, CRZ, GHMC (6) వార్డులలో వివిధ సిసి రోడ్లు, డ్రెయిన్లు, నిర్వహణ పనులు మొదలైన వాటి నిర్మాణం. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 151.45 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం : 29-07-2025 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 01-08-2025 మ॥ 3.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ యం. వెంకటేశ్వర్లు, EE, ఫలక్‌నుమా సర్కిల్-10, CHMRZ పూల్‌బాగ్, చాంద్రాయణగుట్ట, హైదరాబాద్, ఫోన్ నెం. 9989930389. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఫలక్‌నుమా సర్కిల్-10, ఛార్మినార్ జోన్, GHMC
DIPR.RO.No.5738-PP/CL/Advt/1/2025-26 , Dt: 29-07-2025

# తెలుగు ఫిలిం ఛాంబర్‌లో తెలంగాణ ఉద్యమకారుల నిరసన

### తెలంగాణ కళాకారులను అవమానించవద్దని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి హితవు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలుగు ఫిలిం ఛాంబర్లో తెలంగాణ సినీ కళాకారులను చిన్నబుచ్చే విధంగా వ్యవహరిస్తున్నారంటూ తెలంగాణ ఉద్యమకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలిలో తెలంగాణకు చెందిన సినీ ప్రముఖుల ఫోటోలు లేకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, సోమవారం వారు ఛాంబర్ ఎదుట నిరసనకు దిగారు.తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ఆధ్వర్యంలో పలువురు తెలంగాణవాదులు జై తెలంగాణ, ఆంధ్రా గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఛాంబర్ వద్ద వారు నిరసనలు వ్యక్తం చేస్తుండగా, నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ తమని అడ్డుకుని అవమాన పరిచారని తెలంగాణ వాదులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన తెలంగాణ వాదులను అవమానపరిచేలా వ్యవహరించారని ఆందోళనకారులు ఆరోపించారు. అనంతరం పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ప్రదర్శనలో పాల్గొన్న వారు, తెలంగాణ ప్రాతినిధ్యం ఉన్న నిర్మాత పైడి జయరాజ్ ఫోటోను చిన్నగా వేయడమే కాకుండా, ఓ హీరోయిన్ ఫోటో కింద పెట్టారు. ఇది తెలంగాణ కళాకారులను కించపరిచే ప్రయత్నం అని మండిపడ్డారు. అలాగే, ప్రముఖ కవి సినారే ఫోటో ఛాంబర్లో ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాంత సినీ ప్రముఖులకు గౌరవం ఇవ్వాలని, వారి హక్కులను తక్కువచేసే పనులు తక్షణం ఆపాలని తెలంగాణ వాదులు డిమాండ్ చేశారు. ఫిలిం ఛాంబర్లో అన్ని ప్రాంతాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలన్నది వారి ప్రధాన డిమాండ్గా నిలిచింది.

# మానవ హక్కులపై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్ష




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో జరుగుతున్న రెండు రోజుల జాతీయ మానవ హక్కుల కమిషన్ శిబిర సమావేశంలో భాగంగా మంగళవారం డా. ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య అధికారులతో కమిషన్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించింది. రాష్ట్రంలోని ప్రధాన మానవ హక్కుల సమస్యలపై చర్చించి, వాటిని ఎదుర్కొనడంలో ప్రభుత్వ యంత్రాంగం చేపడుతున్న చర్యలు, సంక్షేమ చర్యల అమలును సమీక్షించడం ఈ సమావేశం లక్ష్యం. ఈ సమావేశానికి జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ గౌరవనీయ న్యాయమూర్తి వి. రామ సుబ్రమణియన్ అధ్యక్షత వహించగా, గౌరవనీయ సభ్యులు న్యాయమూర్తి బిద్యుత్ రంజన్ సారంగి, శ్రీమతి విజయ భారతి సాయనీ, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ గౌరవనీయ న్యాయమూర్తి డా. షమీమ్ అక్తర్ పాల్గొన్నారు. కేంద్ర కమిషన్ తరఫున కార్యదర్శి జనరల్ భరత్ లాల్, డైరెక్టర్ జనరల్ (ఇన్వెస్టిగేషన్) ఆర్.పీ. మీనా, డిప్యూటీ రిజిస్ట్రార్ (లా) ఇంద్రజీత్, డా. ముఖేష్, ఎస్ఎస్పీ (ఇన్వెస్టిగేషన్) శ్రీమతి ఇలక్కియా కరుణాగరణ్, ఐపిఎస్ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, అధ్యక్షతన హోం, మహిళా, శిశు సంక్షేమం, విద్య, అటవీ, వ్యవసాయం, ఎస్సీ అభివృద్ధి, పోలీస్ విభాగాల నుండి సీనియర్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, పోషకాహార లోపం, మనుషుల–ప్రాణుల మధ్య ఢీకొన్న ఘటనలు, ప్రాథమిక విద్యలో లోపాలు, ఎస్సీ సంక్షేమం, రైతుల సమస్యలు, హక్కుల అంశాలపై చర్చ జరిగింది. రవి గుప్తా, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించి శాఖల సమన్వయానికి నేతృత్వం వహించారు. మానవ హక్కుల పరిరక్షణలో పరిపాలనా పారదర్శకత, న్యాయవ్యవస్థ పటిష్టతపై రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతను పునరుద్ఘాటించారు. చారు సిన్హా, అదనపు డీజీపీ (మహిళల భద్రత, సీఐడి), మహిళల భద్రత హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వివుల వివరణ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా షి టీమ్స్, భరోసా కేంద్రాలు విస్తరణ, ప్రతి జిల్లాలో మైత్రి క్లినిక్లు ఏర్పాటు, ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లకు ఉద్యోగ అవకాశాలు, ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలను వివరించారు. అనితా రామచంద్రన్, మహిళా, శిశు సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీగా, పిల్లలపై నేరాలు, పోషకాహార లోపం వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. ఆరోగ్య లక్ష్మి, బాల అమృతం వంటి పథకాల అమలు, అంగన్వాడీ, ఆశా, స్వయంసహాయక గ్రూపుల పాత్రను వివరించారు. సి. సువర్ణ, ప్రధాన అటవీ సంరక్షణాధికారి, ప్రాణి–మనుషుల మధ్య సంభవిస్తున్న సంఘర్షణలపై, అటవీ హక్కుల చట్టం అమలు, సి ఏ ఎం పి ఏ నిధుల వినియోగం, వన్యప్రాణుల నివాస ప్రదేశాల పరిరక్షణపై మాట్లాడారు. కె. శిథిజా, ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్గా, రాజీవ్ యువ వికాసం వంటి ఆర్థిక, ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే పథకాలను వివరించారు. నవీన్ నికోలస్, పాఠశాల విద్యా కమిషనర్గా, ప్రాథమిక విద్యా ప్రాప్యతను మెరుగుపరిచేందుకు చేపడుతున్న చర్యలు, బడిబాట కార్యక్రమం, ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనాలు, ఫేసియల్ రికగ్నిషన్ హాజరు వ్యవస్థ గురించి వివరించారు. బి. గోపీ, వ్యవసాయ శాఖ డైరెక్టర్గా, రైతు భరోసా, రైతు బీమా, పంట రుణ మాఫీ వంటి పథకాల అమలును వివరించారు.

వ్యవసాయ ఆదాయ భద్రతకు మార్కెట్ లింకేజెస్, సమయోచిత ఆర్థిక మద్దతుపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జస్టిస్ వి. రామసుబ్రమణియన్ చైర్మన్, మన వద్ద మంచి చట్టాలు, పథకాలు ఉన్నాయి. వాటి ఫలితాలు ప్రజలకు నిజంగా అందాలంటే అమలు గట్టిగా ఉండాలి, అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం సమన్వయంతో సహకరించినందుకు ఆయన ప్రశంసలు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు తన ముగింపు వ్యాఖ్యల్లో సమావేశంలో జరిగిన చర్చలను సమీక్షించి, కమిషన్కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హక్కుల ఆధారిత పరిపాలనను బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

**NACL Industries Limited**
**CIN: L24219TG1986PLC016607**
**Registered Office:** Plot No.12-A, "C" Block, Lakshmi Towers, No.8-2-248/1/7/78, Nagarjuna Hills, Panjagutta, Hyderabad-500082, Telangana State, India
Phone: 040-24405100; e-mail: investors@naclind.com; Website: www.naclind.com

**Recommendations of the Committee of Independent Directors ("IDC") constituted by the Board of Directors of M/s. NACL Industries Limited ("Target Company") on the Open Offer made by M/s. Coromandel International Limited ("Acquirer") to the public shareholders of the Target Company under Regulation 26(7) of Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 ("SEBI (SAST) Regulations")**

| | | |
|---|---|---|
| 1 | Date : | July 28, 2025 |
| 2 | Name of the Target Company (TC) : | NACL Industries Limited |
| 3 | Details of the Offer pertaining to TC : | Open Offer for acquisition of up to 52,462,320 fully paid-up equity shares of face value of ?1 each ("Equity Shares"), representing 26.00% (twenty six percent) of the Voting Share Capital of Target Company from the public shareholders of the Target Company pursuant to and in compliance with the requirements of the SEBI (SAST) Regulations.<br>Offer Price: Rs.76.70/-<br>Mode of Payment: Cash<br>Public Announcement dated March 12, 2025 (the "PA"), Detailed Public Statement dated March 19, 2025 which was published on March 20, 2025 (the "DPS"), Draft Letter of Offer dated March 27, 2025 (the "DLoF") and Corrigendum to Public Announcement, Detailed Public Statement and Draft Letter of Offer dated March 28, 2025 which was published on March 29, 2025 (the "Corrigendum") have been issued by JM Financial Limited ("Manager to Open Offer"), on behalf of the Acquirer. |
| 4 | Name(s) of the Acquirer and PAC with the Acquirer : | M/s. Coromandel International Limited ("Acquirer").<br>As stated by the Acquirer in the Draft Letter of Offer, there are no persons acting in concert with the Acquirer in relation to the Open Offer. |
| 5 | Name of the Manager to the offer : | JM Financial Limited<br>Address: 7th Floor, Cnergy, Appasaheb Marathe Marg, Prabhadevi, Mumbai – 400 025, India.<br>Tel: +91 22 6630 3030<br>Fax: +91 22 6630 3330<br>E-mail: naclopenoffer@jmfl.com<br>Website: www.jmfl.com<br>Contact person: Ms. Prachee Dhuri<br>SEBI registration no.: INM000010361 |
| 6 | Members of the Committee of Independent Directors : | a) Mr. Sudhakar Kudva (DIN 02410695) – Chairman<br>b) Mr. Ram Krishna Mudholkar (DIN 00012850) – Member<br>c) Mr. Santanu Mukherjee (DIN 07716452)– Member<br>d) Mr. N Sambasiva Rao (DIN 06400663) – Member<br>e) Ms. Veni Mocherla (DIN 08082163) – Member<br>f) Dr. M. Lakshmi Kantham (DIN 07831607)– Member |
| 7 | IDC Member's relationship with the TC (Director, Equity shares owned, any other contract / relationship), if any : | a) All the members of the IDC are Non-Executive Independent Directors on the Board of Directors of the Target Company.<br>b) None of the members of IDC hold any equity shares in the Target Company.<br>c) Except as mentioned below, none of the members of the IDC have entered into any contract or have any relationship with the Target Company:<br>i. Mr. Santanu Mukherjee is the Chairman of the Audit committee, Nomination and Remuneration Committee and Banking Committee.<br>ii. Mr. Sudhakar Kudva is the Chairman of Stakeholders Relationship Committee, CSR Committee and Risk Management Committee. He is also a member of Nomination and Remuneration Committee, Audit Committee and Banking Committee.<br>iii. Mr. N Sambasiva Rao is the member of Audit Committee.<br>iv. Ms. Veni Mocherla is the member of CSR Committee. |
| 8 | Trading in the Equity shares/other securities of the Target Company by IDC Members : | No members of the IDC have traded in any of the equity shares/ securities of the Target Company (i)during the 12-month period preceding the date of the PA; and (ii) during the period from the date of the PA and till the date of this recommendation. |
| 9 | IDC Member's relationship with the Acquirer (Director, Equity shares owned, any other contract / relationship), if any : | None of the members of IDC:<br>a) are Directors on the Board of the Acquirer;<br>b) holds any equity shares or other securities of the Acquirer; and<br>c) have any contracts/ relationship with the Acquirer. |
| 10 | Trading in the Equity shares/other securities of the Acquirer by IDC Members : | None of the members of the IDC have traded in any of the equity shares/ securities of the Acquirer during the:<br>a) 12 months period preceding the date of the PA; and<br>b) period from the date of the PA and till the date of this recommendation. |
| 11 | Recommendation on the Open offer, as to whether the offer is fair and reasonable : | The IDC has perused the PA, DPS, DLoF, and the Corrigendum issued by JM Financial Limited on behalf of the Acquirer, the members of the IDC believe that the offer is fair and reasonable and in line with the SEBI (SAST) Regulations.<br>However, the public shareholders of the Target Company are advised to independently evaluate the Open Offer and make informed decision about whether or not to tender their shares in the Open Offer.<br>Further, members of the IDC confirm that the Target Company has not received any complaint from the public shareholders regarding the Open Offer process, valuation price or valuation method. |
| 12 | Summary of reasons for recommendation (IDC may also invite attention to any other place, e.g. company's website, where its detailed recommendations along with written advice of the independent adviser, if any can be seen by the shareholder) : | The IDC has reviewed the PA, DPS, the DLoF and the Corrigendum issued / submitted by JM Financial Limited for and on behalf of the Acquirer and believe that the Offer Price of Rs. 76.70 per fully paid up Equity Share ("Offer Price") offered by the Acquirer (being the highest price prescribed) is in line with the SEBI (SAST) Regulations and prima facie appears to be fair and reasonable based on an independent valuation certificate dated July 28, 2025 issued by M/s. M.H.B & Associates, Chartered Accountants FRN: 140966W (Ms. Mamta Bhatia, Designated Partner, membership number: 114050). The Offer Price is higher than the volume-weighted average market price of the Target Company's equity shares for a period of 60 trading days immediately preceding the date of the PA as traded on stock exchange with maximum volume of trading [National Stock Exchange of India Limited (NSE)] i.e. Rs. 65.30 per Equity Share.<br>Further, the members of the IDC draw attention to the closing market price of the Equity Shares of the Target Company on NSE as on July 28, 2025 being Rs. 279.29 per Equity Share, which is higher than the Offer Price. Accordingly, the Public Shareholders of the Target Company are advised to independently evaluate the Offer and make informed decisions on whether or not to offer their shares in the Open Offer.<br>This statement of recommendation will be available on the website of the Company at www.naclind.com |
| 13 | Disclosure of the voting pattern of the IDC Meeting : | The recommendations were unanimously approved by the members of the IDC present in the Meeting held on July 28, 2025. |
| 14 | Details of Independent Advisors, if any : | M/s. M.H.B & Associates, Chartered Accountants, Mumbai. |
| 15 | Any other matter(s) to be highlighted : | None |

To the best of our knowledge and belief, after making proper enquiry, the information contained in or accompanying this statement is, in all material respect, true and correct and not misleading, whether by omission of any information or otherwise, and includes all the information required to be disclosed by the TC under the Takeover Code."

**For and on behalf of the Committee of Independent Directors of NACL Industries Limited**
**Sd/-**
**Sudhakar Kudva**
**Chairman of the Committee of Independent Directors**
**(DIN 02410695)**

Date : July 28, 2025
Place : Hyderabad

## ప్రపంచ చదరంగంలో భారతీయ మహిళల విజయకేతనం!

మన దేశానికి గర్వకారణంగా నిలిచిన ఒక గొప్ప సందర్భం ఇది. ఎన్నో ఏళ్లుగా మహిళల చెస్లో చైనా దేశం ఆధిపత్యం చూపిస్తూ వచ్చింది. ప్రపంచ మహిళా చెస్ పోటీల్లో చైనాకు చెందిన గ్రాండ్ మాస్టర్లే కనిపించేవారు. కానీ ఈసారి దృశ్యం పూర్తిగా మారింది. భారతదేశానికి చెందిన దివ్య దేశ్ ముఖ్ మొదటి స్థానం, కోనేరు హంపీ రెండవ స్థానం సాధించడం చరిత్రలో తొలి సారి. ఇది కేవలం విజయం కాదు, భారత్ చెస్ రంగం కోసం ఒక నూతన అధ్యాయం.దివ్య దేశ్ ముఖ్ చిన్న వయస్సులోనే అంతటి గొప్ప విజయం సాధించింది. ఆమె మేధస్సు, ఆత్మవిశ్వాసం, కృషి ఈ ఇవన్నీ కలిసి ఆమెను ప్రపంచ మహిళా చెస్ చాంపియన్గా నిలబెట్టాయి. అలాగే కోనేరు హంపీ పేరు చెస్ ప్రపంచానికి తెలిసినదే. ఆమె అనుభవంతో, సమర్థతతో దేశానికి రెండవ స్థానాన్ని తీసుకొచ్చింది.ఈ ఇద్దరు విజేతల వల్ల భారత్ పేరు ప్రపంచంలో గర్వంగా వినిపించింది. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతో పాటు చెస్సు నేర్చుకుంటున్న బాలికలకు ఇది ఒక గొప్ప ప్రేరణ అయింది. ఇప్పటికే భారత చెస్ సమాఖ్య ఈ పోటీ ద్వారా వచ్చిన ప్రైజ్ మనీని బాలికల చెస్ అభివృద్ధికి వినియోగించేందుకు ముందడుగు వేసింది. మహారాష్ట్రలోని నాగ్పూర్ అనే నగరంలో జన్మించిన దివ్య దేశ్ ముఖ్ చిన్ననాటినుంచే అసాధారణ మేధస్సు చూపించింది. చిన్నప్పుడు పిల్లలు బొమ్మలతో ఆడుకుంటుంటే, దివ్య చెస్ బోర్డు చుట్టూ తిరుగుతూ నిఖార్సైన దూకుడు చూపేది. ఆమె తల్లి తండ్రులు ఆమెకు చెస్ పట్ల ఉన్న ఆసక్తిని గమనించి, ప్రాథమికంగా స్థానిక కోచ్ దగ్గర శిక్షణకు పంపారు. అక్కడినిదే ఆమె విజయయాత్ర మొదలైంది.చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో గెలుస్తూ, అఖిల భారత చాంపియన్షిప్లలో పాల్గొంటూ, అంతర్జాతీయ స్థాయికి చేరే స్థిరతను చూపించింది. ఆమె అద్భుతమైన జ్ఞాపకశక్తి, ముందుగా ప్రత్యర్థి అడుగులను ఊహించి నిర్ణయాలు తీసుకునే తీరు ఆమెను ప్రత్యేకంగా నిలిపాయి. దివ్య దేశ్ ముఖ్ కుటుంబం మధ్యతరగతి కుటుంబం. చెస్ సాధన, ప్రయాణ ఖర్చులు, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడం అనేవి పెద్ద ఖర్చులు కావడంతో ఆమె కుటుంబానికి ఇది పెద్ద సవాలే. కానీ తల్లి తండ్రులు ఎలాంటి కష్టమైనా భరించడానికి సిద్ధమయ్యారు. కొన్నిసార్లు నిధుల కోసం స్థానిక దాతలను ఆశ్రయించారు. భారత చెస్ సమాఖ్య, రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా కొంతమేరకు మద్దతు లభించింది .ఆకలితోనైనా, అలసటతోనైనా దివ్య బోర్డు ముందు మాత్రం నిలిచేది కాదు. అర్ధరాత్రి వరకూ గేమ్ విశ్లేషణలు, పదేపదే ప్రాక్టీస్, కోచ్ సూచనలపై శ్రద్ధ... ఇవన్నీ ఆమెను అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేశాయి. దివ్య దేశ్ ముఖ్ ఇప్పటివరకు అనేక జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో గెలిచింది. ముఖ్యంగా 2020లో ఫిడే ఉమెన్స్ స్పీడ్ చెస్ చాంపియన్షిప్లో ఆమె అదరగొట్టింది. ఆ పోటీలు జరిగిన సమయంలో ఆమె వయస్సు కేవలం 14 సంవత్సరాలు మాత్రమే. అలాంటి చిన్న వయస్సులోనే ప్రపంచంలోని అనుభవజ్ఞులైన ఆటగాళ్లను ఓడించడం గొప్ప విషయం. 2024లో జరిగిన ఆసియా చెస్ పోటీల్లో కూడా ఆమె స్వర్ణ పతకం గెలుచుకుంది. అదే ఏడాది ఆమెకు ఫిడే గ్రాండ్ మాస్టర్ ర్యాంక్ లభించింది. ఇది ఒక బాలికకు ప్రపంచస్థాయిలో నిలబడిన గుర్తింపు.

2025లో జరిగిన మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్షిప్లో దివ్య దేశ్ ముఖ్ అద్భుత ఆటతీరు కనబరిచింది. ఆమె బోర్డుపై తీసుకున్న ప్రతి ఒక్క స్టెప్ వ్యూహాత్మకంగా ఉండటం, దూకుడుగా గేమ్ను టర్న్ చేయగలగడం ఆమెకి విజయాన్ని దగ్గర చేసింది. ముఖ్యంగా హౌ యిఫాన్ (చైనా), అలెగ్జాండ్రా కోస్టెన్యుక్ (రష్యా) వంటి ప్రపంచ స్థాయి ఆటగాళ్లను ఓడించడం ఆమె ప్రతిభకు నిదర్శనం.ఈ పోటీలో ఆమె మొత్తం 11 గేమ్స్ ఆడి, 9 గేమ్లను గెలిచి, 1 డ్రా చేసుకుని, కేవలం 1 గేమ్ మాత్రమే ఓడింది. అంతర్జాతీయంగా ఇదొక అద్భుత రికార్డు. దీంతో ఆమె ప్రపంచ మహిళా చెస్ చాంపియన్గా నిలబడింది.విజయం సాధించిన తర్వాత మీడియా ముందు దివ్య మాట్లాడిన మాటలు ఎంతో గొప్పవి. "ఈ విజయం నా కృషి వల్ల మాత్రమే కాదు. నా తల్లిదండ్రులు, కోచ్లు, భారత్లోని ప్రతీ బాలికకు ఇది అంకితం" అని చెప్పింది. తనను గెలిపించిన దేశానికి తన వందనం అర్పించిన దివ్య... ఈ తరానికి ఒక గొప్ప ఆదర్శంగా నిలుస్తోంది. కోనేరు హంపీ భారతదేశం నుంచి ఉద్భవించిన గొప్ప మహిళా చెస్ ఆటగాళ్లలో ఒకరు. ఆమె విజయాలు, ఆటలో చూపిన నైపుణ్యం, మౌనంగా ఎదురుచూసే ధైర్యం ఎంతోమందికి ప్రేరణగా నిలిచింది. 1987లో ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా గుడివాడలో జన్మించిన హంపీకి, చిన్న వయస్సులోనే చెస్ బోర్డు పరిచయమైంది. ఆమె తండ్రి కోనేరు అశోక్ స్వయంగా చెస్ కోచ్ కావడం వల్ల, హంపీకి ఆటకురాలలోనే శిక్షణ మొదలైంది. తండ్రి మార్గదర్శకత్వంలో ఆమె మొదటి పోటీకి చేరడం, అదే అతిపెద్ద మార్గాన్ని ఆమెకు తెరిచింది.

హంపీ బాల్యంలోనే జాతీయ స్థాయిలో ఎన్నో గెలుపులు సాధించింది. ఆమె 12 ఏళ్ల వయస్సులో ప్రపంచ అండర్-14 టైటిల్ గెలిచిన తర్వాత, చెస్ ప్రపంచంలో ఆమె పేరు వినిపించసాగింది. అనేక అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటూ, ఒకవైపు చదువు కొనసాగిస్తూ, భారతదేశానికి పేరు తెచ్చింది. ఆమె ఆటతీరు నిశ్శబ్దంలోనే శత్రువును అల్లాడించగల శక్తిని కలిగి ఉండేది. ప్రత్యర్థి బలహీనతను అంచనా వేసి, సమయాన్ని ఆలోచనకు ఉపయోగించి నిర్ణయాలు తీసుకోవడం ఆమెకు ప్రత్యేకత. 2025లో జరిగిన మహిళా చెస్ ప్రపంచ ఛాంపియన్షిప్ పోటీలో హంపీ రెండవ స్థానం సాధించింది. ఈ పోటీలో ఆమె అనేక దేశాల టాప్ ప్లేయర్లతో గేమ్లు ఆడింది. ఒక్కో గేమ్ ఎంతోఒత్తిడితో నిండి ఉన్నా,ఆమె అనుభవంతో వాటిని జయించింది. ముఖ్యం గా, యువ ఆటగాళ్ల వేగానికి సమంగా తానే గేమ్ను నడిపించడం ఎంతో గొప్ప విషయం. మొత్తం 11 గేమ్లలో ఆమె 8.5 పాయింట్లతో రెండవ స్థానాన్ని పొందింది. ఇది సాధారణ విజయం కాదు. ఎందుకంటే, హంపీ తల్లి అయిన తర్వాత ఆటకు దూరమైంది. అప్పుడు చాలామంది ఆమెకెరీర్ ముగిసిందని భావించారు. కానీ, తన వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో మళ్లీ తిరిగి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో రాణించడం ఆమెలోని నిజమైన పోరాటశీలతకు నిదర్శనం. ఇది మహిళలకు, "తల్లి అయిన తర్వాత కూడా మీ కలలు కొనసాగొచ్చని" చెప్పే స్పష్టమైన సందేశం.ఆమె తండ్రి అశోక్ కోనేరు, ఆమెను అణచివేయకుండా ప్రోత్సహించిన కుటుంబం, ఆమె పట్టుదల ఈ ఇవన్నీ కలిసి ఆమె విజయానికి బలమైన బృందంగా నిలిచాయి. కోనేరు హంపీ తన వ్యక్తిగత లక్ష్యాలను పూర్తి చేయడమే కాకుండా, దేశం గర్వపడే విధంగా మహిళల చెస్సు ఎదిగించింది.

కోనేరు హంపీ కథ అనేది లక్షలాది బాలికలకు ఒక విద్య. ఆమె సాధించిన రెండవ స్థానం కేవలం ఒక పతకం మాత్రమే కాదు. అది పట్టుదల, క్రమశిక్షణ, కుటుంబం మద్దతు కలిస్తే ఎంత పెద్ద విజయాన్ని సాధించవచ్చో చూపించే ప్రేరణ. దివ్య దేశ్ ముఖ్ తో కలసి హంపీ ఈసారి భారతదేశానికి మహిళా చెస్ ప్రపంచంలో మొదటి రెండు స్థానాలను తీసుకువచ్చారు. ఇది చరిత్రలో నిలిచిపోయే ఘట్టం. దివ్య దేశ్ ముఖ్ మరియు కోనేరు హంపీ ప్రపంచ మహిళా చెస్ ఛాంపియన్షిప్లో వరుసగా మొదటి, రెండవ స్థానాలు సాధించడం కేవలం వ్యక్తిగత గెలుపు మాత్రమే కాదు, దేశానికి గర్వకారణమైన చారిత్రాత్మక ఘట్టం. ఎన్నో దశాబ్దాలుగా మహిళల చెస్లో చైనా చూపించిన ఆధిపత్యాన్ని భారత మహిళలు తొలిసారిగా పటాపంచలు చేయడమే కాకుండా, ఈ విజయం ద్వారా ప్రపంచానికి భారత మేధస్సు, పట్టుదల, క్రీడా సామర్థ్యం ఏ స్థాయిలో ఉందో స్పష్టంగా చూపించారు. చిన్న వయస్సులో దివ్య దేశ్ ముఖ్ సాధించిన అగ్రస్థానం యువతకు ప్రేరణగా నిలవగా, అనుభవంతో తిరిగి నిలిచిన కోనేరు హంపీ కథ మహిళల్లో స్థైర్యాన్ని నింపుతుంది. ఈ విజయం ద్వారా వచ్చిన బహుమతి ధనాన్ని భారత చెస్ సమాఖ్య గ్రామీణ బాలికల అభివృద్ధికి, ఉచిత శిక్షణ కేంద్రాలకు, స్కాలర్షిప్లకు వినియోగించడం మరింత గొప్ప విషయం. ఇది కేవలం ఓ పోటీ గెలవడం కాదు, దేశం మొత్తానికి దారి చూపే విజయం, భవిష్యత్తు తరం బాలికలకు ఆశ, ఉత్సాహానికి దర్పణం. భారత మహిళల చెస్సు ఇది కొత్త దిశ, చరిత్రను తిరగరాసే శుభారంభం.

## ట్రంప్ టారిఫ్‌కి భారత్ సవాలు!




■ కొన్ని దేశాలపై భారీ టారిఫ్‌లు విధిస్తున్న అమెరికా ■ భారత్ ఆర్థిక విధానాలు దేశ వ్యాప్తంగా వృద్ధికి దోహదం ■ 'మేక్ ఇన్ ఇండియా'తో భారత్‌లో తయారీ రంగం బలోపేతం
■ యువతకు ఉద్యోగావకాశాలు, సృజనాత్మకతకు వేదికగా 'స్టార్ట్ అప్ ఇండియా'
■ అమెరికా వాణిజ్య ఒత్తిడులను ఎదుర్కొననున్న భారత్

తేజస్వి
హైదరాబాద్

ప్రపంచ వాణిజ్య రంగంలో ప్రతి దేశం తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తుంటుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలో ఉన్న ఈ సమయంలో, కొన్ని దేశాలపై భారీ టారిఫ్‌లు విధించి తమ దేశ ఉత్పత్తుల రక్షణకు చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు ఆ టారిఫ్‌ల కోసం ఆగస్టు 1 తేదీ గడువు దగ్గరవుతోంది. ఈ సందర్భంలో, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలు అమెరికాతో ప్రత్యేక వాణిజ్య ఒప్పందాలు చేసుకుని తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడంలో ముందుంటున్నాయి. అయితే భారత్ మాత్రం అమెరికా ముందు తలవంచలేదు.

ఈ సమయంలో దేశాన్ని విజయవంతంగా ముందుకు నడిపించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం కీలక పాత్ర పోషిస్తోంది. ఆయన ఆర్థిక విధానాలు దేశ వ్యాప్తంగా వృద్ధికి దోహదపడుతున్నాయి. 'మేక్ ఇన్ ఇండియా' ప్రణాళిక దేశంలో తయారీ రంగాన్ని బలపరిచింది. 'ఆత్మ నిర్భర్ భారత్' ద్వారా దేశాన్ని అంతర్గతంగా ఆర్థికంగా సమర్థవంతంగా తయారుచేస్తున్నది. అలాగే, 'డిజిటల్ ఇండియా', 'స్టార్ట్ అప్ ఇండియా' వంటి కార్యక్రమాలు యువతకు ఉద్యోగావకాశాలు, సృజనాత్మకతకు వేదికలు అందిస్తున్నాయి.

మోడీ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రణాళికలు భారత పరిశ్రమలను మాత్రమే బలోపేతం చేయలేదు, అంతర్జాతీయంగా భారత ఉత్పత్తుల పోటీ సామర్థ్యాన్ని పెంచాయి. ఈ కారణంగా, ట్రంప్ వలె శక్తివంతమైన దేశాల ఒత్తిడిని భారత్ ధైర్యంగా ఎదుర్కొంటోంది. వ్యూహాత్మకంగా తీసుకొన్న చర్యలతో భారత్ విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో విజయవంతమైంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త రకమైన నిధుల ప్రవాహాన్ని తీసుకువచ్చింది.

మోడీ నాయకత్వంలో భారత్ బ్రిక్స్ దేశాలతో సమన్వయం పెంచుతోంది. బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణ ఆఫ్రికా వంటి దేశాలతో కలిసి వ్యూహాత్మక వ్యాపార, వాణిజ్య సహకారాన్ని అభివృద్ధి చేయడం, భారతదేశం ట్రంప్ ఒత్తిడిని ఎదుర్కొనే శక్తిని మరింత బలోపేతం చేస్తుంది. ఈ అంతర్జాతీయ భాగస్వామ్యాలు భారత్‌కు ఒత్తిడుల నుంచి రక్షణగా నిలుస్తూ, అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థలో ఒక ప్రత్యేక గుర్తింపును ఇస్తున్నాయి.మోడీ ప్రభుత్వం చిన్న, మధ్య తరగతి వ్యాపారాలకు ప్రత్యేక మద్దతును అందిస్తూ, ఎగుమతుల విస్తరణకు సరికొత్త అవకాశాలను సృష్టిస్తోంది. ఇదే విధంగా యువతకు కొత్తగా ఆర్థిక అవకాశాలు, రంగాలను అందిస్తూ దేశాన్ని మెల్లగా, కానీ స్థిరంగా అభివృద్ధి దిశగా నడిపిస్తోంది.

ప్రపంచ ఆర్థిక వాతావరణంలో ఉన్న ఒత్తిడులు, వాణిజ్య యుద్ధాలు మనకు కేవలం సవాళ్లు మాత్రమే కాదు, కొత్త అవకాశాల దారులను కూడా తెరిచాయి. భారతదేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో తీసుకుంటున్న పలు పథకాలు దేశ ఆర్థిక నిర్మాణాన్ని మరింత శక్తివంతం చేస్తూ, యువతకు, వ్యవసాయానికి, గ్రామీణాభివృద్ధికి పెద్ద ప్రోత్సాహం ఇస్తున్నాయి.

'స్టార్ట్ అప్ ఇండియా' వంటి పథకాల ద్వారా యువత సృజనాత్మక ఆలోచనలతో స్వయం ఉపాధి సృష్టించడానికి సులభతరం అయ్యింది. విదేశీ మార్కెట్లలో భారత్ ఉత్పత్తులు నిలబడాలంటే కొత్త ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం అవసరం. మోడీ ప్రభుత్వం ఈ రంగంలో యువతకు ప్రత్యేక శిక్షణ, మద్దతు అందిస్తూ, దేశ ఆర్థిక రంగాన్ని పునరుద్ధరించడంలో కీలకంగా పనిచేస్తోంది.భారత వ్యవసాయ రంగానికి ప్రత్యేక దృష్టి, సరికొత్త పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా రైతులకు పట్ల మద్దతు పెరుగుతోంది. ఒత్తిడుల సమయంలో కూడా దేశీయ ఆహార భద్రతను, రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రైతులు సేంద్రీయ, సాంకేతిక పద్ధతులు అవలంబించి ఉత్పత్తిని పెంచుకోవడానికి పథకాలు రూపొందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో పెట్టుబడులు పెంచడం ద్వారా గ్రామీణ ప్రజల జీవనోపాధి మెరుగుపడుతోంది. ఇది దేశ సమగ్రాభివృద్ధికి దోహదపడుతుంది. ట్రంప్ విధించిన ఒత్తిడుల మధ్య ఈ అభివృద్ధి భారతదేశానికి నిరంతర వృద్ధికి దారి తీస్తుంది.ఈ విధంగా, మోడీ ప్రభుత్వం ఒత్తిడులను కొత్త అవకాశాలుగా మార్చి, దేశ యువత, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిని పుష్కలంగా ప్రోత్సహిస్తూ, భారత ఆర్థిక వృద్ధికి బలమైన పునాది వేస్తోంది.

భారతదేశం ప్రస్తుతం ట్రంప్ అధ్యక్షుడి విధిస్తున్న వాణిజ్య ఒత్తిడులను ఎదుర్కొనే దశలో ఉన్నప్పటికీ, ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ధైర్యంగా ముందుకు సాగుతోంది. భారతదేశం బ్రిక్స్ దేశాలతో సాంకేతిక మార్పిడి, పరిశ్రమ అభివృద్ధి, ఆర్థిక సహకారాన్ని పెంచుకోవడం అత్యంత అవసరం. ఈ విధంగా భారత్ విదేశీ మార్కెట్లలో పోటీ సామర్థ్యాన్ని పెంచుకుని, ట్రంప్ ఆర్థిక ఒత్తిడిని అధిగమించగలదు.మోదీ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక, పరిశ్రమ, యువత, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు భారతదేశాన్ని మరింత బలంగా నిలబెట్టాయి. బ్రిక్స్ దేశాలతో కలిసి సమరసతా వ్యూహాలు అమలు చేస్తూ, భారత్ ఈ వాణిజ్య యుద్ధంలో విజయవంతం కావడానికి సిద్ధంగా ఉంది. ఈ ఒత్తిడులు మనకు సవాళ్లతో పాటు కొత్త అవకాశాలను కూడా అందిస్తున్నాయి. దేశ ప్రజలు, వ్యాపారులు, యువత మోదీ నాయకత్వంపై నమ్మకం పెట్టుకొని, అందరితో కలిసి దేశ ఆర్థిక శక్తిని మరింత పెంచుకోవాలి. భవిష్యత్‌లో భారత్ ఆర్థికంగా స్వతంత్ర దేశంగా మరింత మెరుగైన స్థాయికి చేరుకుంటుందని అందరూ విశ్వసించాలి. ఈ బలమైన నాయకత్వ దృష్టితో భారత్ ఒత్తిడులను భయపడకుండా, అవి కలిగించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, అంతర్జాతీయ ఆర్థిక వేదికపై శక్తివంతమైన శక్తిగా ఎదుగుతుంది. మోడీ నాయకత్వం దేశ ప్రజలకు ఆశ, దేశ వ్యాపారాలకు ప్రోత్సాహం, అంతర్జాతీయ వేదికకు గౌరవాన్ని అందిస్తుంది. అందుకే ప్రజలు తన నాయకుడిపై విశ్వాసంతో నిలబడి, ఆర్థిక పరంగా నూతన శిఖరాలను అందుకోవడానికి సన్నద్ధం కావాలి.

## ఒక సామాజిక వర్గం పై అక్కసు,ఏడుపు ఎందుకు ?



■ శృతి మించి విక్కతంగా నోరు పారేసుకోవడం సహేతుకమా? ■ అభ్యంతర కరం ,తీవ్రంగా అవమానించేలా ,భాద్యాతా రాహిత్యం ■ మొత్తం కులానికి ముడిపెట్టి కులాన్ని దూషించడం ఏంటి?
■ ఎందరో మహనీయులు పుట్టిన కులంపై నేటికీ ద్వేషమెందుకు?
-■ ;విష్యత్ లోనూ ఉన్నత స్థానాలు అదిరోహించేవారుంటారు

నీరుకొండ ప్రసాద్
9849625610

వివేకం,విచక్షణ ఎవరినైనా ఉన్నత స్థాయికి చేరుస్తాయి. విచక్షణ,విజ్ఞత,వివేకం కోల్పోయిన వారు ఎన్నటికి విజేత కాలేరు.తెలుగు రాష్ట్రాల్లో రెండు రాజకీయ పార్టీల నాయకులు కొందరు ఒక సామాజిక వర్గం పై శృతి మించి వికృతంగా నోరు పారేసుకోవడం వారి అహం కారానికి నిదర్శనం.వారు హద్దులు దాటి మాట్లాడుతున్నారు. ఆ రెండు రాజకీయ పార్టీల నాయకులు ఒక సామాజిక వర్గం పై ఎందు కంతగా అక్కసు వెళ్ళగ్రక్కుతున్నారో? ఎందుకు ఏడుస్తున్నారో అర్థం కావడం లేదు. అసలు ఆ సామాజిక వర్గం చేసిన నెరమేమిటి? తప్పు ఏమిటి?వారు చేసిన ద్రోహం ఏమిటి ?ప్రజాస్వామ్యంలో ఆ సామాజిక వర్గం రాజకీయ పార్టీ నడపడం,ఆ సామాజిక వర్గం వారు ఆ పార్టీలో చేరడం,ప్రజలు అధికారం ఇస్తే పరిపాలించడం నేరమా? వారు ఏమన్నాఅధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజాధనం దోపిడీ చేశారా? ఆ సామాజిక వర్గం పై కొందరు మరుగుజ్జులు చేసిన,చేస్తున్న వ్యాఖ్యలు అభ్యంతర కరంగాను,తీవ్రంగా అవమానించేవిగా ,భాద్యాతా రాహిత్యంగా వున్నాయి. గతంలో తెలుగురాష్ట్రాలను అన్ని సామాజిక వర్గాల వారు పనిచేశారు. కానీ ఈ విధంగా ఎవరు కూడా ఆ సామాజిక వర్గం పై ఈ విధమైన వికృత భాషతో విషం కక్క లేదు.

నిజంగా ఎవరేమనుకున్నా,ఎవరేమన్నాతెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆ సామాజిక వర్గం పాత్ర లేదని ఎవరైనా చెప్పగలరా? ఆ సామాజిక వర్గం గురించి గొప్పగా చెపితే పొగడ్త అనుకుంటారు. కానీ మంచిని మించి పోయి చెడు చెలరేగి పోతున్నప్పుడు అడ్డగోలుగా అడ్డమైన భాషతో ఆ సామాజిక వర్గాన్ని తిట్టి పోస్తున్నప్పుడు ఆ సామాజిక వర్గం వారు కూడా కాస్త సౌండు పెంచాల్సిన సమయం ఆశన్నమైనది.నిత్యం ఆ కులాన్ని తిట్లతో ఆడిపోసుకొంటున్న వారికి గట్టిగానే సమాధానం చెప్పాల్సిన పరిస్తితి ఏర్పడింది. ఆ సామాజిక మహా వృక్షం ఎన్నటికి మరుగున పడేదికాదు.నెలగొరిగేది కాదు.ఎవడు బడితే వాడు కొడితే రాలిపోవడానికి చెట్టు మీద వున్న చింతకాయలు కాదు ఆ సామాజిక వర్గం.ఎవడెన్ని బూతులు మాట్లాడినా,దుష్ప్రచారం చేసినా సేవతోనూ,చేతలతోనూ సమాదానం చెప్పే ఆ సామాజిక కులస్తుల కలేజా ముందు మరుగుజ్జులు ఎంత? ఆ సామాజిక వర్గాన్ని తిట్టి నాయకులు అయ్యారు. తమ చేతకాని తనాన్నిఆ సామాజిక వర్గం పై చూపిస్తున్నారు. చేతనైతే ఆ సామాజిక వర్గంతో పోటీ పడండి.అంతే తప్ప ఆ కులంపై ఏడవడం ఏమిటి?

ఎవరు అవునన్నా,కాదన్నా ఏ రంగం తిరగేసినా ఆ సామాజిక వర్గానికి ఒక చరిత్ర వుంది.దాన్ని ఎవరు దాచినా దాగదు.చెరిపినా చెరగదు.ఒక్క రాజకీయ రంగమే కాదుఅన్ని రంగాలలోను ఆ సాజిక వర్గం వారి పాత్ర స్పష్టంగా వుంది.వ్యవసాయరంగం, పారిశ్రామిక రంగం,విద్యా రంగం ,వైద్య వృత్తి లో,రచయితలు,కళాకారులు,ఎందరో మహనీయులు వున్నారు, కానీ మహనీయులు గొప్ప వాళ్ళు అంటే ఫ్యాక్షన్,గుండా సంస్కృతి,తెలుగు రాష్ట్రాలను దోచుకుతిని భ్రష్టు పట్టించిన మహనీయులు కాదు .సమాజానికి గొప్ప స్ఫూర్తి ని ఇచ్చిన ప్రముఖులు ఉదాహరణకి త్రిపురనేని రామ స్వామి చౌదరి,నందమూరి తారకరామారావు,వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు, డాక్టర్ కె ఎల్ రావు ,కాకాని వెంకట రత్నం,ముళ్ళపూడి హరిశ్చ%శీ%ద్ర ప్రసాద్,చంద్రరాజేశ్వర రావు,నాగ భైరవ కోటేశ్వర రావు,మాకినేని బసవ పున్నయ్య,వెనిగల్ల సత్యనారాయణ,యలవర్తి నాయుడమ్మ ఇలా రాసుకుంటు పోతే ఎందరో మహనీయులు వున్నారు.భవిష్యత్ లోనూ వుంటారు.సమాజానికి ఉపయోగ పడతారు.వ్యక్తులు గా ఎవరైనా తప్పు చేస్తే దండించవచ్చు .అంతేకాని మొత్తం కులానికి ముడిపెట్టి కులాన్ని దూషించడం ఏమిటి ? ఆ సామాజిక వర్గం పెట్టిన భిక్షతో రాజకీయాలు నాయకులు కావచ్చు,క్విడ్ ప్రోకో పద్ధతిలో ఆ సామాజిక వర్గం వారితో వ్యాపారం చేసి నప్పుడు వారికులం గుర్తురాదు.ఆ సామాజిక వర్గం వారిని తమ పార్టీలో చేర్చుకొనేటప్పుడు కులం గుర్తురాదు.మీ దోపిడీని,మీ అహంకారాన్ని ప్రశ్నిస్తే ఆ సామాజిక వర్గం వారు దొంగ నా కొడుకులా?మీరు ఎక్కడ నాయకుడు గా ఎదిగారు? ఆ సామాజిక వర్గం దగ్గర అనేక పదవులు ఎందుకు అనుభవించారు? మీరు ఎదగడానికి ఆ కులం పార్టీ కావాలా? ఆ సామాజిక వర్గంపై కసి పెంచుకోవడం,సందు దొరికి నప్పుడల్లా వారిని కించపరచడం సమర్ధ నీయమా? ఆ సామాజిక వర్గం రాష్ట్ర, దేశ ద్రోహానికి ఎక్కడా పాల్పడలేదే. ప్రపంచం నివ్వెరపోయే విధంగా ప్రజాధనం దోచుకొని తెలుగురాష్ట్రాల ప్రతిష్ట అంతర్జాతీయంగా పరువు తీయలేదే, ఒక కులం పట్ల విద్వేషం తో వికృతంగా వ్యవహరించడం మంచిది కాదు. ఆ సామాజిక వర్గం పై ఏడవకండి.కావాలంటే ఎడిచే సామాజిక వర్గంతో పోటీ పడండి. హుందాతనం కోల్పోయి ఒక కులంమీద బూతులతో దాడి చెయ్యడం అనైతికమని,ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని గుర్తించి మరుగుజ్జులు బూతుల రోతకు ముగింపు పలకితే మంచింది.

## ప్రజాస్వామ్య ముసుగు కప్పుకొన్న అమెరికా 'ఉగ్రవాదం'

■ ప్రపంచంలో ఉగ్రవాదానికి పునాదులు వేసింది ఎవరు? ■ దాన్ని పెంచి, పోషించింది ఎవరన్నది విశ్వానికి తెలుసు ■ అమెరికా ప్రభుత్వం యొక్క రహస్య వ్యూహాలు బట్టబయిలు
■ "ప్రజాస్వామ్యం", "మానవ హక్కుల" పేరుతో ప్రపంచాన్ని నడిపిస్తున్న అమెరికా
■ తన రాజకీయ స్వార్థపూరిత లబ్దికోసం ఉగ్రవాదాన్ని ఉపయోగించుకుంటున్న వైనం

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496.

'ఉగ్రవాదం' అనేది ఈ కాలంలో ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న సమస్యలలో ఒకటి. ప్రత్యేకించి ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) వంటి సంస్థలు ప్రపంచవ్యాప్తంగా హింస, రక్తపాతాన్ని సృష్టిస్తున్నాయి. కానీ ఈ ఉగ్రవాదానికి పునాదులు వేసింది ఎవరు? దాన్ని పెంచి, పోషించింది ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతకుతున్న సమయంలో అమెరికా ప్రభుత్వం యొక్క రహస్య వ్యూహాలు బట్టబయిలు అవుతాయి. "ప్రజాస్వామ్యం", "మానవ హక్కుల" పేరుతో ప్రపంచాన్ని నడిపిస్తున్న అమెరికా, నిజానికి ఉగ్రవాదాన్ని తన రాజకీయ స్వార్థపూరిత లబ్దికోసం ఉపయోగించుకుంటోంది.

**ఐసిస్ పుట్టుకకు అమెరికా ఎలా కారణమైంది? :** 1990ల దశకంలో ఇరాక్ పై అమెరికా కల్పించిన యుద్ధ వాతావరణం, అక్కడి శాంతి, సుస్థిరత్వాన్ని ధ్వంసం చేసింది. సద్దాం హుస్సేన్ పరిపాలనను అంతం చేయడానికి అమెరికా "ఇరాక్‌లో అణ్వాయుధాలు ఉన్నాయి" అనే అబద్ధాన్ని తన ప్రచారం,ప్రసారం సాధనాలతో విస్తృతంగా విష ప్రచారం చేసింది. ఈ యుద్ధంలో ఇరాక్ సైన్యం విచ్ఛిన్నమై, దేశంలో అరాచకం వ్యాపించింది. ఈ పరిస్థితుల్లోనే "జమాత్ అల్"-"తాహిద్ వల్-జిహాద్ " వంటి ఉగ్రవాద సంస్థలు బలపడ్డాయి. ఈ సంస్థలు కాలక్రమేణా "అల్-ఖైదా" ఉగ్రవాద సంస్థతో ఐక్యమయ్యాయి. తర్వాత "ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ (%xూ×%)" గా మారింది. 2013లో సిరియాలోని "అల్-నుస్రా ఫ్రంట్" తో విలీనం అయింది, అదే చివరకు "ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (%xూxూ%)" గా తన పేరు మార్చుకుంది.

అమెరికా యుద్ధాలు, దళిత ప్రాంతాల్లో అస్థిరతను సృష్టించి, ఉగ్రవాద సంస్థలకు పుట్టిల్లును కల్పించాయి. ఆఫ్ఘనిస్తాన్ లో "తాలిబాన్", ఇరాక్లో "ఐసిస్" వంటి ఉగ్రవాద సంస్థలు బలపడటానికి అమెరికా కుట్ర పూరితంగా అనుసరించిన విధానమే ప్రధాన కారణం.

**ఐసిస్ కు ఆర్థిక, ఆయుధ, రాజకీయ బలం సమకూర్చింది ఎవరు?**
ఐసిస్ ప్రపంచంలోనే అత్యంత ధనిక ఉగ్రవాద సంస్థగా మారడానికి కీలక కారణం అక్కడ విస్తారంగా లభించిన చమురు వ్యాపారం. ఇరాక్, సిరియాలోని చమురు బావులను ఆక్రమించి, ఇల్లీగల్ గా చమురును అమ్మడం ద్వారా రోజుకు 1-3 మిలియన్ డాలర్లు సంపాదిస్తోంది. కొవైట్, సౌదీ అరేబియా, కతార్ వంటి దేశాల నుండి లెక్క లేనంత డబ్బు సహాయం వారికి లభిస్తుంది. అదనంగా, బందిపోటు, కిడ్నాపింగ్ ద్వారా కూడా డబ్బు సంపాదిస్తారు.



రాజకీయంగా, ఐసిస్ అమెరికా వ్యతిరేక శక్తులను బలపరిచింది. ఇరాన్, సిరియా, రష్యా వంటి దేశాలను బలహీనపరిచేందుకు అమెరికా ఐసిస్ కు ఆయుధాలను సప్లై చేస్తుంది. ఐక్యరాజ్యసమితి లో సమస్యలు రాకుండా అమెరికా తన వీటో పవర్ ను ఒక ఆయుధంగా అనేక సార్లు ఉపయోగించింది. కానీ, కొన్ని చోట్ల అమెరికా రూపొందించిన ఈ తప్పుడు వ్యూహం తిరగబడింది. ఇప్పుడు ఐసిస్ "ఏకు మేకు" అయింది. ఏఐస్ ఇప్పుడు తన స్వంత అజెండాతో ప్రపంచాన్ని భీతిల్ల చేస్తోంది.

**సామాజిక మాధ్యమాలు: ఉగ్రవాద ప్రచార శక్తి:** : ఐసిస్ యువతను ఆకర్షించడానికి ట్విట్టర్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడి యా ప్లాట్ ఫార్మ్ లను ఉపయోగిస్తోంది. ఆన్ లైన్ లో శిక్షణ ఇస్తూ, విస్తృతంగా ప్రచారాలు చేసి, యురోప్, అమెరికా నుండి యువకులను తమ వైపుకు ఆకర్షిస్తారు. ఈ ప్రక్రియలో పేదరికం,నిరాశ,మతపరమైన అత్యాశలు ప్రధాన పాత్ర పోషిస్తాయి.ఇవన్నీ అమెరికా నీడలో, దర్శకత్వంలో కొనసాగాయి. చిన్న పిల్లలకు కూడా హింసను నేర్పిస్తారు. ఐసిస్ బాల సైనికులను "భవిష్యత్ మానవ బాంబులు"గా తయారు చేస్తుంది. 45 రోజుల ప్రాథమిక శిక్షణ తర్వాత, 3 నెలల యుద్ధ శిక్షణ ఇస్తారు. ఈ పిల్లలకు తలకొట్టడం, గొంతు కోయడం వంటి క్రూరమైన పనులు నేర్పిస్తారు.

**మహిళల పాత్ర: బలహీనత కాదు, బలవంతం:** ప్రారంభంలో ఐసిస్ మహిళలను సభ్యులుగా చేర్చుకోలేదు. కానీ, సిరియా, ఇరాక్ లో మహిళా పోలీసులు అవసరమయ్యాక, వారిని కూడా సైనిక శిక్షణకు గురిచేశారు. జిహాదీలతో పెళ్లి చేసుకోవడానికి "వివాహ కేంద్రాలు" ఏర్పాటు చేశారు. కానీ ఆ తర్వాత ఈ మహిళలు చాలా మంది బానిసలుగా మార్చబడ్డారు. ఐసిస్ యొక్క అత్యాచారాలు, మానవతా విలువల ఉల్లంఘనలు ఇప్పటికీ విమర్శలను ఎదుర్కొంటున్నాయి.

**అమెరికా డబుల్ స్టాండర్డ్ :** అమెరికా ఒకవైపు ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి పూనుకుంటూ, మరోవైపు తనకు అవసరం అయినప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాద సంస్థలను పెంచి ,పోషించి, ఉపయోగిస్తోంది. ఆఫ్ఘనిస్తాన్ లో తాలిబాన్, ఇరాక్ లో ఐసిస్ వంటి సంస్థలు బలపడటానికి అమెరికా యుద్ధాలే కారణం. ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పేరుతో అమెరికా చేస్తున్నది నిజంగా ఏమిటి? "మానవ మారణ హోమం " మాత్రమే.

**ఇంతకు ఉగ్రవాదానికి పరిష్కారం ఏమిటి? :** ఉగ్రవాదాన్ని అంతం చేయా లంటే, దాని మూలాలను గురించి ముఖ్యంగా యువత తెలుసుకోవాలి. అస్థిరత, యుద్ధాలు, ఆర్థిక అసమానతలు ఉగ్రవాదాన్ని పెంపొందిస్తాయి. అమెరికా వంటి స్వార్థ పూరితమైన దేశాలు తమ రాజకీయ ఆసక్తుల కోసం, ఉగ్రవాదాన్ని ఉపయోగించకుండా నిరోధించగలగాలి. ప్రపంచం మొత్తం శాంతి, సుస్థిరత ,సహజీవనం కోసం కృషి చేయాలి. లేకుంటే, ఐసిస్ వంటి సంస్థలు మళ్లీ, మళ్లీ తలెత్తుతూనే ఉంటాయి. ఉగ్రవాదాన్ని ఒక వైపు పెంచి, పోషిస్తూ మరో వైపు "ప్రజాస్వామ్యం" మానవ హక్కులు అంటూ అమెరికా ముసుకు కప్పుకుంటుంది, ట్రంప్ రెండో సారి అమెరికా అధ్యక్షుడుగా అయిన తర్వాత గాజా,పాలిస్తీనా, ఇరాన్ , సిరియా మొదలైన దేశాల్లో ఇజ్రాయిల్ నేత నెతన్యాహు తో జత కలిసి, ఆర్థికంగా, ఆయుధాల పరంగా, ఐక్యరాజ్యసమితిలో వీటో పవర్ ను ఉపయోగించి అక్కడి పోసి పిల్లలను, మహిళలను, వృద్ధులను వేల సంఖ్యలో హతమార్తొంది. ఇక ఇప్పుడు అమెరికా ముసుగు తొలిగింది. ప్రపంచ దేశాల పై తన దేశ ఆర్థిక ప్రయోజనాల కోసం విచక్షణా రహితంగా టారిఫ్ లు విధిస్తూ ప్రపంచ దేశాల వాణిజ్య ప్రయోజనాలను దెబ్బ తీయాలని చూస్తున్నారు. ఈ చర్య భవిష్యత్తులో పరోక్షంగా అమెరికాకు తీవ్రంగా నష్టపరుస్తుంది.మరో వైపు ఉక్రెయిన్ ను నాటో కూటమి లో చేర్చుకుంటామని ఆశలు పెట్టి, రష్యా తో యుద్ధానికి దింపింది మాజీ అమెరికా అధ్యక్షుడు బైడన్. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ ను యుద్ధం మధ్యలో వదిలేశాడు. ఇలా అమెరికా ఇక ఎంతకాలం మానవతను మోసం చేస్తుందో? ఇంకెంత కాలం ప్రపంచ దేశాల పై అమెరికా దౌర్జన్యం కొనసాగుతుందో వేచి చూడాలి. చివరిగా... ప్రపంచంలో అనేక దేశాల్లో,చివరకు అమెరికా ప్రజలు కూడా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు వ్యతిరేకంగా, ఇజ్రాయిల్ నేత నెతన్యాహు కు వ్యతిరేకంగా ప్లకార్డ్స్ ధరించి నిరసన ఊరేగింపులు జరిపుతున్నారు. యువతలో కూడా అమెరికా నిజం స్వరూపం అర్థం అవుతుంది.

# బిజినెస్



## హైదరాబాద్‌లో ఎజిలెంట్ బయోఫార్మా కేంద్ర ఆవిష్కరణ



ఎజిలెంట్ టెక్నాలజీస్ హైదరాబాద్‌లో తన ఆధునిక బయోఫార్మా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ఇది భారతదేశ లైఫ్ సైన్సెస్ రంగంలో సంస్థ చేస్తున్న ప్రధాన పెట్టుబడి. ఆధునిక ప్రయోగశాల పరికరాలు, శిక్షణ వేదికలు, మరియు నియంత్రణకు సిద్ధమైన వర్క్‌ఫ్లోలను సమర్పించే ఈ కేంద్రం, బయోలాజిక్స్, బయోసిమిలర్లు, ప్రెసిషన్ మెడిసిన్ అభివృద్ధిలో ప్రాధాన్యత కలిగినవిగా నిలుస్తుంది.

ఈ కేంద్రం స్థానిక పరిశోధకులు, విద్యా సంస్థలు, స్టార్టప్‌లకు ప్రపంచ స్థాయి నైపుణ్యాన్ని, వాస్తవ వినియోగ వాతావరణాలను అందించేందుకు కీలక వేదికగా మారనుంది. భారతదేశంలోని బయోఫార్మా కంపెనీలకు విశ్లేషణ సామర్థ్యం, గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ, మరియు సహకారంతో కూడిన పరిష్కారాలను వేగవంతంగా అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇది హైదరాబాద్‌ను ప్రపంచ ఆరోగ్య ఆవిష్కరణల కేంద్రంగా బలోపేతం చేస్తుంది.

తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఈ పెట్టుబడి తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగానికి పెద్ద బలం కలిగిస్తుందని అన్నారు. ఎజిలెంట్ %జుబాగ% ప్రాడ్లె మెక్‌డొనెల్ మాట్లాడుతూ, ఇది 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాలకు తోడ్పడే కీలక చర్యగా నిలుస్తుందని చెప్పారు. భారత్‌ను ప్రపంచ వ్యూహాత్మక కేంద్రంగా మార్చే దిశగా ఎజిలెంట్ చేస్తున్న ముందడుగు ఇది. ఈ మైలురాయి భారతదేశంలో ఎజిలెంట్ ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది – సహకారాన్ని మరింతగా పెంచడం, ఆవిష్కరణలను వేగవంతం చేయడం మరియు ఆరోగ్యకరమైన, మరింత స్థిరమైన భవిష్యత్తుకు దోహదపడటం చేస్తోంది.

## పేటీఎం ట్రావెల్ ఫెస్టివల్ ఆఫర్లు




పేటీఎం ట్రావెల్ రాఖీ, స్వాతంత్య్ర దినోత్సవం మరియు జన్మాష్టమి సందర్భంగా "మెగా ఫెస్టివల్ సేల్"ను ప్రకటించింది. ఇందులో దేశీయ విమానాలపై 12%, అంతర్జాతీయ విమానాలపై 10%, బస్ బుకింగ్స్‌పై 20% వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఆఫర్లు జూలై 31, 2025 వరకు అందుబాటులో ఉంటాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐసిఐసిఐ మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ కార్డుదారులకు ప్రత్యేక రాయితీలు ఉన్నాయి. యూజర్లు పేటీఎం ద్వారా రైలు టికెట్లు బుక్ చేసే యుపిఐ చెల్లింపులపై గేట్‌వే ఛార్జీలు ఉండవు. అంతేకాకుండా, అన్ని రైలు టికెట్లపై ఉచిత రద్దు మరియు 100% తక్షణ రీఫండ్ అందించబడుతుంది. వినియోగదారుల ప్రయాణ అనుభూతిని మెరుగుపరచేందుకు పేటీఎం లైవ్ ట్రైన్ స్టేటస్, టికెట్ అప్డేట్, మరియు కన్ఫర్మ్ టికెట్ ఎంపికలను అందిస్తోంది. అంతేకాకుండా, ట్రావెల్ పాస్ సబ్‌స్క్రిప్షన్ ద్వారా ఉచిత క్యాన్సలేషన్ మరియు ట్రావెల్ ఇన్సూరెన్స్ లభించనుంది. హోటల్ బుకింగ్స్ కోసం అగోడా మరియు ప్రాంతీయ విమాన రూట్ల కోసం ప్లై91తో భాగస్వామ్యం ద్వారా మరిన్ని ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. ఐఆర్‌సీటీసీ అనుమతితో కూడిన ట్రావెల్ ఏజెంట్‌గా పేటీఎం విశ్వసనీయ సేవలు, తక్షణ రీఫండ్‌లు మరియు మెరుగైన టికెట్ ఇన్వెంటరీని అందిస్తోంది.

## గోద్రెజ్ ఏఐ వాషింగ్ మెషిన్‌లు



గోద్రెజ్ కొత్తగా ప్రవేశపెట్టిన ఏఐ-పవర్డ్ ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్‌లు శుభ్రతతో పాటు బట్టల సంరక్షణలోనూ విశేషమైన పురోగతిని చూపిస్తున్నాయి. బట్టల లోడ్‌ను గుర్తించి నీటి వినియోగాన్ని తగినట్లుగా సర్దుబాటుచేసే ఏఐ టెక్నాలజీతో, ప్రతి వాష్‌లో మెరుగైన ఫలితాలు, నీటి మరియు విద్యుత్ ఆదా సాధ్యమవుతుంది. 6.5 కిలోల నుంచి 10 కిలోల సామర్థ్యంలో లభ్యమయ్యే ఈ మెషిన్‌లు భారతీయ వాడకానికి అనుకూలంగా రూపొందించబడ్డాయి. లోతైన శుభ్రత కోసం స్టీమ్ వాష్, తక్కువగా ధరించిన బట్టలకు రిఫ్రెష్ ప్రోగ్రామ్, మరియు బట్టల రక్షణ కోసం ఫ్యాబ్రిసేఫ్ డ్రమ్ వంటి ప్రత్యేక ఫీచర్లు అందులో ఉన్నాయి. 100కి పైగా రకాల మొండి మరకలను సమర్థవంతంగా తొలగించే సామర్థ్యం, 30 నిమిషాల్లో బట్టలు వేగంగా ఆరబెట్టే సామర్థ్యం వంటివి రోజువారీ లాండ్రీ పనిని మరింత సులభతరం చేస్తాయి. అలాగే టబ్ క్లీన్ రిమైండర్, ఓవర్‌ఫ్లో రక్షణ, యాంటీ-రస్ట్ క్యాబినెట్ వంటి వినియోగదారుని దృష్టిలో ఉంచిన ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ఈ మెషిన్‌లకు 4 సంవత్సరాల పూర్తి వారంటీ మరియు మోటార్‌పై 10 సంవత్సరాల వారంటీ లభిస్తుంది. దీని ద్వారా దీర్ఘకాలిక నమ్మకాన్ని మరియు విలువను గోద్రెజ్ హామీ ఇస్తోంది.

## 'కోటక్ యాక్టివ్ మొమెంటమ్ ఫండ్' ప్రారంభం

కోటక్ మహీంద్రా అసెట్ నిర్వహణ కంపెనీ లిమిటెడ్ ("కె.ఎం.ఎ.ఎం.సి." / "కోటక్ మ్యూచువల్ ఫండ్") ఈరోజు 'కోటక్ యాక్టివ్ మొమెంటమ్ ఫండ్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది మొమెంటమ్ థీమ్‌ను అనుసరించే ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ పథకం. ఈ ఫండ్, ఇంట్లో అభివృద్ధి చేసిన ప్రత్యేక మోడల్ ఆధారంగా ఆదాయ మొమెంటమ్ కలిగిన స్టాక్స్‌ను గుర్తించి అవకాశాలను అందుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఎన్ఎఫ్ఓ 2025 జూలై 29 నుండి 2025 ఆగస్టు 12 వరకు ప్రజల పెట్టుబడులకు అందుబాటులో ఉంటుంది. కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీలేశ్ షా పేర్కొంటూ, "మార్కెట్లు ఆదాయాలకు బానిసలు. చారిత్రాత్మకంగా, ఆదాయాలు బుల్ మరియు బేర్ దశలలో ధరల కంటే మెరుగైన ప్రదర్శన చూపాయి. ఈ స్థిరమైన ధోరణి మా ఫండ్‌కు పునాది. కోటక్ మ్యూచువల్ ఫండ్‌లో, మేము కేవలం ధరల ట్రెండ్‌లను మించి పనిచేసే మోడల్‌ను అభివృద్ధి చేశాము" అన్నారు.

## యాంటీ-స్కామ్ పై మెటా డిజిటల్ భద్రత అవగాహన

వినియోగదారుల భద్రతపై మెటా నిబద్ధతలో భాగంగా, మెటా యాంటీ స్కామ్ వ్యతిరేక క్యాంపెయిన్ రెండో ఎడిషన్ 'స్కామ్ సే బచో 2.0'ను ప్రారంభించింది. ఇది డిజిటల్ భద్రత చిట్కాలను ఒక డ్రీస్ట్ తో అందిస్తుంది. ఈ సంవత్సరం ఈ క్యాంపెయిన్ అక్షరాలా వీధుల్లో కొనసాగుతుంది. డిజిటల్ క్రియేటర్ సైన్ బోర్డ్‌వాలాతో సృజనాత్మక సహకారం ద్వారా వీధుల్లోకి వెళ్తుంది. వాస్తవ ప్రపంచ సంభాషణలను ప్రేరేపించ చదానికి బోర్డ్, చమత్కారమైన ప్లకార్డులను ఉపయోగించడంలో ప్రసిద్ధి చెందింది. గత సంవత్సరం క్యాంపెయిన్ విజయంపై ఆధారపడి, స్కామ్ సే బచో 2.0 ముంబైలోని కొన్ని అత్యంత ప్రసిద్ధ వీధుల్లోని పబ్లిక్ స్థలాల్లో స్కామ్ అవగాహనను తీసుకువస్తుంది. నకిలీ రుణ స్కామ్‌లు, వంచన, ఓటీపీ మోసం వంటి సాధారణ ఆన్‌లైన్ స్కామ్‌ల గురించి ప్రజలకు తెలియజేయడానికి సాంస్కృతికంగా సంబంధితంగా ఉండే, దృశ్యపరంగా ప్రభావవంతమైన కథనాలను ఉపయోగిస్తుంది. ఈ ప్రచారంలో "ఎక్స్ హెూ యా స్మామర్, డోన్ట్ కో ట్రాక్ %ం% రిపోర్ట్ కరో"బీ "మీ స్నేహితులను దగ్గరగా ఉంచండి మరియు మీ ఓటీపీలను మరింత దగ్గరగా ఉంచండి" వంటి విభిన్న సంకేతాలను కలిగి ఉన్న సైన్‌బోర్డ్‌వాలా ఉంటుంది. చమత్కారమైన వన్-లైనర్‌లుగా ప్యాక్ చేయబడిన ఈ క్యాంపెయిన్ ముఖ్యమైన డిజిటల్ భద్రతా పాఠాలను అందిస్తుంది. రెండు-అంచెల ప్రామాణీకరణ, బ్లాక్ మరియు రిపోర్ట్ వంటి మెటా భద్రతా లక్షణాలను చాటిచెబుతుంది. ప్రజలు తమ ఆన్‌లైన్ భద్రతలో చురుకైన పాత్ర పోషించాల్సిందిగా ప్రోత్సహిస్తుంది.

## ఆరాధ్య డిస్పోజల్ ఐపిఓ: ఆగస్టు 4న ప్రారంభం

ఆరాధ్య డిస్పోజల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఐపిఓ ఆగస్టు 04, 2025 (సోమవారం) ప్రారంభమై ఆగస్టు 06, 2025 (బుధవారం) ముగియనుంది. ఇది ₹10 ముఖ విలువ గల 38,88,000 కొత్త ఈక్విటీ షేర్ల ఇష్యూ. షేర్ ధర బ్యాండ్ ₹110 నుండి ₹116 మధ్యలో ఉంటుంది. ఈ ఐపిఓ ద్వారా కంపెనీ ₹45.10 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. షేర్ లాట్ సైజు 1,200 షేర్లు. ఈ ఫండ్లలో ₹20 కోట్లు వర్కింగ్ క్యాపిటల్‌కు, ₹15.86 కోట్లు ప్లాంట్, మెషినరీ, నిర్మాణ వ్యయాలకు, ₹1.60 కోట్లు టర్మ్ లోన్ ముందస్తు చెల్లింపుకు ఉపయోగించనుంది. మిగిలిన మొత్తం సాధారణ కార్పొరేట్ అవసరాలకు కోసం ఉపయోగించనున్నారు. 2014లో ప్రారంభమైన ఈ డేటా కేంద్ర సంస్థ పేపర్ కప్పులు, పేపర్ లిడ్ బ్లాంక్స్, ఫుడ్ గ్రేడ్ పేపర్లు తయారీలో నిపుణత కలిగి ఉంది. కంపెనీ ప్రతి సంవత్సరం 15,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన రెండు యూనిట్లు కలిగిన ఫ్యాక్టరీను నిర్వహిస్తోంది. ప్రధానంగా గల్ఫ్ దేశాలకు (యూఏఈ, కతార్, ఒమాన్, మొదలైనవి) ఎగుమతులు జరుగుతున్నాయి. 2024–25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం ₹113.69 కోట్లు కాగా, గతేడాది ఇది ₹73.93 కోట్లు. నికర లాభం 158% పెరిగి ₹10.27 కోట్లుగా నమోదైంది. కంపెనీ పరిశోధన మరియు అభివృద్ధి ద్వారా కొత్త ఉత్పత్తులు అభివృద్ధి చేస్తూ, కస్టమర్ అవసరాలకు అనుగుణంగా పరిష్కారాలు అందించడంపై దృష్టి సారిస్తోంది.

## లాభాల్లో ముగిసిన సూచీలు



దేశీయ మార్కెట్లు మంగళవారాన్ని లాభాలతో ముగించాయి. వరుసగా మూడురోజులుగా కొనసాగుతోన్న నష్టాలకు నేడు బ్రేక్ పడింది. రియల్టీ, ఫార్మా రంగాల సూచీలకు అండగా నిలిచాయి. మంగళవారం ఉదయం 80,973.25 వద్ద సెన్సెక్స్ ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,665కు తగ్గి.. చివరకు 446 పాయింట్లు పుంజుకొని 81,328 వద్ద ముగిసింది. నిఫ్టీ 140 పాయింట్ల లాభంతో 24,821 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 15 పైసలు తగ్గి 86.82 గా ముగిసింది. నిఫ్టీ సూచీలో జియో ఫైనాన్షియల్, లార్సెన్, రిలయన్స్, ఆసియన్ పెయింట్స్, ఐషర్ మోటార్స్ రాణించగా.. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, టైటాన్ కంపెనీ షేర్లు కుదేలయ్యాయి. ఐటీ, లోహ, రియల్టీ రంగాల్లో కొనుగోళ్లకు మదుపర్లు ఆసక్తి కనబర్చడం ఈ లాభాలకు కారణమైంది. మార్కెట్ అస్థిరతను అంచనా వేసే వీఐఎక్స్ సూచీ 2.9 శాతం క్షీణించింది. యూఎస్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభం అవుతాయనే సంకేతాలు మన మార్కెట్లపై ప్రభావం చూపించాయి.

## దక్షిణ మధ్య రైల్వే - థండర్ ప్లస్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ ఆరంభం




భారత్ లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈవీ ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ థండర్ ప్లస్ దక్షిణ మధ్య రైల్వేతో భాగస్వామ్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్ వద్ద తమ నూతన అత్యాధునిక అల్ట్రా ఫాస్ట్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా శుభ్రమైన, స్మార్ట్, అందరికీ అందుబాటులో ఉండే ఎలక్ట్రిక్ మొబిలిటీ వాతావరణాన్ని నిర్మించాలనే థండర్ ప్లస్ సంకల్పాన్ని చూపిస్తుంది. ప్రతిరోజూ 10 మెగావాట్స్ కంటే ఎక్కువ విద్యుత్తినియోగదారులకు సరఫరా చేస్తోంది. ఇది దాదాపు 4,000 ఈవీ వాహనాలు ఛార్జ్ చేయడమే కాకుండా, రోజుకి 35 మెట్రిక్ టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించడంలో దోహదపడుతోంది.

ఈ కార్యక్రమంలో థండర్ ప్లస్ సిఈఓ రాజీవ్ వైఎస్ ఆర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం మదన్, ఏజిఎం సంతోష్, మరియు థండర్ ప్లస్ రెండవ టైటానియం ప్రాంచైజ్ భాగస్వామి అరవింద్ కొంపెల్లి పాల్గొన్నారు. పలు ప్రభుత్వ శాఖల ప్రతినిధులు మరియు ఇండస్ట్రీ భాగస్వాములు కూడా ఈ ప్రారంభ వేడుకకు హాజరయ్యారు.

రాజీవ్ వైఎస్ఆర్ మాట్లాడుతూ "ఈ స్టేషన్ ఒక సాధారణ స్థానం మాత్రమే కాదు %-% ఇది వృద్ధి, వేట్లుదల మరియు వచ్చిన ఆవిష్కరణలకు సంకేతం. థండర్ ప్లస్ ఈవీ ఛార్జింగ్ను మించిందాన్ని నిర్మిస్తున్నాం %-% శుభ్రమైన శక్తి మరియు ఆధునిక టెక్నాలజీతో భవిష్యత్తును సృష్టిస్తున్నాం. ఈ మైలురాయి మా జట్టు కృషికి, ప్రాంచైజీ భాగస్వాములు మరియు వినియోగదారుల విశ్వాసానికి ప్రతిబింబం." అన్నారు.

## కలియుగం 2064: భవిష్యత్ పోరాటం ఆగస్టు 1న స్ట్రీమింగ్




కలియుగం 2064—"ది హై-ఇంటెన్సిటీ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్, ఇది ఆగస్టు 1 నుంచి లయన్స్‌గేట్ ప్లేలో తమిళం, తెలుగులో స్ట్రీమింగ్‌కు రానుంది. ప్రమోద్ సుందర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్, జి కిషోర్ కుమార్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇది 2064 సంవత్సరంలోని డిస్టోపియన్ భవిష్యత్తును ఆవిష్కరిస్తూ, సాంకేతికత మరియు మానవతా విలువల మధ్య ఢీకొట్టే సంఘర్షణ్ని చూపిస్తుంది. ఈ కథలో 'శక్తి' మరియు 'భూమి' అనే పాత్రలు ఇంధన వనరుల కొరతతో బాధపడే భవిష్య ప్రపంచంలోకి ప్రవేశిస్తారు. 'నివాసులు' మరియు 'విమోచకులు' మధ్య జరుగుతున్న పోరాటం, ఆశ-నమ్మకాలను ప్రశ్నించే నేపథ్యంలో సాగుతుంది. ఈ సినిమా యాక్షన్‌తో పాటు మానవీయ భావోద్వేగాలను చూపిస్తూ, "ఎటువంటి పరిస్థితుల్లోనైనా మనుగడ కోసం మానవత్వం ఎలా పోరాడుతుంది?" అన్న ప్రశ్నను ప్రస్తుతపరుస్తుంది.

హీరో కిషోర్ కుమార్ తన అనుభవాన్ని షేర్ చేస్తూ, ఇది తన తొలి సైన్స్ ఫిక్షన్ చిత్రం కావడం, భవిష్య పరిమితులను అన్వేషించడం ఎంత మానవీయంగా అనిపించిందో వివరించారు. కథలో డిస్టోపియా వాతావరణం ఉన్నప్పటికీ, అది నేటి సమాజానికి దగ్గరగా అనిపించడమే ప్రత్యేకత అని అన్నారు.

లయన్స్‌గేట్ ప్లే తన వినియోగదారులకు ప్రీమియం కంటెంట్ అందించడంలో ముందంజలో ఉంది. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ యాప్ స్టోర్, ఫైర్ స్టిక్ వంటివి ద్వారా అందుబాటులో ఉండే ఈ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ త్రైమాసిక రూ.399, వార్షిక రూ.799 సబ్‌స్క్రిప్షన్‌తో యాక్సెస్ పొందొచ్చు.

## ఇంటీరియో 'రెడీ-టు-ఫర్నిష్' ప్లాట్లతో గృహ కొనుగోలులో సౌలభ్యం



గోద్రెజ్ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన ఇంటీరియో, ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్లతో కలిసి రెడీ-టు-ఫర్నిష్ ఫ్లాట్ సొల్యూషన్స్‌ను ప్రారంభించింది. ముంబై, పూణే, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ ఎన్సీఆర్ వంటి నగరాల్లో ఇది అందుబాటులోకి వచ్చింది. అనుకూలీకరణ, స్థోమత మరియు సాంకేతిక పరిజ్ఞానం కలగలిసిన ఇంటీరియర్ డిజైన్‌తో 'మూవ్-ఇన్ రెడీ' అనుభూతిని వినియోగదారులకు అందించడమే లక్ష్యం. ఇంటీరియో బిజినెస్ హెడ్ స్వప్నిల్ నాగర్కర్ పేర్కొంటూ, ఈ కొత్త పరిష్కారం ఆధునిక జీవితశైలిని ప్రతిబింబించే ప్రాంగణాల కోసం ఆకాంక్షించే ఇంటి యజమానులకు సరైన ఎంపిక అని తెలిపారు. క్యూరేటెడ్ మోడల్ ఫ్లాట్లు, డిజిటల్ టచ్‌పాయింట్లు, రియల్ వాతావరణ అనుభవాలను సమ్మిళితం చేస్తూ వినూత్న ఇంటీరియర్ అనుభవాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు.

ఇంటీరియో ఇప్పటికే దేశవ్యాప్తంగా 50కి పైగా రియల్ ఎస్టేట్ కంపెనీలతో భాగస్వామ్యం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒంగోలు బిఎంఆర్ ప్రాజెక్ట్, విజయవాడలో ది పార్క్ వ్యూ, ఒడిశాలో భువనేశ్వర్ ఉత్కల్ గ్రీన్‌ఎక్స్ వంటి ప్రాజెక్టులు ఇందులో ఉన్నాయి.

ఇప్పుడు మెట్రో నగరాల్లో ప్రారంభమైన ఈ సేవలు త్వరలో టైర్ %××% నగరాలకు కూడా విస్తరించనున్నాయి. 2030 నాటికి ఇంటీరియో మొత్తం వ్యాపారంలో 10% వాటా ఈ రెడీ-టు-ఫర్నిష్ కార్యక్రమం ద్వారా సాధించనుందని సంస్థ అంచనా వేస్తోంది.

## క్యూ1 లో ఎన్ఎస్ఇ ఆదాయం, పెరిగిన లాభాలు

ఇండియా యొక్క ప్రముఖ స్టాక్ ఎక్స్చేంజ్ అయిన ఎన్ఎస్ఇ (నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్) క్యూ1ఆర్థిక సంవత్సరం 26లో ₹4,798 కోట్ల కన్సాలిడేటెడ్ టోటల్ ఆదాయాన్ని నమోదు చేసింది, ఇది క్యూ4 ఆర్థిక సంవత్సరం 25లోని ₹4,397 కోట్లతో పోలిస్తే 9% క్వార్టర్ వృద్ధి. లావాదేవీ రుసుముల నుంచి వచ్చిన ఆదాయం ₹3,150 కోట్లు కాగా, ఇది 7% క్వార్టర్ వృద్ధిగా ఉంది, ఇది ప్రధానంగా క్యాష్ మార్కెట్ మరియు డెరివేటివ్ విభాగాల్లో వాల్యూమ్‌లు పెరగడం. కన్సాలిడేటెడ్ వ్యయాలు 6% తగ్గి ₹1,053 కోట్లకు చేరాయి. ఆపరేటింగ్ ఇబిటిడిఎ ₹3,130 కోట్లకు చేరి 12% క్వార్టర్ పెరిగింది. ఇతర ఆదాయాలు తీసివేస్తే, సాధారణంగా లెక్కించిన కన్సాలిడేటెడ్ లాభం వస్తు మించిపోయే స్థాయికి ₹3,683 కోట్లు (12% క్వార్టర్ వృద్ధి). మొత్తం కన్సాలిడేటెడ్ నికర లాభం ₹2,924 కోట్లు కాగా, గత త్రైమాసికంలో ఇది ₹2,650 కోట్లు. ఈ త్రైమాసికంలో ఇపిఎస్ ₹11.81 గా నమోదైంది. స్టాండలోన్ ప్రాతిపదికన ఎన్ఎస్ఇ ఆదాయం ₹4,243 కోట్లు కాగా, గత త్రైమాసికంలో ఇది ₹5,860 కోట్లు. ఈ తేడా గత సంవత్సరంలో లభించిన డివిడెండ్ ఆదాయానికి సంబంధించి. ఈ డివిడెండ్‌ను తీసివేస్తే, ఆదాయం 9% క్వార్టర్ వృద్ధి చూపింది. ఆపరేషనల్ ఆదాయం ₹3,608 కోట్లకు చేరి 6% క్వార్టర్ పెరిగింది. క్యాష్ మార్కెట్ ఎడిటివి ₹1,08,542 కోట్లు, ఈక్విటీ ఫ్యూచర్స్ ₹1,68,430 కోట్లు, ఆప్షన్స్ ₹55,514 కోట్లు గా నమోదయ్యాయి.

ఎన్ఎస్ఇ యొక్క క్యూ1ఆర్థిక సంవత్సరం 26లో ప్రభుత్వానికి చేసిన మొత్తం జమలు ₹14,331 కోట్లు. ఇందులో ఎస్టీటీ/సీటీటీ ₹12,338 కోట్లు (54% క్యాష్ మార్కెట్, 46% డెరివేటివ్స్), స్టాంప్ డ్యూటీ ₹875 కోట్లు, సెబీ ఫీజు ₹265 కోట్లు, ఆదాయ పన్ను ₹338 కోట్లు, జీఎస్టీ ₹515 కోట్లు ఉన్నాయి. క్యూ1లో ఎన్ఎస్ఇ స్టాండలోన్ నికర లాభం ₹2,409 కోట్లు కాగా, నికర లాభ మార్జిన్ 57% గా నమోదైంది.

## రూ. 2,150 కోట్లకు లెన్స్‌కార్ట్ ఐపీవో డిఆర్‌హెచ్‌పి సెబీకి సమర్పణ




రూ. 2,150 కోట్లకు లెన్స్‌కార్ట్ ఐపీవో డిఆర్‌హెచ్‌పి సెబీకి సమర్పణ ప్రముఖ ఐవేర్ రిటైల్ బ్రాండ్ లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ లిమిటెడ్, రూ. 2,150 కోట్ల విలువైన ఐపీవో కోసం సెబీకి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) సమర్పించింది. ఇందులో కొత్తగా షేర్ల జారీ ద్వారా నిధులు సమీకరించనుండగా, 13.22 కోట్ల షేర్లు ఆఫ్ (అమ్మకానికి ఆఫర్) రూపంలో విక్రయించనున్నారు. పీయూష్ బన్సల్, నేహా బన్సల్ లాంటి ప్రమోటర్లు, ఎస్‌వీఎఫ్, కేదారా క్యాపిటల్ లాంటి ఇన్వెస్టర్లు ఈ %ఆఫ్%లో పాల్గొనబోతున్నారు.

ఈ ఐపీవో ద్వారా వచ్చిన నిధులు కోకో స్టోర్ల స్థాపన, వాటికి సంబంధించిన లీజు/అగ్రిమెంట్ల చెల్లింపులు, టెక్నాలజీ, క్లౌడ్ ఇన్‌ఫ్రా, మార్కెటింగ్, బ్రాండ్ ప్రమోషన్, ఇనార్గానిక్ ఎక్విజిషన్‌లకు మరియు ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు. ఐపీవోకు ముందు రూ. 430 కోట్ల ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్ చేపట్టే అవకాశముంది.

2008లో స్థాపించబడిన లెన్స్‌కార్ట్, 2010లో ఆన్‌లైన్ వ్యాపారాన్ని ప్రారంభించింది. 2013లో తొలి రిటైల్ స్టోర్ ఓపెన్ చేసి, ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా మెట్రో, పట్టణ ప్రాంతాలు మరియు విదేశాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది. కంపెనీకి భారత్‌లో భివాడి (రాజస్థాన్), గురుగ్రామ్ (హర్యానా)లలో ప్లాంట్లు ఉన్నాయి. అలాగే సింగపూర్, యూఏఈలో ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.

2025 ఆర్థిక సంవత్సరంలో లెన్స్‌కార్ట్ 105 కొత్త కలెక్షన్లను విడుదల చేసి, 1.24 కోట్ల కస్టమర్ ఖాతాలలో 2.72 కోట్ల ఐవేర్ యూనిట్లు విక్రయించింది. కంపెనీ బ్రాండ్లు అందుబాటు ధరల్లో, ఫ్యాషన్‌కు తగ్గట్టు ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్, సన్‌గ్లాసెస్, కాంటాక్ట్ లెన్సులు అందిస్తున్నాయి. లెన్స్‌కార్ట్ ప్రస్తుతం భౌతిక మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో అగ్రగామిగా నిలుస్తోంది.

లెన్స్‌కార్ట్‌కు ఉన్న తయారీ మరియు సరఫరా వ్యవస్థ దీని విజయానికి కీలకం. భారత్‌లోని భివాడి (రాజస్థాన్), గురుగ్రామ్ (హర్యానా) వంటి ప్రాంతాల్లో ఉన్న ప్లాంట్లలో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కళ్లద్దాలు, సన్‌గ్లాసెస్‌లు, కాంటాక్ట్ లెన్సులు తయారవుతున్నాయి.

## స్ట్రైడ్స్ శక్తివంతమైన క్యూ1 ఆర్థిక సంవత్సరం 26 ఫలితాలు

స్ట్రైడ్స్ ఫార్మా సైన్స్ లిమిటెడ్ 2025 జూన్ 30తో ముగిసిన క్యూ1 ఆర్థిక సంవత్సరం 26 కోసం శక్తివంతమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ కలిపి ఆదాయం ₹11,197 మిలియన్లు, సంవత్సరానికోసారి (సంవత్సరం) ప్రాతిపదికన 6.2% వృద్ధిని సాధించింది. స్థిరమైన వ్యయ నియంత్రణతో (గ్రాస్ మార్జిన్ 60.3%కి (300 బిపిఎస్ సంవత్సరం పెరుగుదల) పెరిగింది, దీని ద్వారా గ్రాస్ ప్రాఫిట్ ₹6,755 మిలియన్లకు చేరింది.

ఇబిటిడిఏ ₹2,181 మిలియన్లకు చేరింది, ఇది 14.8% సంవత్సరం వృద్ధి. ఇబిటిడిఏ మార్జిన్ 19.5% (150 బిపిఎస్ సంవత్సరం పెరుగుదల). ఆపరేషనల్ పిఎటి ₹1,140 మిలియన్లు, ఇది 80.6% సంవత్సరం వృద్ధితో రికార్డ్ స్థాయిలో ఉంది. దీని ఆధారంగా ఆపరేషనల్ ఇపిఎస్ ₹12.4గా నమోదైంది. అమెరికా మార్కెట్లో ఆదాయం %$%71 మిలియన్లు, సంవత్సరం ప్రాతిపదికన 7% వృద్ధి చూపింది.

ఎండీ %ఆ% సీఈఓ బద్రి కోమందూర్ మాట్లాడుతూ: "వచ్చే వృద్ధికి బలమైన ప్రారంభం జరిగింది. వ్యయ నియంత్రణ, కార్యాచరణపై నిబద్ధత వలన మేము రాబడిలో మెరుగుదల సాధించగలిగాము. రోస్ 15.1% వద్ద నిలిచింది. దీర్ఘకాలిక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ఈ సంవత్సరం పరిశోధన మరియు అభివృద్ధి పై మరింత దృష్టి పెట్టబోతున్నాం" అన్నారు. బెంగళూరులో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న స్ట్రైడ్స్ ఒక గ్లోబల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ. ఇది భారతదేశం, అమెరికా, ఇటలీ, కెన్యాలో ఉత్పత్తి సౌకర్యాలను కలిగి ఉంది. కంపెనీ కఠినంగా తయారు చేయవలసిన జనరిక్ ఔషధాలపై దృష్టి సారించి, ప్రపంచవ్యాప్తంగా 100కి పైగా దేశాలలో వ్యాపారం చేస్తోంది. "అత్రికా కోసం అత్రికాలో" అనే వ్యూహంతో దాతల సహాయంతో నడిచే మార్కెట్లకు కూడా సేవలందిస్తోంది.

## ముంబై మెట్రో వాణిజ్య వివాదంలో కీలక పురోగతి

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ నిబంధనలు) 2015 ప్రకారం కంపెనీ వెల్లడించిన సమాచారం ప్రకారం, ముంబై మెట్రో వాణిజ్య వివాదంలో ఒక కీలక పురోగతి చోటు చేసుకుంది. ముంబై మెట్రో వన్ ప్రైవేట్ లిమిటెడ్ కి వ్యతిరేకంగా జరుగుతున్న చట్టపరమైన వివాదంలో, బాంబే హైకోర్టు ఉత్తర్వుల మేరకు ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ, వివాదిత మొత్తం రూ.1,169 కోట్లలో భాగంగా రూ.560.21 కోట్లు న్యాయస్థాన రిజిస్ట్రీ వద్ద జమ చేసింది. ఇది మొత్తం అవార్డు మొత్తంలో 50%కి సమానం.

ఈ కేసుకు సంబంధించి జూన్ 10, 2025న బాంబే హైకోర్టు పూర్తి అవార్డు మొత్తాన్ని డిపాజిట్ చేయాలంటూ ఎంఎంఆర్‌డిఏకు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై ఎంఎంఆర్‌డిఏ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్.ఎల్.పి.) దాఖలు చేయగా, సుప్రీం కోర్టు తాత్కాలికంగా 50% మొత్తం మాత్రమే డిపాజిట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. తాజా పరిణామంగా ఎంఎంఆర్‌డిఏ రూ.560.21 కోట్లు బాంబే హైకోర్టు వద్ద జమ చేయడం, ఎంఎంఓపిఎల్ కు ప్రయోజనకరమైనదిగా భావించబడుతోంది. ఎంఎంఓపిఎల్ లో కంపెనీకి 74% వాటా ఉండగా, ఎంఎంఆర్‌డిఏకు మిగతా 26% వాటా ఉంది.

## విఐ ఫైనాన్స్: సులభ రుణ, పెట్టుబడి పరిష్కారాలు




విఐ (వొడాఫోన్ ఐడియా) తన విఐ యాప్‌లో విఐ ఫైనాన్స్ అనే కొత్త ఫైనాన్షియల్ ప్లాట్‌ఫాంను ఆవిష్కరించింది. ఇది వ్యక్తిగత రుణాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, క్రెడిట్ కార్డులు వంటి సేవలను ఒకే చోట అందిస్తూ వినియోగదారులకు సులభమైన, డిజిటల్ ఆధారిత ఫైనాన్స్ సొల్యూషన్లను అందిస్తుంది. ఆదిత్య బిర్లా క్యాపిటల్, అవీస్మార్ట్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్, క్రెడిలియో వంటి సంస్థలతో భాగస్వామ్యం ద్వారా ఈ సేవలు మరింత విశ్వసనీయంగా మారాయి. రుణాలు తక్కువ వడ్డీతో, త్వరితగతిన డిజిటల్‌గా ఆమోదించబడతాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు రూ. 1,000 నుంచే మొదలవుతుండగా, ఎఫ్‌డీలపై గరిష్ఠంగా 8.4% వడ్డీ రేటు లభిస్తుంది. పలు బ్యాంకుల ద్వారా రిజర్వ్ ఇన్సూరెన్స్ కలిగి ఉండటంతో పెట్టుబడులు మరింత సురక్షితంగా ఉంటాయి. క్రెడిట్ హిస్టరీ తక్కువగా ఉన్నవారికీ ఎఫ్‌డి ఆధారిత క్రెడిట్ కార్డులు అందుబాటులో ఉంటాయి.

విఐ ఫైనాన్స్ పేపర్‌రహిత, డిజిటల్-ఫస్ట్ విధానాన్ని అనుసరిస్తూ, వినియోగదారులకు వారి ఆర్థిక అవసరాలన్నింటికీ ఒకే ప్లాట్‌ఫామ్ ద్వారా పరిష్కారాన్ని అందిస్తోంది. విఐ యాప్ ద్వారా సేవలను పొందేందుకు వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## బజాజ్ ఈక్విటీ సేవింగ్స్ ఫండ్ ప్రారంభం

బజాజ్ ఫిన్‌సర్వ్ ఏఎంసీ, మదుపరుల కోసం సమతుల్య వృద్ధి, స్థిర ఆదాయం, మరియు పన్ను ప్రయోజనాలను కలిగిన బజాజ్ ఫిన్‌సర్వ్ ఈక్విటీ సేవింగ్స్ ఫండ్‌ను ప్రారంభించింది. ఈ ఫండ్ జూలై 28, 2025 నుండి ఆగస్టు 11, 2025 వరకు %ఎన్ఎఫ్ఓ% ద్వారా అందుబాటులో ఉంటుంది. ఇది ఈక్విటీ, ఆర్బిట్రేజ్, డెట్ సెక్యూరిటీలలో వ్యూహాత్మకంగా పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండెడ్ స్కీమ్. ఈ ఫండ్ ముఖ్యంగా మదుపరులకు తక్కువ అస్థిరత, స్థిర ఆదాయం, మరియు పన్ను సామర్థ్యం కలిగిన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. కనీసం 65% ఈక్విటీ కేటాయింపుతో, ఇది ఈక్విటీ ఆధారిత పథకంగా అర్హత పొందుతూ, దీర్ఘకాలిక మూలధన లాభాలపై సౌకర్యవంతమైన పన్ను ప్రయోజనాలను అందిస్తుంది. దీని ద్వారా సంప్రదాయ ఎఫ్‌డి లేదా డెట్ స్కీమ్‌ల కంటే మెరుగైన పోస్ట్-టాక్స్ రాబడులు లభించగలవు. ఈ ఫండ్‌ను చురుకుగా నిపుణుల బృందం నిర్వహించనుంది, అందులో స్టాక్ సెలక్షన్, డెట్ మరియు ఆర్బిట్రేజ్‌లో వృద్ధి సామర్థ్యం, రిస్క్ తక్కువగా ఉండే అవకాశాలపై దృష్టి ఉంటుంది. ఎస్ఐపి, ఎస్ డబ్ల్యూపి వంటి వ్యవస్థలు, కనీస పెట్టుబడి ₹500 మాత్రమే కావడంతో అన్ని రకాల మదుపరులకు ఇది సరిపోయే విధంగా రూపొందించబడింది.

## ఎంఐసి సెమీ మరియు ఏఐ రంగాల్లో ఎంట్రీ



హైదరాబాద్‌లో ఉన్న ఎంఐసిఎలక్ట్రానిక్స్ సింగపూర్ ఆధారిత నియో సెమీ స్ కంపెనీతో ఓ ఒప్పందమైన ఎంఓయు సంతకం చేసింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఎంఐసి సెమీకండక్టర్ ఐపీ, ఏఐ ఆధారిత ఎనర్జీ లాజిక్స్, సర్క్యూట్ ఎలక్ట్రానిక్స్ రంగాలలో అడుగుపెడుతోంది. ఇది భారతదేశం యొక్క మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి ప్రధాన కార్యక్రమాలకు అనుగుణంగా దేశీయ సాంకేతికత అభివృద్ధిని దోహదపడుతుంది. నియో సెమీ ఎస్ సింగపూర్, యుఎస్ఎ, ఇండియా, యూకేలలో ఆపరేట్ చేస్తూ, సెమీకండక్టర్ ఐపీ అభివృద్ధి, ఏఐ ఆధారిత శుభ్రమైన ఎనర్జీ, స్టైనబుల్ రీసైక్లింగ్ వంటి రంగాల్లో నైపుణ్యం కలిగి ఉంది. ఈ ఎంఓయు ద్వారా నియో సెమీ యొక్క గ్లోబల్ ఐపీ ప్లాట్‌ఫామ్‌లు మరియు ఎంఐసి యొక్క మాన్యుఫాక్చరింగ్ సామర్థ్యాలు కలిసి ఇండో-గ్లోబల్ ఇ.ఎస్.జి సరిపోయే సాంకేతికతల తయారీకి దోహదం చేస్తాయి. ఈ రంగాలు ఆర్థిక సంవత్సరం 28 నాటికి 50 బిలియన్ డాలర్ల మార్కెట్‌గా ఎదగనున్నాయి. ఈ ఎంఓయు ప్రకారం, ఎంఐసికి 90 రోజులకు ప్రత్యేక చర్చ హక్కు లభిస్తుంది. ఈ వ్యవధిలో రెండు కంపెనీలు పూర్తిగా వివరాలు పరిశీలించి, ఆర్థిక విశ్లేషణ చేసి, ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంటుంది. ఎంఓయు అస్థిరమైనదిగా ఉంది, కొన్ని నిబంధనలు తప్ప చట్టపరంగా బలమైన కమిట్‌మెంట్ లేదు. ఎంఐసి ఈ భాగస్వామ్యం ద్వారా భారతదేశ స్మార్ట్ సాంకేతికత తయారీకి నాయకత్వం వహించాలనుకుంటోంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఎంఐసి ఎలక్ట్రానిక్స్‌కు ఉన్న బలమైన ప్రభుత్వ రంగ ప్రాజెక్ట్ డెలివరీ అనుభవం, దేశీయంగా ఉన్న 1,00,000 చదరపు అడుగుల సర్టిఫైడ్ తయారీ యూనిట్‌కు తోడు, నియో సెమీ యొక్క గ్లోబల్ పరిశోధన మరియు అభివృద్ధి సామర్థ్యాలు సమన్వయమవుతాయి. ఇది ప్రపంచవ్యాప్త టెక్నాలజీలను వేగంగా మార్కెట్లోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించనుంది. ప్రత్యేకంగా ఇ.ఎస్.జి ప్రమాణాలకు అనుగుణంగా ఉండే స్టేబుల్ టెక్నాలజీల అభివృద్ధికి ఇది వేదికగా మారే అవకాశముంది.



## అకస్మాత్తుగా యుద్ధాన్ని ఎందుకు ఆపారు?

### కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ నిలదీత

న్యూఢిల్లీ : నాయకత్వం అంటే క్రెడిట్ తీసుకోవడమే కాదని, బాధ్యత కూడా తీసుకోవడమని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ పేర్కొన్నారు. భారత్–పాక్ల మధ్య కాల్పుల విరమణ ప్రకటనను అమెరికా అధ్యక్షుడు చేయడం మన ప్రధాన మంత్రి బాధ్యతారాహిత్యాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ పై లోక్సభలో చర్చ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ.. అమిత్ షా ప్రసంగాన్ని లక్ష్యంగా చేసుకుంటూ తనదైన శైలిలో ప్రశ్నలు కురిపించారు."జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీల విషయాలతతోపాటు నా తల్లి కన్నీరు పెట్టిన విషయంపై అమిత్ షా మాట్లాడారు. కానీ, శత్రువులు ఎక్కడికీ వెళ్లలేని సమయంలో యుద్ధాన్ని ఎందుకు ఆపారో అమిత్ షా సమాధానం చెప్పలేదు. నాయకత్వం అంటే క్రెడిట్ తీసుకోవడమే కాదు బాధ్యత కూడా తీసుకోవాలి. ఇలా ఆకస్మికంగా యుద్ధాన్ని ఆపడం దేశ చరిత్రలోనే మొదటిసారి. ఆ ప్రకటన కూడా అమెరికా అధ్యక్షుడు చేశారు. ఇది మన ప్రధాని బాధ్యతారాహిత్యాన్ని చూపిస్తోంది. మన దౌత్యం విఫలమైంది" అని ప్రియాంకా గాంధీ పేర్కొన్నారు. ప్రజలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రధాని, హోంమంత్రి, రక్షణశాఖ, జాతీయ భద్రతా సలహాదారులకు లేదా అని ప్రియాంక ఈ సందర్భంగా ప్రశ్నించారు. "బైసరన్ వ్యాలీకి వేలాది మంది పర్యటకులు వస్తారని ప్రభుత్వానికి తెలియదా. ఇంత దారుణమైన ఉగ్రదాడి జరగనుందని, ఇందుకు పాక్ కుట్ర పన్నుతోందని ప్రభుత్వ ఏజెన్సీలు ముందుగానే ఎందుకు పసిగట్టలేక పోయాయి? ఇది మన ప్రభుత్వం, నిఘా సంస్థల వైఫల్యమే. దీనికి బాధ్యత ఎవరు వహిస్తారు? ఎవరైనా రాజీనామా చేశారా? గతం గురించే మాట్లాడుతారు కానీ, ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలపై మాత్రం సమాధానం చెప్పరు" అని కాంగ్రెస్ ఎంపీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతోవిజయోత్సవాలు

● లోక్సభలో వాడీ వేడిగా ఆపరేషన్ సిందూర్పై చర్చ ● దేశ భద్రతపై మేం కేంద్రానికి అండగా ఉంటామన్న విపక్షం ● 22 నిమిషాల్లోనే ఆపరేషన్ ముగిసిందంటూ విపక్షాలు విమర్శలు ● కలుగులో దాక్కున్న ముష్కరులకు పొగపెట్టిమరీ మట్టిలో కలిపేసాం ● పాక్ అణు హెచ్చరిక అబద్ధమని నిరూపించాం ● సైన్యాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేయటం సరికాదు ● ప్రతిపక్షాల వ్యాఖ్యలపై ప్రధాని మోడీ ధీటైన సమాధానం

ఢిల్లీ: ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్సభలో వాడీ వేడిగా జరిగిన చర్చకు సమాధానంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తున్నారు.ఆపరేషన్ సిందూర్ పై ఇండియా కూటమి ఎంపీలు లోక్సభలో . పహల్గామ్ ఉగ్రదాడిలో అమాయకులు బలయ్యారు. కేంద్రం, సైన్యానికి అన్ని పక్షాలు అండగా నిలిచాయి. మన సైన్యం సైతం గొప్పగా పోరాడింది. దేశ భద్రతపై మేం కేంద్రానికి అండగా ఉంటాం. అయితే ఆపరేషన్ సిందూర్ ఆపరేషన్ మాత్రం కేవలం 22 నిమిషాల్లోనే ముగిసిందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్కు మోడీ ప్రభుత్వం పూర్తిగా లొంగిపోయింది. సైతం చేతులను మోడీ కట్టేశారు. సీజ్ ఫైర్ ప్రకటన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేయడమే ఇందుకు నిదర్శనం. దీనిపై ప్రధాని మోడీ తప్పకుండా సమాధానం చెప్పాలని విపక్షాలు పట్టుబట్టాయి.తాజాగా మోడీ స్పందించి సమాధానం ఇచ్చారు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. సిందరూ శపథం నెరవేర్చినందుకు భారత సైన్యం ధైర్య సాహసాలకు ఈ సమావేశాలు విజయోత్సవాలు. దేశమంతా విజయోత్సవాల గురించి మాట్లాడుతోంది. అనవసరంగా దీనిని రాజకీయం చేయొద్దు. సైన్యం పోరాటాన్ని అందరూ అభినందించాలి.. ప్రశంసించాలి. సైన్యాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేయొద్దు. ఆపరేషన్ సిందూర్ను కేవలం 22 నిమిషాల్లోనే పూర్తి చేశామని చెప్పడానికి గర్వపడుతున్నాం. వందల సంఖ్యలో ఉగ్రవాదుల్ని హతమార్చాం. ఉగ్ర స్థావరాల్ని నేలమట్టం చేశాం. పాక్ అణు హెచ్చరిక అబద్ధమని నిరూపించాం. మన సాంకేతిక ప్రతిభతో పాక్ గుండెలపై దాడి చేశాం. పాక్ ఎయిర్బేస్లకు తీవ్ర నష్టం కలిగించాం. పాకిస్తాన్ ఎయిర్బేస్లు ఇంకా ఐసీయూలోనే ఉన్నాయి అని ప్రధాని మోడీ లోక్సభ వేదికగా ప్రకటించారు."మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పహల్గాం దాడులు. ఈ దాడి తర్వాత ఉగ్రవాదులను మట్టిలో కలుపుతామని ప్రతినబూనాం. ద్రోహులకు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని చెప్పాం. ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాలని అఖిలపక్ష భేటీలోనూ చర్చించాం. పాక్ భూభాగంలోకి వెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్ ఎయిర్ బేస్లు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయి. అణుబాంబులు బెదిరింపులు చెల్లవని పాక్ను హెచ్చరించాం. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీ కారం తీర్చుకుంటామని చెప్పాం.. చేసి చూపించాం. పాక్లోకి చొచ్చుకెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్లోని ఉగ్రవాదుల హెడ్ క్వార్టర్లను కూల్చేశాం. కలుగులో దాక్కున్న ముష్కరులకు పొగపెట్టిమరీ మట్టిలో కలిపాం. పథకం ప్రకారం ఆపరేషన్ సిందూర్. భారత్ ప్రతీకార చర్యలను చూసి పాక్ బిత్తర పోయింది. ఆపరేషన్ సిందూర్ ముందు పాక్ తేలిపోయింది.ఆపరేషన్ సిందూర్ ముందుకు బ్లాక్ మెయిల్స్ పనిచేయవని చూపించాం' అని స్పష్టం చేశారు. 193 దేశాల్లో 190 దేశాలు ఆపరేషన్ సిందూర్ని సమర్థించాయి. పాక్కు కేవలం మూడు దేశాలే అండగా నిలిచాయి. ఆపరేషన్ సిందూర్ను కాంగ్రెస్ మాత్రమే తప్పుపడుతోంది. స్వార్థ రాజకీయాల కోసం సైనికుల పరాక్రమాలను తక్కువ చేస్తోంది" అని విమర్శించారు భారత రక్షణ దళాల శక్తి, సామర్థ్యాలపై పూర్తి విశ్వాసం ఉంది. భారత రక్షణ



దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. నేనెప్పుడు భారత ప్రజల పక్షమే. భారతీయుల భావనలతో నా స్వరం మిళితం చేసుకొని ముందుకెళ్తున్నా. ఆపరేషన్ సిందూర్ సమయంలో నాపై నమ్మకం ఉంచినందుకు దేశ ప్రజలకు రుణపడి ఉన్నా" అన్నారు. 56 ఇంచ్ల చెస్ట్ ప్రధాని ఎక్కడా అంటూ కాంగ్రెస్ నాపై విమర్శలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి విషయంలో కాంగ్రెస్ రాజకీయాలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత కాంగ్రెస్ నన్ను విమర్శించడమే పనిగా పెట్టుకుంది. ప్రపంచం మొత్తం కాంగ్రెస్ను కాదు.. దేశాన్ని సపోర్ట్ చేసింది. కాంగ్రెస్ హెడ్లైన్స్లో ఉండొచ్చు కానీ.. ప్రజల హృదయాల్లో నిలవలేదు. ఆపరేషన్ సిందూర్కు సంబంధించి హోంమంత్రి అమిత్ షా లోక్సభలో చేసిన ప్రసంగంపై ప్రధాని మోదీ స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ మహాదేవ్, ఆపరేషన్ సిందూర్ ఆపరేషన్లు కీలక పాత్ర పోషించాయని స్పష్టం చేశారు. వీటి గురించి హోంమంత్రి సుదీర్ఘ వివరణ ఇచ్చారని అన్నారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తన ప్రసంగంలో సవివరంగా చెప్పారంటూ ట్వీట్ చేశారు.



న్యూఢిల్లీ: పహల్గాంలో అమాయక టూరిస్ట్ లను అతి దారుణంగా కాల్చి చంపిన ఉగ్రవాదులు వీరు. ఈ ముగ్గుర్నీ తాజాగా భారత సైన్యం మట్టుబెట్టింది. ఈ ఏరివేతకు ఆపరేషన్ మహదేవ్ అనే పేరు పెట్టారు. శ్రీనగర్ సమీపంలోని లిడ్వాస్ ప్రాంతంలోని దాచిగాం నేషనల్ పార్క్ సమీపంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఆపరేషన్ మహదేవ్ మొదలైంది. మహదేవ్ రిడ్జ్ సమీపంలో జరిగిన ఘటన కావడంతో దీనికి ఆపరేషన్ మహదేవ్ అనే పేరు పెట్టారు. అయితే దీని గురించి సైన్యం అధికారికంగా ఎక్కడా ప్రకటన విడుదల చేయలేదు. పార్లమెంట్ సమావేశాల్లో హోం మంత్రి అమిత్ షా ఈ ఆపరేషన్ గురించి ప్రస్తావించడం విశేషం.

**ఆపరేషన్ సిందూర్పై చర్చ..** ఆపరేషన్ సిందూర్ పై పార్లమెంట్ లో వాడివేడిగా చర్చ జరుగుతోంది. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తుండగా..

## ముగ్గురు తీవ్రవాదులను చంపేశాం

●ఆపరేషన్ మహదేవ్ పేరుతో ఏరివేత ● పార్లమెంట్లో పహల్గమ్ దాడిపై చర్చలో ప్లాన్న హోంమంత్రి ● అనేక కీలక విషయాలు వెల్లడించిన అమిత్షా

ఆపరేషన్ సిందూర్ ని తమ ఘనతగా చాటి చెబుతున్నారు ఎన్డీఏ నేతలు. ఈ క్రమంలో సోమవారం ఆపరేషన్ మహదేవ్ జరగడం విశేషం. ఆపరేషన్ సిందూర్ లో పాకిస్తాన్ లోని తీవ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. పహల్గాం దాడులకు ప్రతీకారంగా భారత్ దాడులు చేసినా, పహల్గాం నరమేధానికి కారణమైన వారిని మట్టుబెట్టినట్టు ఆధారాలు లభ్యం కాలేదు. తాజాగా ఆపరేషన్ మహదేవ్ ద్వారా వారిని భారత సైన్యం హతమార్చింది. ఈ సందర్భంగా భారత సైన్యంతోపాటు, ఈ ఆపరేషన్ లో పాల్గొన్న జమ్మూ కాశ్మీర్ పోలీసులకు, సీఆర్పీఎఫ్ సిబ్బందికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందనలు తెలిపారు.

**ఆ ముగ్గురు..** భారత సైన్యం హతమార్చిన ముగ్గురిలో సులేమాన్ ఒకడు. సులేమాన్ అలియాస్ ఫైజల్ అలియాస్ హష్మీ మూసా.. లష్కర్ ఎ తోయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన ఎ కేటగిరీ కమాండర్. జిబ్రాన్, అఫ్గాన్ కూడా ఎ కేటగిరీ టెర్రరిస్ట్ లని పేర్కొన్నారు అమిత్ షా. ఈ ముగ్గురు బైసరన్ వ్యాలీలో భారత పౌరుల్ని చంపారు. అప్పట్నుంచి ఈ ముగ్గురు తప్పించుకు తిరుగుతున్నారు. తాజాగా ఈ నీచుల్ని భారత సైన్యం మట్టుబెట్టింది. ఆ ముగ్గురు దగ్గర లభించిన ఆయుధాలు, పహల్గాం దాడిలో వాడినట్టు పోలీసులు గుర్తించారు.

**ఎన్ఐఏ దర్యాప్తు..** మరోవైపు పహల్గాం మారణ హోమంపై ఎన్ ఐఏ దర్యాప్తు చేస్తోందని తెలిపారు హోం మంత్రి అమిత్ షా. పహల్గాంలో జరిగింది అమానుష ఘటన అని ఆయన అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారని, దాడి జరిగిన ప్రాంతానికి తాను వెంటనే వెళ్లానని గుర్తు చేశారు. బాధితులతో స్వయంగా మాట్లాడానన్నారు. ఇక ఆపరేషన్ మహదేవ్ ద్వారా బాధితులకు కాస్తయినా స్వాంతన లభిస్తుందని అన్నారు అమిత్ షా. పహల్గాం దాడి అనంతరం ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చినవారిని ఎన్ఐఏ ఇప్పటికే అదుపులోకి తీసుకుందని చెప్పారు. అదే సమయంలో ప్రతిపక్షాలపై కూడా అమిత్ షా తీవ్ర విమర్శలు చేశారు. ఉగ్రవాదులు పాకిస్తాన్ నుంచే వచ్చారా అంటూ కాంగ్రెస్ నేత చిదంబరం ప్రశ్నించడాన్ని ఆయన ఆక్షేపించారు. ఆ ముగ్గురు పాకిస్తాన్ నుంచే వచ్చారనడానికి తమ వద్ద ఆధారాలున్నాయని, పాక్ లో తయారైన పలు డాక్యుమెంట్లు, పాకిస్తాన్ లో తయారైన చాక్లెట్లు వారి దగ్గర లభించినట్టు చెప్పారు అమిత్షా.

## వినే ధైర్యం మీకు లేదా మోడీజీ

● అదే లేకుంటే మీరు ప్రధాని పదవికి అనర్హులు ● చర్చ జరుగుతుంటే సభకు ప్రధాని ఎందుకు రారు? ● భద్రతా లోపాల వల్లే పహల్గాం ఉగ్రగాడి ఘటన జరిగిందన్నది నిజం ● టెర్రర్ ఇన్ఫ్రా నడ్డివిరిగిందని కేంద్రం చెబుతున్నప్పుడు ఉగ్రదాడి ఎలా సాధ్యం ● పహల్గాం వరకు ఉగ్రవాదులు ఎలా వచ్చారు... ? పౌరులను ఎలా హతమార్చా రు? ● వరుస గటనలకు ఎవరు బాధ్యత వహిస్తారు ● పార్లమెంటులో కాంగ్రె స్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఆగ్రహం

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై ఉభయసభల్లో చర్చ జరుగుతుండగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభలో లేకపోవడాన్ని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే తప్పుపట్టారు. తామంతా అఖిల పక్ష సమావేశంలో పాల్గొంటే ఆయన బీహార్లో రాజకీయ ర్యాలీలో పాల్గొన్నారని అన్నారు. 'మీరు ఏదో సభలో ఇక్కడ ఉండాల్సింది. వినేందుకు మీకు ధైర్యం లేకపోతే మీరు ఆ పదవిలో ఉండటానికి అర్హులు కారు' అని ఖర్గే విమర్శించారు. ఆపరేషన్ సింధూర్, పహల్గాం ఉగ్రదాడిపై రాజ్యసభలో మంగళవారంనాడు ప్రారంభమైన ప్రత్యేక చర్చిలో ఖర్గే మాట్లాడారు.భద్రతా లోపాల కారణంగానే పహల్గాం ఉగ్రగాడి ఘటన జరిగిందని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ఖర్గే ప్రశ్నించారు. హోం మంత్రి అమిత్షా ఇందుకు బాధ్యత వహించాలన్నారు. దేశంలో టెర్రర్ ఇన్ఫ్రా నడ్డివిరిగిందని కేంద్రం చెబుతున్నప్పుడు పహల్గాం ఉగ్రదాడి ఎలా జరిగిందని నిలదీశారు. పహల్గాం ఉగ్రదాడిని నిలువరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఉగ్రదాడిలో



ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు తన సంతాపం తెలియజేస్తున్నానని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో జాతీయ భద్రత విషయంలో సాధించిన విజయాలను తక్కువ చేసి చూపిస్తూ బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ ఆయుధాల ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తే వాళ్లు అబద్ధాల ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. విపక్షాలు పాకిస్థాన్కు మద్దతిస్తున్నాయంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి అసత్యాలతో ప్రజలను ఎక్కువకాలం మభ్యపెట్టలేరని, తామెప్పుడూ పాకిస్థాన్కు మద్దతు ఇవ్వలేదని, ఇచ్చే ప్రసక్తే కూడా లేదని స్పష్టం చేశారు.



న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఈ దాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్కు ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, ఇందుకు తాము గర్విస్తున్నామని లోక్సభ కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు.

## ఆపరేషన్ సిందూర్కు విపక్షాల సంపూర్ణ సహకారం

● హహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అత్యంత కిరాతకం ● దాడిలో పిల్లలు, యువకులు, వృద్ధులు చనిపోయారు ● భార్య కళ్ల ముందే భర్తను కాల్చి చంపేశారు ● లోక్సభ కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆవేదన

ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడి ఘటనపై లోక్సభలో రెండోరోజైన మంగళవారంనాడు జరిగిన ప్రత్యేక చర్చలో రాహుల్ మాట్లాడారు.హహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపారని రాహుల్ అన్నారు. ఉగ్రదాడిలో పిల్లలు, యువకులు, వృద్ధులు చనిపోయారని, భార్య కళ్ల ముందే భర్తను కాల్చి చంపేశారని ఆవేదన వ్యక్తం చేసారు. విపక్షాలుగా దేశ భద్రత విషయంలో తాము ప్రభుత్వానికి అండగా నిలిచామని, ఆపరేషన్ సిందూర్కు ముక్తకంఠంతో మద్దతు తెలిపామని చెప్పారు. ' మీకూ, సాయుధ బలగాలకూ అండగా నిలుస్తామని ప్రభుత్వానికి మేము చెప్పాం. ఆపరేషన్ ప్రారంభం కావడానికి ముందు కూడా ఇదే మాట చెప్పాం.

మేమంతా ఈ విషయంలో గట్టిగా నిలబడ్డామని తెలియజేశాం' అని రాహుల్ అన్నారు.హల్గాం ఉగ్రదాడి ఘటన పాకిస్థాన్ పనేనని, పాక్ దుశ్చర్యను ప్రతి ఒక్కరూ ఖండించారని రాహుల్ అన్నారు.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ ఏకతాటిపై నిలిచారని అన్నారు. పహల్గాం దాటి బాధితులను తాము స్వయంగా కలిశామని చెప్పారు. త్రివిధ దళాలను సమర్థవంతంగా ఉపయోగించేందుకు రాజకీయ సంకల్పం ఉండాలని, 1971 యుద్ధంలో అప్పటి ప్రభుత్వం నిర్ణయాత్మకంగా వ్యవహరించిందని, అప్పటి జనరల్ మాణిక్షాకు ఇందిరాగాంధీ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని గుర్తు చేసారు.

యుద్ధం చేసే సంకల్పం లేదు:యుద్ధం చేసే రాజకీయ సంకల్పం ఈ ప్రభుత్వానికి లేదనే విషయం రక్షణ మంత్రి చెప్పిన విషయాలు తేటతెల్లం చేస్తున్నాయని రాహుల్ విమర్శించారు. 'మీరు దాడులు చేయొద్దని పాక్కు చెప్పడం దేనికి సంకేతం? పాక్కు భారత్ 30 నిమిషాల్లోనే లొంగిపోయింది. 20 నిమిషాల్లోనే అంతా అయిపోయింది. అరగంటలోనే కాల్పుల విరమణను ప్రతిపాదించారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు.

## జనాభా పెంచేందుకు చైనా కొత్త పథకం

ఒక్కో బిడ్డకు యేటారూ 43వేలు



కొన్నేళ్లుగా బాగా తగ్గిపోతున్న చైనా జనాభా జనాభాను పెంచడానికి డ్రాగన్ కంట్రీ కొత్త పథకానికి శ్రీకారం పిల్లల సంరక్షణ కోసం తల్లిదండ్రుల ఖాతాలలోకి ఒక్కో బిడ్డకు యేటా రూ. 43వేలు కొన్నేళ్లుగా బాగా తగ్గిపోతున్న దేశ జనాభాను పెంచడానికి డ్రాగన్ కంట్రీ చైనా కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. పిల్లల సంరక్షణ కోసం తల్లిదండ్రుల ఖాతాలలోకి ఒక్కో బిడ్డకు యేటా 3600 యువాన్ (సుమారు రూ.43వేలు) నగదు బదిలీ చేసేందుకు ప్రణాళికలు రచించింది. పిల్లలకు మూడేళ్ల వయసు వచ్చే వరకు ఈ పథకాన్ని వర్తింపచేయనున్నట్టు చైనా ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు చైనా మంత్రివర్గం పరిశీలిస్తుందని ప్రభుత్వ మీడియా సంస్థ సీసీటీవీ కథనం పేర్కొంది. పిల్లల పెంపకంలో భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్టు తెలిపింది.గతేడాది చైనాలో 90 లక్షల 54 వేల మంది జన్మించారు. ఈ సంఖ్య 2016లో జననాల్లో కేవలం సగం మాత్రమే. చైనా ప్రభుత్వం 30 ఏళ్ల పాటు ఒకరే సంతానం ఉండాలన్న విధానాన్ని అమలు చేసి 2016లో రద్దు చేసింది. చాలా మంది పెళ్లి చేసుకోవడం లేదని, పిల్లలను కనేందుకు కూడా ఆసక్తి చూపడం లేదని, పెరుగుతున్న ఆర్థిక భారమే ఇందుకు కారణమని చైనా ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలో జనాభా పెంచేందుకు ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా కొత్త పథకాన్ని తీసుకొచ్చే యోచనలో ఉంది.

## కాల్పులు విరమించడం తప్పే

● పాక్పై పైచేయి సాధించే మంచి అవకాశం జారవిడిచారు ● కేంద్రం నిర్లక్ష్యం వల్లే అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు ● ప్రజల భావోద్వేగాలను తమకు ప్రయోజనకారిగా సర్కారు మార్చుకుంటోంది ● లోక్సభలో సమాజెవాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్

న్యూఢిల్లీ: విజయవంతంగా మిలటరీ ఆపరేషన్ నిర్వహించి అకస్మాత్తుగా కాల్పుల విరమణ జరపడం వెనుక లాజిక్ ఏమిటని సమాజ్వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కేంద్రాన్ని నిలదీశారు. పాకిస్థాన్కు గట్టి సందేశం ఇచ్చే అవకాశాన్ని వదులుకున్నారని, వాళ్లకు ఒక గుణపాఠం చెప్పి ఉండాల్సిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై లోక్సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో అఖిలేష్ మాట్లాడారు.'ముందుగా ఇండియన్ ఆర్మీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ప్రపంచంలోనే మన ఆర్మీ ముందంజలో ఉంది. వారి ధైర్యసాహసాలకు అందరం గర్విస్తున్నాం. ఆర్మీ ఈ ఆపరేషన్ చేపట్టినప్పుడు పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలపై విరుచుకుపడింది. దీనితోపాటు పాకిస్థాన్ ఎయిర్బేస్లను ధ్వంసం చేసింది. ఛానెల్స్ చూస్తున్నప్పుడు కరాచీ మనది, లాహోర్ మనది, ఇప్పుడు పాక్ కూడా మనదే అనిపించింది. అలాంటి తరుణంలో ప్రభుత్వం ఎందుకు ఆపరేషన్ను వెనక్కి లాగిందనేది తెలుసుకోవాలనుకుంటున్నాం. కాల్పుల విరమణ ప్రకటనకు కారణం ఏమిటి? ప్రభుత్వమే ప్రకటన చేస్తుందని అంతా ఆశించాం. కానీ వాళ్లకున్న లోతైన మిత్రత్వం కారణంగా ప్రభుత్వం వాళ్ల మిత్రుడిని కాల్పుల విరమణ ప్రకటన చేయమని అడిగింది' అని పరోక్షంగా తానే యుద్ధాన్ని ఆపానంటూ డొనాల్డ్ ట్రంప్ ప్రకటించుకోవడాన్ని ప్రస్తావించారు.నిర్లక్ష్యం కారణంగానే అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పహల్గాం ఉగ్రదాడి నిరూపిస్తోందని అఖిలేష్ విమర్శించారు. దేశాన్ని పాలించేందుకు ప్రజల భావోద్వేగాలను తమకు ప్రయోజనకారిగా ప్రభుత్వం మార్చుకుంటోందని ఆరోపించారు. ఘటన జరుగుతున్నప్పుడు ఒక్కడు కూడా బాధితులను ఆదుకోవడానికి రాలేదని, 370వ అధికరణ రద్దు తర్వాత ఎలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని, పర్యాటకం పెరిగిందని ప్రభుత్వం చెబుతూ వచ్చిందని, ప్రభుత్వాన్ని నమ్మి అక్కడకు వెళ్లారని, అసలు అక్కడ జరిగిన భద్రతా లోపానికి కారణం ఎవరని ఆయన ప్రశ్నించారు.



**నిన్ననే ఎందుకు జరిగింది?**

'ఆపరేషన్ మహదేవ్' టైమింగ్ను కూడా అఖిలేష్ ప్రశ్నించారు. 'ఉగ్రవాదులు హతమైనందుకు మాకు సంతోషమే. కానీ దీనిని ప్రతిచోటా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నది ఎవరు? సపోర్ట్ అవసరమైనప్పుడు అన్ని రాజకీయ పార్టీలు మీతో కలిసివచ్చాయి. అదలా ఉంచితే, ఎన్కౌంటర్ నిన్ననే ఎందుకు జరిగింది? టెక్నాలజీ గురించి మీకు అంతగా తెలిసినప్పుడు పుల్వామాలో ఆర్డీఎక్స్ను తీసుకెళ్తున్న వాహనాన్ని ఇంతవరకూ ఎందుకు పట్టుకోలేదు? ఇవాల్టికీ బీజేపీ అనుకుంటే పుల్వామాకి ఏ మార్గం గుండా వాహనం వచ్చిందో తెలుసుకోగలదు' అని అఖిలేష్ అన్నారు.

## చైనా ఒక్క అంగుళం కూడా చొరబడలేదు

లోక్ సభలో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



న్యూఢిల్లీ : భారత భూభాగంలోకి చైనా ఒక్క అంగుళం కూడా చొరబడలేదని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. అరుణాచల్ ప్రదేశ్లో ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని చెప్పారు. 1962 నుంచి ఇదే పరిస్థితి అని మంగళవారం లోక్సభకు వెల్లడించారు. రికార్డులను సరిచేయడం ఎంతోముఖ్యమని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు."నా సొంతరాష్ట్రంలోకి చైనా ప్రవేశించి, ఆక్రమణలకు పాల్పడిందని ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ అన్నారు. దీనిపై స్పష్టత ఇవ్వడం ముఖ్యమని నేను భావించాను. అరుణాచల్ప్రదేశ్లో ప్రస్తుతం చైనా అధీనంలో ఉన్న ప్రాంతం 1962 యుద్ధానికి ముందు లేదా ఆ సమయంలో ఆక్రమించారు. ఆ తర్వాత అలాంటి పరిస్థితి తలెత్తలేదు" అని వెల్లడించారు. వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ) వెంబడి భారత్ భూభాగాన్ని చైనా ఆక్రమించిందని గతంలో పలు కథనాలు వెలువడ్డాయి. అరుణాచల్ప్రదేశ్ లోని పలు ప్రాంతాల పేర్లను మార్చడానికి డ్రాగన్ యత్నించింది. దానిని పలుమార్లు భారత్ తిరస్కరించింది కూడా."అరుణాచల్ప్రదేశ్ భారత్లో అంతర్భాగమని.. అది విడదీయరాని భాగమని.. పేర్లు మార్చినంత మాత్రాన ఈ వాస్తవాన్ని మార్చలేరు" అని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఇక గత ఏడాది ఈ ఆసియా దేశాల మధ్య గస్తీ దోస్తీ కుదిరింది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. గల్వాన్ ఘర్షణ తర్వాత దెబ్బతిన్న సంబంధాలు.. ఆ ఒప్పందం తర్వాత కాస్త మెరుగయ్యాయి.

## ఉక్రెయిన్ జైలుపై రష్యా వైమానిక దాడి..

17 మంది ఖైదీలు మృతి



మాస్కో: ఉక్రెయిన్పై రష్యా మరోసారి భారీ దాడులకు పాల్పడింది. జపోర్జియా ప్రాంతంలోని ఓ జైలుపై తాజాగా వైమాణిక దాడులు చేసింది. ఈ ఘటనలో 17 మంది ఖైదీలు మరణించగా.. 80 మందికి పైగా గాయపడ్డారు. రష్యా రెండు ఎస్కందర్–ఎం బాలిస్టిక్ క్షిపణులు, 37 షాహెద్– స్ట్రైక్ డ్రోన్లు, డెకాయ్ డ్రోన్లను ప్రయోగించిందని ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది. వీటిలో 32 షాహెద్ డ్రోన్లను నాశనం చేశామని పేర్కొంది. బిలెన్కివ్స్కా కరెక్షనల్ ఫెసిలిటీపై దాడితో జైలు డైనింగ్ హాల్ పూర్తిగా ధ్వంసం కాగా ఇతర భవనాలకు నష్టం కలిగిందని తెలిపింది. ఉక్రెయిన్ ఈ దాడిని తీవ్రంగా ఖండించింది. పౌర నిర్మాణాలపై దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం యుద్ధ నేరమని అభివర్ణించింది. కాగా, 10, 12 రోజుల్లో యుద్ధం ఆపాలని ట్రంప్ రష్యాకు వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రష్యా విరుచుకుపడటం గమనార్హం.

## 21 నెలలుగా ఇజ్రాయెల్- హమాస్ యుద్ధం..

60 వేలు దాటిన మరణాలు!



హమాస్ : భీకర దాడులు.. ఆకలి కేకలు.. వెరసి గాజాలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. గత 21 నెలలుగా సాగుతున్న ఇజ్రాయెల్– హమాస్ యుద్ధం లో స్థానికంగా మృతుల సంఖ్య 60 వేలు దాటింది. మరో 1.45 లక్షల మంది గాయపడ్డారని గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. మృతుల్లో దాదాపు సగం మంది మహిళలు, చిన్నారులేనని పేర్కొంది. గత 24 గంటల్లోనే 113 మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 637 మంది గాయపడ్డారని తెలిపింది. అయితే, మొత్తం మృతుల సంఖ్యలో సామాన్య పౌరులు, యుద్ధంలో పాల్గొన్న వారు ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు.'అత్యంత దారుణమైన కరవు'..

ఆహార సంక్షోభంతో కొంతకాలంగా గాజా పౌరుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఆకలి బాధతో జీవన్మరణ పోరాటం చేస్తున్నారు. స్థానికంగా అత్యంత దారుణమైన కరవు పరిస్థితి నెలకొందని, తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున మరణాలు సంభవించే అవకాశం ఉందని ఐరాస సహకారంతో రూపొందిన 'ఐపీసీ' నివేదిక అంచనా వేసింది. "మే– జూలై మధ్యకాలంలో తీవ్ర ఆకలిని ఎదుర్కొంటున్న కుటుంబాల సంఖ్య రెట్టింపు అయ్యింది. గాజా సిటీలో పోషకాహార లోపం రేటు మేలో 4.4 శాతంగా ఉండగా.. జులై నాటికి ఏకంగా 16.5 శాతానికి పెరిగింది. గర్భిణులు, బాలింతల్లో ఐదింట రెండొంతుల మంది జూన్లో తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడ్డారు" అని పేర్కొంది. అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతుండటంతో ఇజ్రాయెల్ ఇటీవల ఆంక్షలను కాస్త సడలించింది. అయినప్పటికీ.. పరిస్థితిలో పెద్దగా మార్పులేదని ఐరాస ప్రతినిధులు, పాలస్తీనీయన్లు తెలిపారు. గాజాలోకి ఎన్ని సహాయ ట్రక్కులు ప్రవేశించవచ్చునే దానిపై ఎటువంటి పరిమితి లేదని ఇజ్రాయెల్ చెబుతుండగా.. స్థానికంగా కరవు పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఈ చర్యలు సరిపోవని ఐరాస సంస్థలు, సహాయ బృందాలు చెబుతున్నాయి.

## 'ప్రళయ్' మిస్సైల్ పరీక్ష సక్సెస్..

డీఆర్డీఓ కీలక మైలురాయి



న్యూఢిల్లీ : రక్షణ రంగంలో భారత్ మరో భారీ విజయాన్ని సాధించింది. భారత రక్షణ రంగ పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిన స్వదేశీ 'ప్రళయ్' క్షిపణి పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ఈ నెల 28, 29 తేదీల్లో వరుసగా రెండు సార్లు క్షిపణి పరీక్షలు నిర్వహించారు. రెండు క్షిపణులు నిర్దేశించిన దిశలో ప్రయాణించి ఖచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించినట్టు డీఆర్డీఓ అధికారులు తెలిపారు. క్షిపణులు స్థిర మార్గాన్ని అనుసరించి టార్గెట్ రీచ్ అయ్యాయని వెల్లడించారు. దీంతో డీఆర్డీఓకు భారీ విజయం దక్కింది.కాగా, ప్రళయ్ అనేది స్వదేశీ బాలిస్టిక్ క్షిపణి. దీనిని భూమి నుంచి భూమికి ప్రయోగిస్తారు. 350 నుంచి 700 కిలోల బరువున్న వివిధ రకాల ఆయుధాలను మోసుకెళ్లే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ మిస్సైల్150 కిలోమీటర్ల నుంచి 500 కిలోమీటర్ల వరకు లక్ష్యాలను ఢీకొట్టగలదు. ఇది శత్రువుల కమాండ్ సెంటర్లు, వైమానిక, సైనిక స్థావరాలను టార్గెట్ చేయగలదు.



## రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల కొనుగోలుకు పోటెత్తిన ప్రజలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నగరంలోని బండ్లగూడ, పోచారం ప్రాంతాల్లోని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని ఫ్లాట్ల కొనుగోలుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారు. మంచి సదుపాయాలతో నిర్మించిన వీటిని వీటిని కొనుగోలు చేయడానికి ప్రజలు పెద్దఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. నాగోలు బండ్లగూడ ప్రాజెక్టులోని 159 ఫ్లాట్ల కొనుగోలునకు సంబంధించిన దరఖాస్తు చేసుకోడానికి మంగళవారం చివరి రోజు కావడంలో వందలాది మంది డిడిలతో క్యూలు కట్టారు. దరఖాస్తుదారులతో ఈ పరిసర ప్రాంతాల్లోని కిటకిటలాడాయి. బండ్లగూడ, పోచారంలలో ఫ్లాట్ల కోసం సుమారు 1900 మందికి పైగా అప్లై చేశారు. ఇందులో చివరి రోజైన మంగళవారం నాడే 600కు పైగా దరఖాస్తులు రావడం విశేషం. సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్లలో ఉన్న వారి నుంచి రాత్ర పొద్దు పోయేంత వరకు కూడా అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. గతంలో మాదిరిగా కాకుండా, లబ్ధిదారులు తమకు నచ్చిన ఫ్లాట్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చారు. ఆ ఫ్లాట్ కోసం ఒకరి కంటే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే లాటరీలో వచ్చిన వారికి కేటాయిస్తారు. ఈ కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన లాటరీని బుధవారం ఉదయం (30 జూలై) బండ్లగూడ ప్రాజెక్టు కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. పారదర్శకంగా నిర్వహిస్తున్న ప్రక్రియను యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. బండ్లగూడలో ఫ్లాట్ కోసం దరఖాస్తు చేసుకుని లాటరీ రాని వారు, పోచారం ప్రాజెక్టు లోని ఫ్లాట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి.గౌతం తెలిపారు. బండ్లగూడలో ప్రాజెక్టులో ఇఎండి చెల్లించినట్లు ఇచ్చిన రశీదును పోచారం ప్రాజెక్టులో సమర్పించి అక్కడి ఫ్లాట్ల కొనుగోలుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో తొర్రూర్, బహదూర్ పల్లి, కుర్మల్ గూడా ప్రాంతాల్లోని ఆగస్టు 4,5,6 తేదీల్లో జరిగే లో ఓపెన్ ప్లాట్ల విక్రయానికి సంబంధించిన వేలం పాట లో పాల్గొనడానికి , బండ్లగూడలో పొందిన రశీదుతోనే పాల్గొనవచ్చని ఆయన వివరించారు. పోచారం ప్రాజెక్టు దరఖాస్తునకు చివరి తేదీ 31 ఘట్ కేసర్ పోచారం ప్రాంతంలోని 601 ఫ్లాట్ల విక్రయానికి రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఈ నెల మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదల చేసింది.

# బీసీలకు వ్యతిరేక పార్టీ బిజెపి

- బీసీ రిజర్వేషన్లపై హస్తినకు ప్రభుత్వం తరపున పోరుబాట పట్టడం సరైన నిర్ణయం
- బీసీ సంఘాలు చేసిన సూచనతోనే సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మూడు రోజుల పాటు ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించడం మంచి పరిణామం
- రామచంద్రరావు, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు బీసీ రిజర్వేషన్లపై తల- తోక లేకుండా మాట్లాడుతున్నారు
- బీసీ రిజర్వేషన్లు పెంచడానికి బిజెపి పార్టీ అడ్డంకిగా మారింది
- బీసీ రిజర్వేషన్లపై బిజెపి నేతలు అవాకులు చేవాకులు మాట్లాడుతున్నారు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జరిగిన కుల గణన రాజ్యాంగబద్ధంగా జరగలేదని బిజెపి నేత రామచంద్రరావు మాట్లాడడం ఆయన మూర్ఖత్వానికి నిదర్శనం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం సచివాలయం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వం ప్లానింగ్ శాఖ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులతో చట్టబద్ధంగా జరిపిన కులగనను రాజ్యాంగ బద్దంగా జరగలేదని అనడం సిగ్గుమాలిన చర్య అన్నారు. బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుండా, ఆర్డినెన్స్ రాకుండా గవర్నర్ కార్యాలయంపై ఒత్తిడి తెచ్చి బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ముస్లిం డిక్లరేషన్ అనడం వారి అవివేకానికి నిదర్శనం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు బాధ్యతను తీసుకోవాల్సిన బండి సంజయ్ బీసీ రిజర్వేషన్లు ముస్లింల సాకు చూపించి బీసీ రిజర్వేషన్లపై వ్యతిరేకంగా మాట్లాడడం ఇది పచ్చిబిసి వ్యతిరేక చర్యగా భావిస్తున్నాం అని స్పష్టం చేశారు. బండి సంజయ్ బీసీ అయినందుకు రాష్ట్రంలోని బీసీలందరూ బాధపడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచలేని బిజెపి పార్లమెంట్ సభ్యులు రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యతను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విస్మరించి రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని ఆయన డిమాండ్ చేయడం వేసిన తప్పు దోవ పట్టించడమే అవుతుంది.

బీసీ రిజర్వేషన్లు ముస్లింలు ఉండాలా వద్దా అని సవరించే అధికారం కేంద్రానికి ఉన్నది పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించి బిజెపికి ఇష్టం లేకపోతే ముస్లిం రిజర్వేషన్లు అమలు చేయకుండా చేసే అధికారం కేంద్రానికి ఉన్న అనే విషయం బిజెపి నేతలకు తెలవదా అని ప్రశ్నించారు. వారం రోజుల్లో వేసే రిజర్వేషన్ల బిల్లు ఆమోదం తెలిపితేనే బిజెపికి తెలంగాణలో భవిష్యత్తు ఉంటుంది లేకుంటే బిజెపిని తెలంగాణలో బీసీలే రాజకీయంగా భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు కేంద్రం ఆమోదం తెలపకపోతే బిజెపి హటావో, బీసీ రిజర్వేషన్ కు బచావో పేరుతో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించకపోతే రేపు బీహార్, తమిళనాడు ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తాం. తెలంగాణలో జరిగే ఉప ఎన్నికలను బిజెపికి బీసీలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

డిల్లి తో పోరాటానికి సిద్దమైన రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రంలోని రొండున్నర కోట్ల మంది బిసీలు అండగ ఉంటరు.

ఈ మీడియా సమావేశంలో కుల్కచర్ల శ్రీనివాసు ముదిరాజ్ కార్యనిర్వాహక అధ్యక్షులు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, భూదాని సదానందం, రావులకోల్ నరేష్ ప్రజాపతి,గూడూరు భాస్కర్ మేరు, ఇంద్రం రజక, బండి గారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్

**సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలను ఖండించలేదేమి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. సీఎం రమేష్ ఇంటికి వెళ్లిన విషయంపై కేటీఆర్ ఎందుకు క్లారిటీ ఇవ్వట్లేదు..? సీఎం రమేష్ ఇంటికి వెళ్ళలేదు, బిజేపితో కుమ్మక్కు కాలేదు అని ఎందుకు క్లారిటీ ఇవ్వడం లేదు.. అసెంబ్లీ ఎన్నికల్లో మీ పార్టీకి, మా పార్టీకి ఒక శాతం ఓట్ల తేడా మాత్రమే అని కేటీఆర్ అన్నారు.. మరి లోక్ సభ ఎన్నికల్లో మీరు మీ పార్టీ బీజేపికి ఓట్లు వేయించింది నిజమా..?కాదా..? ఈ ప్రశ్నలకు కేటీఆర్ గుండెపై చేయి వేసుకుని సమాధానం చెప్పాలి.. కేటీఆర్ అబద్ధాలు మాట్లాడుతారనేది ఎంపీ రమేష్ మాటల్లో చూశాం.. ఎన్ని అబద్ధాలు చెప్పినా.. కొద్దీ రోజుల్లో నిజం తెలుస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు. కాగా..ఇటీవల బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ మాజీ మంత్రి కేటీఆర్ పై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కవిత అరెస్ట్ తర్వాత నువ్వే నా ఇంటికి వచ్చావు. బీజేపీలో బీఆర్ఎస్ను విలీనం చేస్తానని అప్పుడే చెప్పావు. కవితను విడుదల చేస్తే బీఆర్ఎస్ను బీజేపీలో విలీనం చేస్తానని నువ్వు చెప్పిన విషయం మరిచిపోయావా? అని ప్రశ్నించారు. అలాగే, నా వల్లే నువ్వు ఎన్నికల్లో గెలిచావు. కేవలం 300 ఓట్ల మెజారిటీతో గెలిచిన విషయం నీకు తెలుసు. నీ గురించి చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయి, కానీ నా సంస్కారం అడ్డువస్తోంది అని సీఎం రమేష్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ రియాక్ట్ కాలేదు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నంగునూరు మండలంలోని శ్రేష్ట ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సిద్దిపేట్ జిల్లాలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులతో పంచుకొని పరిష్కారం పొందవచ్చని, ప్రజలతో అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజాపాలనలో పారదర్శకత పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. సిద్దిపేట్ జిల్లాలో రూ.26 కోట్ల వడ్డీ లేని రుణాలు పేదలకు అందించామని, పేదలకు కడుపు నిండా తినేందుకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పంట సాగుచేసే రైతులకు ప్రతి క్వింటాల్కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు వివరించారు. సన్న బియ్యం పంపిణీ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.9,000 కోట్లు కేటాయించిందని డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. ఈ నిధుల కేటాయింపు ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపిలో చేరేందుకు సిద్ధం

**పార్టీ పెద్దలతో భేటీ తర్వాత క్లారిటీ ఇస్తా: రాజా సింగ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గోషా మహల్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికపై స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ప్రచారం చేయాలని బీజేపీ అభ్యర్థి కోరితే తాను ప్రచారం చేస్తానని స్పష్టం చేశారు. గోషా మహల్ అసెంబ్లీ స్థానానికి ఎట్టి పరిస్థితుల్లో ఉప ఎన్నిక రాదని స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుందంటూ కొంత మంది సోషల్ మీడియా వేదికగా లేని పోని గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. ఒకటి రెండు రోజుల్లో ఢిల్లీ పెద్దలు తనను పిలుస్తారన్నారు. తన బాధలు వారికి చెప్పిన తర్వాత తాను బీజేపీలో తిరిగి చేరే అంశంపై క్లారిటీ ఇస్తానని చెప్పారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీజేపీ అభ్యర్థి వ్యక్తిగతంగా పిలిస్తే.. వెళ్లి ప్రచారం చేస్తానని తెలిపారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం తనను గుర్తించకపోయినా.. తనను గుర్తించే వాళ్లు చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పుకొచ్చారు. వారంతా బయటకు వచ్చి మాట్లాడటానికి భయపడుతున్నారన్నారు. తాను వెళ్లి ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేస్తే అక్కడ బీజేపీ ఓటు బ్యాంక్ చాలా బాగా పెరిగిందని వివరించారు. తనపై ఎవరు ఎన్ని కుట్రలు చేసారో అన్ని తనకు తెలుసునని చెప్పారు. కేంద్ర మంత్రులు తనతో టచ్లోనే ఉన్నారని చెప్పారు రాజాసింగ్. తాను శివసేన, టీడీపీ, జనసేనలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. ఈ వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఇవన్నీ బీజేపీకి మిత్రపక్ష పార్టీలేనని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ కొత్త అధ్యక్షుడు రామచందర్ రావు బాగానే పని చేస్తున్నారంటూ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయన నేతృత్వంలో తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి ఇటీవల ఎన్నిక జరిగింది. ఈ పదవికి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు ఢిల్లీలోని పార్టీ అగ్రనాయకత్వం ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. అయితే అదే సమయంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సైతం ఈ పదవికి నామినేషన్ దాఖలు చేసేందుకు అనుచరగణంతో కలిసి పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లారు. అయితే ఆయన్ని పార్టీ కార్యాలయం లోపలికి వెళ్లకుండా సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపం చెందారు. అనంతరం అక్కడే బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి, నాయకులకు ఒక దణ్ణం అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజీనామా లేఖను పార్టీ అగ్రనాయకులకు పంపారు. వారు వెంటనే దానిని ఆమోదించారు. దీంతో గోషామహల్ ఎమ్మెల్యే మరో పార్టీలో చేరతారంటూ ఓ ప్రచారం అయితే ఊపందుకుంది. ఇది సోషల్ మీడియాలో తీవ్రంగా వైరల్ అయింది. గోషా మహల్ అసెంబ్లీ స్థానాలకు ఒకే సారి ఉప ఎన్నిక వస్తుందంటూ ఓ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు బీజేపీని విడిచి పెట్టవద్దంటూ ఢిల్లీలోని కొంత మంది ఆ పార్టీ నేతలు.. రాజాసింగ్కు సూచించినట్లు తెలుస్తోంది. అందులోభాగంగా వారు పార్టీ అగ్రనాయకత్వంతో మధ్యవర్తిత్వం నెరువుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో ఎమ్మెల్యే రాజా సింగ్కు ఢిల్లీలోని బీజేపీ పెద్దల నుంచి పిలువు వస్తుందని.. వారితో భేటీ తర్వాత మళ్లీ బీజేపీలో చేరే అంశంపై క్లారిటీ ఇస్తారనే ఓ చర్చ అయితే గోషామహల్లో సాగుతోంది. అదీకాక.. గత కొంత కాలంగా బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య కోల్డ్ వార్ నడుస్తున్నట్లు ఒక ప్రచారం అయితే సాగుతోంది.

## ధాన్యం కొనుగోలు టెండర్లలో అవకతవకలు

**మాజీ మంత్రి గంగుల కమలాకర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ధాన్యం కొనుగోలు టెండర్లలో మొదటి నుంచి అవకతవకలు జరిగాయని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ప్రభుత్వ ఖజానాల్లోకి రావాల్సిన డబ్బులు ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ స్కాంపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని తెలిపారు. అదే బీఆర్ఎస్ కార్యకర్తలపై చిన్న ఫిర్యాదు చేస్తేనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. పౌరసరఫరాల శాఖలో కుంభకోణంపై ఈడీకి ఫిర్యాదు చేసిన అనంతరం హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ నాయకులు గంగుల కమలాకర్, పెద్దిరెడ్డి సుదర్శన్ మీడియాతో మాట్లాడారు. ఈ కుంభకోణంపై ఏసీబీ ఎందుకు స్పందించడం లేదని గంగుల కమలాకర్ ప్రశ్నించారు. దర్యాప్తు సంస్థల మీద తమకు నమ్మకం ఉందని ఆయన తెలిపారు. అందుకే రాష్ట్రంతో పాటు కేంద్రంలో ఎన్ని దర్యాప్తు సంస్థలు ఉన్నాయో.. వాటన్నింటికీ ఈ కుంభకోణంపై ఫిర్యాదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ స్కామ్పై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇప్పటికైనా నోరు తెరవాలని డిమాండ్ చేశారు.

## సివిల్ సప్లై స్కాంలో రేవంత్,ఉత్తమ్

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ సివిల్ సప్లైస్ స్కాంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని మాజీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఈ కుంభకోణంలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డినే ప్రధాన పాత్రధారులు అని అన్నారు. పౌరసరఫరాల శాఖలో కుంభకోణంపై ఈడీకి ఫిర్యాదు చేసిన అనంతరం హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ నాయకులు గంగుల కమలాకర్, పెద్దిరెడ్డి సుదర్శన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి సుదర్శన్ మాట్లాడుతూ.. పద్దెనిమిది నెలల క్రితం జరిగిన ధాన్యం కొనుగోలు టెండర్ల కుంభకోణంపై ఇప్పటికే 8సార్లు ప్రెస్మీట్ పెట్టినప్పటికీ కాంగ్రెస్ నుంచి గానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి గానీ స్పందన లేదని తెలిపారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తమ నేతలు కేటీఆర్, హరీశ్రావు లేవనెత్తినప్పటికీ స్పందన రాలేదన్నారు. దీనిపై హైకోర్టును కూడా ఆశ్రయించామని పేర్కొన్నారు. రైస్ మిల్లర్ల నుంచి బిడ్డర్లు ధాన్యం టన్నుకు రూ.2230 అదనంగా వసూలు చేసి కాంగ్రెస్ పెద్దలకు పంపించారని పెద్దిరెడ్డి ఆరోపించారు. అక్రమంగా డబ్బులు చేరిన 187 ఖాతాల వివరాలను సేకరించామని తెలిపారు. ఇందులో మనీలాండరింగ్ జరిగిందని పేర్కొన్నారు. తాము సేకరించిన ఆధారాలతో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్కు ఫిర్యాదు చేశామని చెప్పారు. ఈడీతో పాటు సీబీఐ, డైరెక్టరేట్ ఆఫ్ ఇంటెలిజెన్స్కు కూడా ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. మొత్తం 700 పేజీలకు పైగా బుక్లెట్ తయారుచేసి దర్యాప్తు సంస్థలకు పంపిస్తున్నామని చెప్పారు. ఈ కుంభకోణంలో తప్పకుండా దోషులకు శిక్ష పడుతుందని .. ఎవ్వరూ తప్పించుకోలేరని ఆశాభావం వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖలో జరిగిన ఈ కుంభకోణంపై బీజేపీ స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ దొంగల ముఠాగా వ్యవహరిస్తుందని.. దండుపాళ్యం బ్యాచ్లా దోచుకుంటుందని ఆరోపించారు. ఈ దోపిడీని బయటపెట్టామని అన్నారు. రూ.423 కోట్లు వివిధ బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ అయ్యాయని చెప్పారు. ఎన్నిసార్లు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు అడిగినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడమే ఈ కుంభకోణం జరిగిందని అనడానికి రుజువని అన్నారు. ఈ అవినీతి ఇంకా కొనసాగుతూనే ఉందని తెలిపారు.

# బీసీ ఉద్యమంలో పెద్దన్న పాత్ర

## బిసి ఇంటలెక్చువల్ ఫోరం

- రాజ్యాధికార ఉద్యమానికి కీలక భూమిక
- ఉద్యమంలో చారిత్రాత్మక ఘట్టం
- ఇస్సా, ఇజ్జత్, హుకుమత్ ఉద్యమనినాదంగా ముందుకు
- కుల గణన లోపాలను ఎత్తి చూపిన బీసీఐఎఫ్
- బీసీ ఉద్యమ సంస్థలను ఏకం చేస్తూ ముందుకు
- తొమ్మిదో షెడ్యూల్ పై ఎత్తి చూపిన బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజాస్వామ్య భారతదేశంలో ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ప్రజలకు హామీలు ఇచ్చి గెలిచిన అనంతరం నెరవేర్చే ప్రయత్నం చేస్తుంటాయి. కొన్ని సందర్భాల్లో ఇచ్చిన హామీలను పక్కకు పెట్టి ప్రజలను వంచనకు గురి చేస్తుంటాయి .ఈ సందర్భంలో ప్రజల నుంచి ఒత్తిడి ఉంటేనే ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటాయి రాజకీయ పార్టీలు.తెలంగాణ రాష్ట్రంలో 2023 నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎంబీసీ మంత్రిత్వ శాఖ, బీసీ సబ్ ప్లాన్ వంటి హామీలతో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు పలు హామీలు ఇచ్చింది. 2023 నవంబర్ లో జరిగిన ఎన్నికల్లో గెలిచి గద్దనెక్కిన కాంగ్రెస్ పార్టీ బీసీల హామీల అమలు చేయడంలో డోలాయ మానంలో ఊగిసలాడుతోంది. ఈ సందర్భంలో ఆవిర్భవించింది బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం. బీసీల కోసం మేధో మదనం, మార్గదర్శనం, భావజాల వ్యాప్తి చేయాలన్న ఉద్దేశంతో ఆవిర్భవించింది ఈ బీసీఐఎఫ్. జూలై 30న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు నేతృత్వంలో బిసి ఇంటెలెక్చువల్స్ ఫోరం ఆవిర్భావించింది. దీని ఆవిర్భావం వెనుక ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న క్రియాశీలకంగా వ్యవహరించగా, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు నాయకత్వంలో ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ తిరుమలి, డాక్టర్ అవ్వారు వేణు కుమార్, చామకూర రాజు, కె వి గౌడ్, చెన్న శ్రీకాంత్, పర్వతం వెంకటేశ్వర్లు, సంగెం సూర్య రావు, వంటి పలువురి కృషి దాగి ఉంది. బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం ఆవిర్భావమే తెలంగాణలో బీసీ ఉద్యమాన్నీ ఎన్నో మలువులు తిప్పింది. 30 జూలై 2024 న కుల గణన, రిజర్వేషన్ల పెంపు అనే అంశంపై తాజ్ కృష్ణ హోటల్ లో పెద్ద ఎత్తున సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్రంలోని అన్ని రంగాలలోని బిసి మేధావులు, సంఘాల నేతలు బీసీలోని వివిధ కుల సంఘాల నేతలు స్వచ్ఛందంగా హాజరయ్యారు. బిసి ప్రజా ప్రతినిధులు బండా ప్రకాష్, వి హనుమంతరావు, మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వంటి ఉద్దండోలు ఎందరో హాజరయ్యారు.రాష్ట్రంలో కులగణన చేపట్టాలని, కామారెడ్డి డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని రాష్ట్రంలో బీసీ సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడంలో కీలక మార్గదర్శనం చేసింది బీసీఐఎఫ్. అప్పటివరకు ఓటర్ లిస్టు ఆధారంగా పంచాయత్ ఎన్నికలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వము కసరత్తు చేయగా, బిసి ఉద్యమం ఒత్తిడికి రాష్ట్రవ్యాప్తంగా తేది నవంబర్ 7 నుంచి 30 వరకు ప్రత్యేకంగా కులగలను సర్వే చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణలో తేలిన సర్వే వివరాలు ఫిబ్రవరి 2 వ తేదీన అసెంబ్లీలో తేదీన ప్రకటించారు. మరుసటి రోజు 3 తేదీన కుల సర్వేలో ఉన్న లోపాలు ఎత్తిచూపటమే కాకుండా బీసీలను తక్కువగా సంఖ్య చేసి చూపించారని కొన్ని ప్రాంతాల్లో ఎన్నిమరేటర్లు అసలు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తి వివరాలు సేకరించలేరని నగరాలు పట్టణాలలో లెక్కలు సరిగా సేకరించలేదని ఆధారాలతో సహా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టీ చిరంజీవులు, బీసీ సంఘాలు నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులతో కలిసి ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వానికి, ప్రజలకు వివరించారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చి మరోసారి పది రోజులపాటు కులగణన సర్వేను చేయించింది. తర్వాత బీసీల సంఖ్య 0. 3 %శాతం పెరిగారు. కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తం గా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 11, 2024నాడు ఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్లో జాతీయ సదస్సు, అదేవిధంగా 12 వ తేదీన జంతర్ మంతర్ దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు మరియు సదస్సుకు ఢిల్లీలోని వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ఇతర రాష్ట్రాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులతో పాటుగా శాసనమండలి ప్రతిపక్ష నేత ఎంఎల్సీ మధుసూదనాచారి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే వుట్ల మధు, చెరుకు సుధాకర్, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి రాజకీయ నాయకులు, ప్రతినిధులు హాజరయ్యారు. ఒకవైపు కుల గణన కోసం పోరాటం చేస్తూనే నిరుద్యోగుల సమస్యలపై జీవో 29 రద్దు చేయాలని కోరుతూ 30కి పైగా బీసీ సంఘాలను ఏకతాటి పైకి తీసుకువచ్చి గవర్నర్ కు వినతిపత్రం సమర్పించారు. ఎం ఎస్ ఎం ఈ పాలసీ లో బీసీలకు భాగస్వామ్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఇంటలెక్చువల్స్ ఫోరం వినతిపత్రం సమర్పించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఒక అడ్వైసరీ కమిటీ వేయటం జరిగింది. అనంతరం రాష్ట్రంలో 42% బీసీలకు విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పనకై పోరాటం కొనసాగిస్తూ జిల్లాల వారిగా సదస్సులు నిర్వహించడం జరిగింది. అందుకు స్పందనగా రాష్ట్ర ప్రభుత్వం 2025 మార్చ్ 21 న బీసీలకు విద్య, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లపై అసెంబ్లీలో రెండు బిల్లు ప్రవేశపెట్టి పాస్ చేసి గవర్నర్ ఆమోదముతో కేంద్ర ప్రభుత్వం వద్దకు పంపింది. ఈ 42% రిజర్వేషన్ల అమలుపై రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు, వివిధ బీసీ సంఘాలు, కొంత మంది బీసీ మేధావులు విభిన్న స్వరాలు వినిపించారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగపరమైన, న్యాయ పరమైన చిక్కులు లేకుండా, ఏ విధమైన అడ్డంకులు ఉండకుండా అమలు కావాలంటే తొమ్మిదవ షెడ్యూల్ మాత్రమే రక్షణ కల్పిస్తుందని పూర్తి వివరాలు, అంశాలతో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏప్రిల్ 5 వ తేదీన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రముఖ రాజ్యాంగ నిపుణులు సుప్రీం కోర్ట్ న్యాయవాది ద్రవిడ మున్నేటిర కజగం రాజ్యసభ సభ్యులు విల్సన్, జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య, బీసీఐఎఫ్ చైర్మన్ టి .చిరంజీవులు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి పూర్ణచందర్ రావు, బీసీ కుల సంఘాల సమన్వయ వేసిక అధ్యక్షులు బాలగొని బాలరాజ్ గౌడ్ ఈ అవగాహన సదస్సులో పూర్తి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా రాజ్యాంగంలోని 9వ షెడ్యూలు ప్రత్యేకతలు, సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు, బీహార్ మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాల అనుభవాలు అన్ని ఆధారాలతో సహా వివరించారు. దీంతో ఒకరిద్దరు మినహాయించి మిగతా బీసీ మేధావులు, సంఘాల నేతలు రాజకీయ పార్టీల నేతలు 9 వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ బలంగా వినిపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం వద్ద 42% రిజర్వేషన్ అంశం పెండింగులో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చింది .ఈ ఆర్డినెన్స్ అమలు వలన నష్టం జరిగే అవకాశం ఉందని కోర్టులో నిలబడదన్న వాదనను బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ప్రకటన విడుదల చేసి తమ వైఖరి స్పష్టం చేసింది. దీంతో మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వము చేసిన చట్టాలను ఆమోదించి 9వ షెడ్యూల్లో పెట్టే ప్రయత్నాలు ప్రారంభించింది. అందుకు గాను ఆగస్ట్ 5,6,7, వ తేదీలలో ఢిల్లీ కి వెళ్లి ప్రధాన మంత్రిని, రాష్ట్రపతిని కలిసి వినతి పత్రం ఇవ్వాలని, అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేయాలని నిర్ణయించడం జరిగింది. రిజర్వేషన్లపై పూర్తిగా అవగాహన కల్పించే సదస్సులు జిల్లా స్థాయిలో నిర్వహించాలనే ఉద్దేశంతో నల్గొండ, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, మహబూబ్ నగర్ లో సదస్సులు నిర్వహించడం జరిగింది. బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ల కు సరిగా నిధులు కేటాయించడం లేదనే ఉద్దేశంతో బడ్జెట్ పై మార్చి 20 25న హరిత ప్లాజా హోటల్లో ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి బీసీలకుబడ్జెట్ లో జరుగుతున్న అన్యాయాలు వివరించడం జరిగింది. బిసి ఉద్యమానికి ఒక ఆయుధంగా ఇస్సా, ఇజ్జత్, హుకుమత్ అనే నినాదాలతో సిద్ధాంత భూమిక ను రూపొందించారు. గత 77 సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా జరుగుతున్న అన్యాయంల పై వివిధ రంగాల్లో జరుగుతున్న అణచివేత వివక్షలపై పూర్తిస్థాయి అధ్యయనం చేస్తూ ఎప్పటికప్పుడు వ్యాసాల రూపంలో పత్రికలకు అందిస్తున్నారు. బడ్జెట్ లో కేటాయింపులు, ఉపాధి రంగంలో పాలకవర్గాలు చూపిస్తున్న వివక్షత లెక్కలతో సహా తెల్చి నిత్యం వాటిపై విశ్లేషణలు అందిస్తున్నారు. అంతేకాకుండా సామాజిక న్యాయమే బీసీ వాదము బీసీ నాదము పేరిట ఇప్పటికే రెండు పుస్తకాలు ప్రచురించడం జరిగింది. అతి త్వరలో మూడవ పుస్తకం కూడా రానుంది. దీంతోపాటు అత్యంత ముఖ్యమైన సిద్ధాంత గ్రంథం కూడా ప్రచురించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ వేదికలకు ముఖ్యఅతిథిగా హాజరై బీసీలకు జరుగుతున్న అణచివేత, అన్యాయాలపై చైర్మన్ టి చిరంజీవులు చైతన్య ప్రసంగాలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాతీయ స్థాయి సమావేశంలో ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సులు కూడా ముఖ్య అతిథిగా పాల్గొని కులగన న ఆవశ్యకతపై కీలక ప్రసంగం చేశారు.పల్లెలకు విస్తరిస్తూ.. సంస్థాగతంగా బలోపేతం బిసి ఉద్యమాన్ని పల్లెలకు విస్తరించేందుకు రాజ్యాధికారం పై యావత్ బీసీ సమాజాన్ని చైతన్యం చేసేందుకు కమిటీలు వేస్తున్నారు. రాజకీయ, సామాజిక, సాంస్కృతిక చైతన్యం అందించేందుకు గాను ఇప్పటికే నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కమిటీలు వేసి మిగతా జిల్లాలను పూర్తి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. బిసి ఉద్యమ నిర్మాణానికి బలమైన బావజాలవునాదులు వేసి రాజ్యాధికారం బాటలు నిర్మించేందుకు నిరంతరం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుంది.బి సి ఐ ఎఫ్ నిరంతరం బీసీ సంఘాలను కలువుకొని ముందుకు వెళ్లాలని ప్రయత్నం చేస్తూ ఉంది. అందుకుగాను కలిసి వచ్చే సంఘాలతో ఎప్పుడు కలిసి ప్రయాణం చేస్తూనే ఉంది. భవిష్యత్తులో కూడా చేస్తూనే ఉంటుంది. బీసీ సంఘాలు అన్ని కలిసి ఉమ్మడిగా పోరాటం చేస్తేనే రాజ్యాధికారం సాధ్యమైతుందననే విషయాన్ని పూర్తిగా విశ్వసిస్తుంది. అందుకు గాను తన వంతు క్రియాశీల పాత్ర పోషిస్తూ, ప్రయత్నం కూడా చేస్తూ ఉంది. రాబోయే కాలంలో బీసీ సంఘాల నుంచి రాజకీయ పార్టీలు రావాలి, అవన్నీ ఎన్నికలలో కలిసి పోటీ చేయాలని బిసిఐఫ్ విశ్వసిస్తుంది.

> బిసిల వాటా ఉద్యమానికి బాటలు వేస్తూ...! బీసీ ఆత్మగౌరవ పథకాన్ని రెపరెపలాడిస్తూ...! రాజ్యాధికార భావజాల వునాదులు నిర్మిస్తూ...! ఏడాదిలోనే బీసీ ఉద్యమా స్వరూపాన్ని మార్చి, రాజ్యాధికారం దిశాగా నిర్దేశం చేస్తూ గుణాత్మక మార్పులకు మార్గదర్శకముగా నిలిచింది... బీసీఐఎఫ్. సంక్లిష్ట సమయంలో సరైన దారి చూపుతూ సరైన సమయంలో సరైన నాయకత్వం వహిస్తూ..! భవిష్యత్తులో బిసి భావజాల వ్యాప్తికై నిరంతరం అధ్యయనం చేస్తూ, సిద్ధాంత భూమిక అందజేస్తూ, విద్యార్థులను, యువతను కదిలిస్తూ, మేధావులను కలుపుకుపోతూ, సంఘాలకు, సమాజానికి మార్గదర్శకం చేస్తూ, పల్లెలు, పట్టణాలు, నగరాల్లో చైతన్య కాగడాలు వెలిగిస్తూ... రేపటి బీసీ రాజ్యాధికారం కోసం నేడు బలమైన వునాదులు వేస్తుంది బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం.

## మా ఆసుపత్రి పేరిట నకిలీ ఈవెంట్

- దానికి నా అనుమతి లేదు.. ఎవరూ మోసపోవద్దు
- ఆస్పత్రి చైర్మన్, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి పేరిట మోసపూరిత ప్రకటనలు, కార్యక్రమాలను నమ్మి మోసపోవద్దని ఆస్పత్రి చైర్మన్, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆయన పోస్ట్ చేశారు. ప్రజలకు హెచ్చరిక!. బంగారు బాలయ్య-బసవతారకం ఈవెంట్ పేరిట అశ్విన్ అట్లూరి అనే వ్యక్తి నా పేరు, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి పేరును అనుమతిలేకుండా ఉపయోగిస్తూ విరాళాల సేకరణ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఈ ఈవెంట్కు నా అనుమతి లేదు. ఆస్పత్రి ట్రస్ట్ బోర్డు తరపున ఎటువంటి అధికారిక ఆమోదం లేదు. దయచేసి ఈ రకమైన అనధికారిక, తప్పుదారి పట్టించే కార్యక్రమాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

బసవతారకం ఆస్పత్రి తరపున జరిగే అన్ని అధికారిక కార్యక్రమాలు, విరాళాల అభ్యర్థనలు కేవలం ధ్రువీకరించిన, పారదర్శక మాధ్యమాల ద్వారానే నిర్వహిస్తాం. మోసపూరిత ప్రకటనలు, కార్యక్రమాలను నమ్మి మోసపోవద్దు అని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా అని బాలకృష్ణ పేర్కొన్నారు.

# ప్రపంచ చదరంగ మహారాణి

# దివ్య దేశ్ ముఖ్



## తెలుగు తేజం కోనేరు హంపీ పై ఎత్తుకు పైఎత్తులు

## తన కొత్త తరహా ఆటతో గెలుపొందిన వైనం

ప్రపంచ మహిళల చెస్ చాంపియన్ గా దివ్య దేశ్ ముఖ్ విజయం సాధించారు. టైబ్రేక్ కు దారి తీసిన ఫైనల్లో దివ్య .. కోనేరు హంపీని ఓడించారు. దివ్య దేశ్ ముఖ్ వయసు 19 ఏళ్లు మాత్రమే. చిన్న వయసులోనే ప్రపంచ కప్ టైటిల్ సాధించి రికార్డు సృష్టించారు. ఫైన్లో హంపి తీవ్రంగా పోరాడింది, కానీ దివ్య దేశ్ముఖ్ తన కొత్త తరహా ఆటతో హంపీని ఓడించింది . ఫైనల్లో గెలవడం ద్వారా దివ్య గ్రాండ్మాస్టర్ టైటిల్ను డైరెక్ట్ గా సాధించేసినట్లయింది. ఫైనల్స్లో వీరిద్దరి మధ్య జరిగిన తొలి ర్యాపిడ్ టై బ్రేకర్ డ్రాగా ముగియగా.. రెండో గేమ్లో మొత్తం 75 ఎత్తుల్లో దివ్య విజయం సాధించారు. చివరి టైబ్రేకర్లో దివ్యతెల్లపావులతో బరిలోకి దిగారు. 2025 ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్స్కు చేరిన తొలి క్రీడాకారిణిగా ఆమె నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే టోర్నీలో విజేతగా ఆవిర్భవించిన తొలి క్రీడాకారిణి కూడా ఆమే. ఫైనల్స్లో దివ్య 1.5 పాయింట్లు. కోనేరు హంపి 0.5 సాధించారు.



19 ఏళ్ల యువ సంచలనం దివ్య దేశ్ముఖ్ ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. సోమవారం జరిగిన ఫైనల్లో ఆమె దిగ్గజ క్రీడాకారిణి కోనేరు హంపిపై టై బ్రేకర్లో అద్భుత విజయం సాధించి, భారతదేశానికి చెందిన 88వ గ్రాండ్ మాస్టర్గా అవతరించింది. ప్రపంచకప్పు గెలుచుకున్న అతి పిన్న వయస్కురాలైన మహిళా క్రీడాకారిణిగా ఆమె నిలిచింది. దివ్య దేశ్ముఖ్, కోనేరు హంపి మధ్య ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్కంఠగా సాగింది. టై బ్రేకర్లో మొదటి ర్యాపిడ్ గేమ్ డ్రాగా ముగియగా, రెండవ గేమ్లో దివ్య గెలిపొందింది. మొత్తం 75 ఎత్తులలో జరిగిన ఈ గేమ్లో కోనేరు హంపి సమయం ఒత్తిడికి గురవడం దివ్యకు కలిసివచ్చింది.
ఫైనల్ తొలి గేమ్లో మంచి ఆరంభం పొందినప్పటికీ దానిని విజయంలోకి మలచడంలో విఫలమయ్యారు. కానీ రెండో గేమ్లో నలుపు ముద్రాలతో ఆడినప్పటికీ అద్భుతంగా ప్రదర్శించారు.

### డైరెక్ట్ టైటిల్

గ్రాండ్మాస్టర్ టైటిల్ను సాధించడానికి, ఒక ఆటగాడు మూడు గ్రాండ్మాస్టర్ నార్మ్లను, 2500 రేటింగ్ను సాధించాలి. దివ్య ఫిడే మహిళల వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా డైరెక్ట్ టైటిల్ సాధించారు.ఇది ఆమెను కొనేరు హంపీ, హరిక ద్రోణవల్లి, ఆర్. వైశాలి తర్వాత భారతదేశం నాల్గవ మహిళా గ్రాండ్మాస్టర్గా నిలిచేలా చేస్తుంది. ఫిడే నిబంధనల ప్రకారం మూడు నార్మ్స్ , 2500 రేటింగ్ అవసరాన్ని దాటవేస్తుంది. దివ్య ఆక్రమణాత్మక , టాక్టికల్ చెస్ ఆడటంలో మంచి నైపుణ్యం సాధించారు. 19 సంవత్సరాల వయస్సులో, దివ్య తన ఆటలో అసాధారణమైన పరిపక్వతను ప్రదర్శిస్తున్నారని చెస్ ప్లేయర్లు ప్రశంసిస్తున్నారు.

### ఐదేళ్ల వయస్సు నుంచే

2005, డిసెంబర్ 9న మహారాష్ట్రలోని నాగ్ పుర్ లో జితేంద్ర దేశ్ ముఖ్, నమ్రతా దేశ్ ముఖ్ దంపతులకు జన్మించింది దివ్య. తల్లిదండ్రులు వృత్తి రీత్యా డాక్టర్లు. దివ్యకు ఐదేళ్ల వయస్సు నుంచే చెస్ పై ఇంట్రెస్ట్ ఉండటం చూసిన తల్లిదండ్రులు ఆమెకు ఆ ఆటలో శిక్షణ ఇప్పించారు. భవన్స్ భగవాన్ దాస్ పురోహిత్ విద్యామందిర్లో ప్రాథమిక విద్య అభ్యసించింది. ఆల్ ఇండియా ఫైనల్లో దివ్య దేశముఖ్, కోనేరు హంపిని 2.5-1.5 స్కోరుతో ఓడించారు. రాపిడ్ గేమ్లో మొదటి రౌండ్ను డ్రా చేశారు. రెండో రాపిడ్ రౌండ్లో విజయం సాధించారు. ఆ మ్యాచ్లో అనుభవజ్ఞురాలైన హంపి ప్రతి మెళకువకూ సమర్థవంతంగా ప్రత్యుత్తరం ఇచ్చారు. ఒక దశలో హంపి తన పావుని కోల్పోయారు. మ్యాచ్పై ఆధిపత్యం సాధించేం దుకు దివ్యను చిక్కుల్లో పడేసే ప్రయత్నం చేశారు. కానీ ఆ ప్రయత్నంలో రెండు బిషప్పులను (ఒంటలు) కోల్పో యారు. ఈ నేపథ్యంలో యువ క్రీడాకారిణికి పావుని ఆధారంగా పుంజుకునే అవకాశాన్ని అందుకుంది. దివ్య మహిళల వరల్డ్ చెస్ ఛాంపియన్గా నిలిచిన తొలి భారతీయ క్రీడాకారిణిగా గుర్తింపు పొందారు. విజయం సాధించిన వెంటనే దివ్య సంతోషంతో కన్నీళ్లు పెట్టుకుంది. ఆమె తన తల్లిని కౌగిలించుకున్న భావోద్వేగ క్షణాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.



### అండర్ డాగ్ గ్గా

ఇంటర్నేషనల్ మాస్టర్ అయిన దివ్య టైబ్రేక్లలోకి రావడంలో అండర్డాగ్గా నిలిచింది. ఎందుకంటే గేమ్స్ రాపిడ్ ఫార్మాట్లో ఆడబడ్డాయి. హంపి గత సంవత్సరం డిసెంబర్లో తన కెరీర్లో రెండవసారి వరల్డ్ రాపిడ్ ఛాంపియన్గా నిలిచింది. హంపి ప్రస్తుతం %ఖీ×ణజు% మహిళల రేటింగ్ జాబితాలో ప్రపంచంలో 5వ స్థానంలో ఉండగా, దివ్య ప్రపంచ 18వ స్థానంలో ఉంది (ఇది ఆమెను జాబితాలో నాల్గవ స్థానంలో ఉంచుతుంది). ఇతర ఫార్మాట్లలో కూడా హంపి నాగ్పూర్కు చెందిన టీనేజర్ కంటే చాలా ఎక్కువ స్థానంలో ఉంది. రాపిడ్లో, హంపి ప్రపంచంలో 10వ స్థానంలో ఉండగా, దివ్య 22వ స్థానంలో ఉంది. బ్లిట్జ్లో, వెటరన్ మహిళల్లో ప్రపంచంలో 10వ స్థానంలో ఉండగా, దివ్య 18వ స్థానంలో ఉంది.

### దేశ్ ముఖ్ భావోద్వేగం

తన విజయంపై దివ్య దేశ్ముఖ్ భావోద్వేగంతో స్పందిస్తూ, ఐఏఎన్ఎస్ ను ఉటంకిస్తూ ఇలా అంది: "ఇది విధి. టోర్నమెంట్కు ముందు, నేను ఇక్కడ గ్రాండ్మాస్టర్ నార్మ్ సంపాదించవచ్చని అనుకున్నాను. చివరకు, నేను గ్రాండ్మాస్టర్గా మారాను." నాగ్పూర్లో జన్మించిన ఈ టీనేజ్ క్రీడాకారిణి 2024లో బుడాపెస్ట్, హంగరీలో జరిగిన చెస్ ఒలింపియాడ్లో భారతదేశం స్వర్ణ పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. చెస్ ప్రపంచకప్ టైటిల్ గెలిచిన నాలుగో భారత మహిళ దివ్య, మరియు టైటిల్ కోసం ఇద్దరు భారతీయులు పోటీ పడటం ఇదే మొదటిసారి.దివ్య తన విజయంపై ఎమోషనల్ అయ్యింది. "ఇది విధి వల్ల జరిగింది. టోర్నమెంట్కు ముందు నేను ఇక్కడ గ్రాండ్మాస్టర్ నార్మ్ను సంపాదించవచ్చని అనుకున్నాను. చివరికి, నేను గ్రాండ్మాస్టర్ అయ్యాను" అని దివ్య అంది. "నేను ఖచ్చితంగా ఎండ్గేమ్స్ నేర్చుకోవాలి" అని ఆమె అంది. ఫైనల్ లో తొలి గేమ్ డ్రా గా ముగిసింది. సెకండ్ టై బ్రేక్ గేమ్ లో గెలుపొందింది. దివ్య విజయం తర్వాత హాల్ లో ఎమోషనల్ సీన్స్ కనిపించాయి. దివ్య తల్లి కళ్లలో నీళు కనిపించాయి.

### డాక్టర్ కావాలని

పెద్దయ్యాక తను కూడా వైద్యురాలిగా స్థిరపడాలనకుంది దివ్య. అయితే.. తానొకటి తలిస్తే విధి మరొకటి తలచినట్టు అనుకోకుండా చదరంగం వైపు ఆమె అడుగులు పడ్డాయి. భవాన్స్ భగవాన్దాస్ పురోహిత్ విద్యా మందిర్లో దివ్య జీవితంలో టర్నింగ్ పాయింట్. అక్కడే ఆమె చెస్ మీద ఆసక్తి పెంచుకుంది. దివ్య దేశ్ముఖ్ అనేక అంతర్జాతీయ జాతీయ టోర్నమెంట్లలో అద్భుతమైన ప్రతిభ చూపింది. జూన్ 2024లో, దివ్య 18 సంవత్సరాల వయస్సులో వరల్డ్ జూనియర్ గర్ల్స్ టైటిల్ను గెలుచుకుంది, కొనేరు హంపీ (2001), హరిక ద్రోణవల్లి (2008), సౌమ్య స్వామినాథన్ (2009) తర్వాత ఈ టైటిల్ గెలిచిన నాల్గవ భారతీయ చెస్ ప్లేయర్ గా నిలిచారు.

**బి.వి.రమణ**
**94407 40015**

### హాబీలు



కొత్త కొత్త ప్లేస్ లు చూడటం, సముద్రంలో బోటింగ్ చేయడం దివ్యకు చాలా ఇష్టమట. తన ట్రిప్స్ కు సంబంధించిన వీడియోలను ఇన్ స్టాగ్రామ్ లో పంచుకుంటుంది. అద్దం ముందుండి సెల్ఫీ తీసుకోవడం కూడా ఆమెకున్న హాబీస్ లో ఒకటి. తాను చెస్ క్వీన్ గా ఎదగడానికి కారణం తల్లిదండ్రులేనని దివ్య గర్వంగా చెప్తుంది. చెస్ ప్లేయర్ కాకపోయి ఉండుంటే తన పేరెంట్స్ లాగే డాక్టర్ లేదా.. ఆస్ట్రోనాట్ అయ్యేదాన్ని అని గతంలో కొన్నిసార్లు దివ్య చెప్పుకొచ్చింది. ప్రస్తుతం దేశంలో చెస్ మాస్టర్స్ ర్యాంకింగ్స్ లో సెకండ్ ప్లేస్ లో ఉంది.

### మహిళా గ్రాండ్ మాస్టర్ గా

మహారాష్ట్రలోని నాగ్పూర్ కు చెందిన దివ్యా దేశ్ ముఖ్ 2021లో భారతదేశం 21వ మహిళా గ్రాండ్మాస్టర్గా నిలిచారు. ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్ను గతంలోనే పొందారు. 2025 ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్కు చేరుకోవడం ద్వారా ఆమె మొదటి గ్రాండ్మాస్టర్ నార్మ్ను సాధించింది. ఇప్పుడు టైటిల్ కూడా సాధించి తిరుగులేని భవిష్యత్ ఉందని నిరూపించింది.




### ఏడేళ్ల వయసులోనే...

ఏడేళ్ల వయసులోనే తొలి జాతీయ టైటిల్ నెగ్గింది. అలాగే ఒలింపియాడ్ లో మూడుసార్లు గోల్డ్ మెడలిస్ట్ గా నిలిచింది. వరల్డ్ జూనియర్ ఛాంపియన్ షిప్, వరల్డ్ యూత్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్స్ గెలుచుకున్న దివ్య.. 2023లో ఇంటర్నేషనల్ చెస్ మాస్టర్ గా రాణించింది. 2024లో ఫిడే వరల్డ్ అండర్ 20 గర్ల్స్ చెస్ ఛాంపియన్ గా గెలిచి.. ఈ అరుదైన ఘనత సాధించిన నాల్గవ భారత క్రీడాకారిణిగా నిలిచింది. ఈ ఏడాది వరల్డ్ ర్యాపిడ్ అండ్ బ్లిడ్జ్ టీమ్ చెస్ ఛాంపియన్ షిప్ లో ప్రపంచ నంబర్ 1 క్రీడాకారిణి హౌయిఫాన్ పై విజయం సాధించింది.



సూర్య స్పోర్ట్స్

సూర్య
హైదరాబాద్
బుధవారం
30 జూలై 2025



# అసలైన హీరో ఆమెనే: ఆనంద్ మహీంద్ర ట్వీట్



దివ్య దేశ్ముఖ్ భారత చెస్ వర్గాల్లో ప్రస్తుతం ఈ పేరు మారుమ్రోగిపోతోంది. చదరంగ దిగ్గజాలు కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక లకు కూడా సాధ్యం కాని అరుదైన ఘనతను దివ్య సాధించడమే ఇందుకు కారణం. ఫిడే మహిళల ప్రపంచకప్ ఫైనల్లో ఏకంగా హంపినే ఓడించిన దివ్య.. ఈ టైటిల్ సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా తన పేరును చరిత్ర పుటల్లో లిఖించుకుంది.పంధొమిదేళ్ల వయసులోనే ఈ మహారాష్ట్ర అమ్మాయి ఈ అరుదైన రికార్డు సాధించడం మరో విశేషం. దూకుడుగా ఎత్తులకు పైఎత్తులు వేస్తూనే.. కీలక సమయాల్లో ఒత్తిడి దరిచేరనీయకుండా ప్రశాంతంగా ఉండటం దివ్యలోని అరుదైన లక్షణం. ప్రత్యర్థి ఎంతటివారైనా ఏమాత్రం తడబాటుకు లోనుకాకుండా తన పనిని పూర్తి చేయడంలో ఆమె దిట్ట.అందుకే భారత చదరంగ మహారాణిగా వెలుగొందుతున్న 38 ఏళ్ల హంపిని కూడా.. ఇంత చిన్నవయసులోనే దివ్య ఓడించగలిగింది. క్లాసిక్ గేమ్ను డ్రా చేసుకున్న దివ్య.. ర్యాపిడ్ రౌండ్స్లో మాత్రం చక్కటి ప్రదర్శనతో ఆద్యంతం సానుకూల దృక్పథంతో ముందుకు సాగి చాంపియన్గా అవతరించింది.ఈ నేపథ్యంలో దివ్య దేశ్ముఖ్పై ప్రశంసల జల్లు కురుస్తోంది. భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, క్రికెట్ లెజెండ్ సచిన్ టెండుల్కర్ తదితరులు దివ్యను కొనియాడగా.. తాజాగా వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్ర కూడా ఈ జాబితాలో చేరారు. అయితే, ఆయన దివ్యను ప్రశంసిస్తూనే ఆమె వెనుక ఉన్న అసలైన 'హీరో'కు కూడా క్రెడిట్ ఇవ్వడం విశేషం.ఈ మేరకు.. "ఫిడే ప్రపంచకప్–2025 విజేత దివ్య దేశ్ముఖ్. ఈ విజయంతో ఆమె గ్రాండ్ మాస్టర్ హోదాను కూడా పొందింది. పంధొమిదేళ్ల వయసులోనే ఈ ఘనత సాధించింది.అయినా, ప్రతీ గ్రాండ్ మాస్టర్ వెనుక ఓ తల్లి ఉంటుంది. ఎంతో మంది ఇలాంటి స్టార్ల వెనుక అన్సంగ్ హీరోగా నిలబడిపోతుంది" అంటూ దివ్య దేశ్ముఖ్ తన తల్లి నమ్రతను ఆలింగనం చేసుకున్న వీడియోను ఆనంద్ మహీంద్ర పంచుకున్నారు.ఇక ఆయన వ్యాఖ్యలతో నెటిజన్లు కూడా ఏకీభవిస్తున్నారు. ఈ సందర్భంగా చెన్నై చెస్ స్టార్లు ఆర్.ప్రజ్ఞానంద, ఆర్.వైశాలిల తల్లి నాగలక్ష్మిని గుర్తుచేస్తూ అమ్మలకు సెల్యూట్ అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.ప్రపంచకప్ గెలవగానే దివ్య తీవ్ర భావోద్వేగానికి లోనైంది. "ఈ విజయానుభూతిని ఆస్వాదిస్తున్నాను. దీని నుంచి తేరుకునేందుకు ఇంకా కొంత సమయం పడుతుంది. ఇక్కడికి వచ్చే ముందు నాకు ఒక్క జీఎం నార్మ్ కూడా లేదు.నేను ఎప్పుడు నార్మ్ సాధిస్తానో అని ఆలోచించేదాన్ని. కానీ ఇక్కడ ఇలా గ్రాండ్మాస్టర్ కావాలని నాకు రాసి పెట్టి ఉంది. నాకు ఈ ఆనందంలో మాటలు రావడం లేదు. ఈ విజయానికి ఎంతో ప్రత్యేకత ఉంది. నా దృష్టిలో ఇది ఆరంభం మాత్రమే. ముున్ముందు ఇంకా ఇలాంటివి చాలా సాధించాలని కోరుకుంటున్నా" అని పేర్కొంది. ఇక ఫైనల్ గెలవగానే తల్లి నమ్రతను హత్తుకుని దివ్య ఆనందభాష్పాలు రాల్చింది. ఆ తల్లి కూడా విజయగర్వంతో ఉప్పొంగిపోయింది. కాగా మహారాష్ట్రలోని నాగ్పూర్కు చెందిన దివ్య దేశ్ముఖ్ తల్లిదండ్రులు నమ్రత, జితేంద్ర దేశ్ముఖ్. వీరిద్దరూ డాక్టర్లే!

# ఆరేసిన అజ్మల్.. ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించిన పాకిస్తాన్




వరల్డ్ ఛాంపియన్షిప్ ఆఫ్ లెజెండ్స్లో పాకిస్తాన్ జట్టు వరుస విజయాలతో దూసుకుపోతుంది. ఈ ఎడిషన్లో ఇప్పటికే సెమీస్ బెర్త్ ఖరారు చేసుకున్న ఆ జట్టు.. ఇవాళ (జులై 29) ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించి టేబుల్ టాపర్గా నిలిచింది. ఈ మ్యాచ్లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న పాక్.. ఆస్ట్రేలియాను 11.5 ఓవర్లలోనే ఆలౌట్ చేసింది. స్టార్ స్పిన్నర్ సయీద్ అజ్మల్ 6 వికెట్లతో చెలరేగడంతో ఆసీస్ 74 పరుగులకే కుప్పకూలింది. అజ్మల్ ధాటికి ఆసీస్ ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. ఆ జట్టులో బెన్ డంక్ (26), కల్లమ్ ఫెర్గూసన్ (10) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. షాన్ మార్ష్ 7, క్రిస్ లిన్ 6, డి ఆర్సీ షార్ట్ 2, డేనియల్ క్రిస్టియన్ 0, బెన్ కటింగ్ 5, నాథన్ కౌల్టర్ నైల్ 0, పీటర్ సిడిల్ 5, స్టీవ్ ఓకీఫ్ 1, బ్రెట్ లీ 1 (నాటౌట్) పరుగులు చేశారు.పాక్ బౌలర్లలో అజ్మల్తో పాటు ఇమాద్ వసీం (3–0–11–2), సోహైల్ తన్వీర్ (2–0–8–1), సోహైల్ ఖాన్ (2–0–23–1) కూడా వికెట్లు తీశారు.అనంతరం 75 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన పాక్.. ఆడుతూపాడుతూ 7.5 ఓవర్లో వికెట్ కూడా కోల్పోకుండా విజయతీరాలకు చేరింది. ఓపెనర్లు షర్జీల్ ఖాన్ 23 బంతుల్లో 5 ఫోర్ల సాయంతో 32, సోహైబ్ మక్సూద్ 26 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 28 పరుగులు చేసి పాక్ను గెలుపు తీరాలు దాటించారు. ఆసీస్ కెప్టెన్ ఐదుగురు బౌలర్లను ప్రయోగించినా ఒక్క పాక్ వికెట్ను కూడా తీయలేకపోయారు.కాగా, ఈ టోర్నీలో పాక్తో పాటు సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా కూడా ఇదివరకే సెమీస్ బెర్త్ ఖరారు చేసుకున్నాయి. నాలుగో బెర్త్ కోసం ఇంగ్లండ్, వెస్టిండీస్, భారత్ మధ్య పోటీ జరుగుతుంది. ఈ టోర్నీలో టీమిండియా ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్లో మూడింట ఓడి సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇవాళ రాత్రి భారత్ తమ చివరి మ్యాచ్లో వెస్టిండీస్తో తలపడనుంది. ఈ మ్యాచ్లో టీమిండియా భారీ తేడాతో గెలిస్తే సెమీస్ బెర్త్ దక్కవచ్చు. భారత్ ఈ టోర్నీలో పాక్తో ఆడాల్సిన మ్యాచ్ను రద్దు చేసుకున్న విషయం తెలిసిందే.

# ఆసియా కప్లో భారత్- పాకి స్థాన్ మ్యాచ్ రద్దయ్యే అవకాశం లేదు!

ఇంటర్నెట్ డెస్క్: ఆసియా కప్లో భాగంగా సెప్టెంబర్ 14న గ్రూప్ దశలో భారత్ పాకిస్థాన్ల మధ్య మ్యాచ్ జరగనుంది. అయితే ఈ షెడ్యూలు విడుదలైన తర్వాత నుంచి సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం, పాకిస్థాన్తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో టీమ్ఇండియా.. ఆ దేశంతో క్రికెట్ మ్యాచ్ ఆడకూడదంటూ పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. అయితే ఈ మ్యాచ్ రద్దయ్యే అవకాశాలు లేవని తెలుస్తోంది. ఆసియా కప్లో మొత్తంగా టీమ్ఇండియా గరిష్ఠంగా మూడుసార్లు పాకిస్థాన్తో తలపడే అవకాశం ఉంది. 'ఇది ద్వైపాక్షిక పోటీ కాదు. బహుళ దేశాలు పాల్గొనే టోర్నమెంట్లో జరిగే మ్యాచ్. పాకిస్థాన్తో భారత్ మ్యాచ్లు ఆడకుంటే.. దాయాది జట్టుకు భారీ ప్రయోజనం కలుగుతుంది. కాబట్టి అది సరికాదు' అని అధికారిక వర్గాలు అంటున్నాయి. అలాగే ఈవిషయమై క్రీడా మంత్రిత్వశాఖ అధికారులు కూడా మాట్లాడారు. 'ప్రస్తుతానికి, జాతీయ క్రీడా పాలన బిల్లు ఇంకా ఆమోదం పొందలేదు. కాబట్టి.. బీసీసీఐ క్రీడా మంత్రిత్వ శాఖ పరిధిలోకి రాదు. అయితే బీసీసీఐ ప్రజల మనోభావాల మీద ఎలా స్పందిస్తుందో వేచి చూద్దాం' అని వారు అన్నారు. అయితే పాకిస్థాన్తో ద్వైపాక్షిక క్రీడా సంబంధాలకు మాత్రం తావులేదని క్రీడా మంత్రిత్వ శాఖ పేర్కొంది.డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) కేజీఎస్ ధిల్లాన్, పాకిస్థాన్తో క్రికెట్ సంబంధాలను పూర్తిగా బహిష్కరించాలని పిలుపునిచ్చిన ప్రముఖులలో ఒకరు. బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, క్రీడలు కొనసాగాలని పేర్కొన్నారు. అయితే, ఎనిమిది దేశాల జట్లు పాల్గొనే ఆసియా కప్ ఐసీసీ ఈవెంట్ కాదు. అలాగే.. ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మోహ్సిన్ నఖ్వీనే ఆసియా క్రికెట్ కౌన్సిల్కు అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నాడు. 2008 ముంబయి ఉగ్రదాడుల వెనక పాకిస్థాన్ హస్తం ఉన్న నేపథ్యంలో.. అప్పటినుంచి భారత్ ఆ దేశంతో




ద్వైపాక్షిక సిరీస్లో పాల్గొనడం లేదు. కానీ వరల్డ్కప్, ఛాంపియన్స్ ట్రోఫీ వంటి ఐసీసీ ఈవెంట్లలో ఇరు దేశాల జట్లు తటస్థ వేదికల మీదే తలపడుతున్నాయి.

# మహిళల యూరో ఫుట్బాల్ 2025 విజయం తర్వాత పరేడ్




మంగళవారం లండన్లో జరిగిన ఓపెన్–టాప్ బస్సు పరేడ్లో వేలాది మంది అభిమానులు ఇంగ్లాండ్ విజేత సింహరాశి జట్టును ఆనందంతో సత్కరించారు. ఆదివారం స్విస్ నగరమైన బాసెల్లో జరిగిన పెనాల్టీ షూటర్లో ప్రపంచ ఛాంపియన్స్ స్పెయిన్ను ఓడించి సరీనా వీగ్మాన్ జట్టు తమ యూరోపియన్ కిరీటాన్ని విజయవంతంగా కాపాడుకుంది, ఇది జాతీయ ఆనందాన్ని నింపింది. సోమవారం వారు ఇంటికి వెళ్లారు మరియు వెంటనే బ్రిటిష్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ యొక్క పని గృహమైన 10 డౌనింగ్ స్ట్రీట్కు రిసెప్షన్ కోసం తీసుకెళ్లబడ్డారు. మంగళవారం, స్విట్జర్లాండ్లో కీర్తి కోసం పరుగెత్తేటప్పుడు అవకాశాలను పదే పదే ధిక్కరించిన సింహరాశి జట్టు యొక్క ఆశ్చర్యకరమైన విజయాన్ని జరుపుకునే వంతు వచ్చింది.యూరోపియన్ ఛాంపియన్స్" అనే పదాలతో అలంకరించబడిన రెండు బస్సులు మధ్యాహ్నం కొద్దిసేపటి తర్వాత బూడిద రంగు ఆకాశం కింద బయలుదేరాయి.కెప్టెన్ లియా విలియమ్సన్ యూరో 2025 ట్రోఫీని గాలిలో పట్టుకున్నాడు మరియు మద్దతుదారులు చీర్స్తో మరియు వారి జెండాలను ఊపుతూ ప్రతిస్పందించారు.యూనియన్ జెండాలు మరియు సెయింట్ జార్జ్ క్రాస్తో నిండిన బస్సు రోడ్డు వెంబడి క్రాల్ చేస్తుండగా డెసిబెల్ కౌంట్ పెరిగింది, సైనిక బ్యాండ్ నేతృత్వంలో.ఆ తర్వాత భారీ జనసమూహం బకింగ్హామ్ ప్యాలెస్ వైపు రోడ్డు వెంట గుమిగూడింది, జట్టుతో పార్టీ చేసుకోవడానికి, రెండు పెద్ద స్క్రీన్లు టోర్నమెంట్ హైలైట్లను చూపిస్తున్నాయి.'ఇప్పటికీ మనం లేస్తాం'బకింగ్హామ్ ప్యాలెస్ వెలుపల ఉన్న వేదిక నుండి భావోద్వేగంతో విలియమ్సన్ మొదట మాట్లాడింది, ఆమె ది మాల్ వరకు ఏడుస్తూనే ఉందని చెప్పింది."ఫుట్బాల్ మ్యాచ్ గెలవడానికి చాలా మార్గాలు ఉన్నాయి మరియు మేము దానిని పదేపదే కష్టతరమైన మార్గంలో చేసాము" అని ఆమె చెప్పింది. "కానీ మేము ఇంగ్లాండ్ తరపున ఆడటం పట్ల ఎంత శ్రద్ధ వహిస్తామో, దానిని మేము ఎంతగా ప్రేమిస్తున్నామో మీరు చూడగలరని నేను అనుకుంటున్నాను."(విజయం) 2022 ఒక అద్భుత కథ, కానీ ఇది నిజంగా కష్టపడి సంపాదించినదిగా అనిపిస్తుంది మరియు మేము మా గురించి చాలా గర్వపడుతున్నాము."జట్టు తమ ప్రారంభ మ్యాచ్లో ఫ్రాన్స్తో ఓటమితో సహా ప్రతికూలతను అధిగమించిందని కెప్టెన్ చెప్పారు: "ఎదుర్కోవడానికి అసహ్యకరమైన విషయాలు, అయినప్పటికీ మేము పుంజుకుంటాము."ఆమె ఇలా జోడించింది: "మేము చేసే ప్రతి పని, స్పష్టంగా మేము దానిని మా కోసం మరియు మా జట్టు కోసం చేస్తాము, కానీ మేము దానిని దేశం కోసం చేస్తాము మరియు మేము దానిని యువతుల కోసం చేస్తాము."ఈ పని 30 లేదా 40 సంవత్సరాల క్రితం ఎప్పుడూ లేదు, మరియు మేము ప్రతి అడుగులోనూ చరిత్ర సృష్టిస్తున్నాము.చాలా ధన్యవాదాలు, మాతో ఉన్నందుకు చాలా ధన్యవాదాలు. మాతో ఉండండి, ఈ కథ ఇంకా పూర్తి కాలేదు."నైజీరియా గాయని బర్నా బాయ్తో వేదికపై నృత్యం చేయడానికి ముందు తన ఆటగాళ్ళు "వచ్చారు" అని వీగ్మాన్ ఉత్సాహంగా ఉన్న జనసమూహానికి చెప్పారు."నేను కొంచెం తక్కువ గందరగోళాన్ని ఆశించాను కానీ వారు పనులు త్వరగా పూర్తి చేస్తామనే వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదు" అని ఆమె చెప్పింది."కానీ మాకు ఎల్లప్పుడూ ఒక ప్రణాళిక ఉంటుంది, మరియు మేము దానిని అమలు చేయడానికి ప్రయత్నిస్తాము, మరియు మైదానంలో ఉన్న ఆటగాళ్ళు, మరియు మేము ఎల్లప్పుడూ ఆశను మరియు నమ్మకాన్ని కలిగి ఉన్నాము మరియు అది నిజంగా అవసరమైనప్పుడు మరియు అత్యవసరమైనప్పుడు వారు వచ్చారు."రెండు సంవత్సరాల క్రితం ప్రపంచ కప్ ఫైనల్లో స్పెయిన్పై ఘోర పరాజయాన్ని చవిచూసిన విగ్మాన్ జట్టుకు స్విట్జర్లాండ్లో విజయం తీపి ప్రతీకారంగా ఉంది.సోమవారం 10వ స్థానంలో ఉన్న లయన్సెస్ జట్టుకు ఉప ప్రధాన మంత్రి ఏంజెలా రేనర్ మరియు క్రీడా మంత్రి స్టెఫానీ పీకాక్ ఆతిథ్యం ఇచ్చారు, స్టార్మర్ స్కాట్లాండ్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ను కలిశారు.రేనర్ ఆటగాళ్లను "మహిళల ఫుట్బాల్కు ప్రతిభ మరియు ఉత్సాహానికి ప్రకాశవంతమైన ఉదాహరణ.

# న్యూజిలాండ్ జట్టుకు కొత్త కెప్టెన్



రేపటి నుంచి జింబాబ్వేతో ప్రారంభం కాబోయే రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్కు ముందు న్యూజిలాండ్ జట్టుకు భారీ షాక్ తగిలింది. భుజం గాయం కారణంగా ఆ జట్టు కెప్టెన్ టామ్ లాథమ్ తొలి మ్యాచ్కు దూరమయ్యాడు. లాథమ్ గైర్హాజరీలో మిచెల్ సాంట్నర్ న్యూజిలాండ్ జట్టుకు నాయకత్వం వహిస్తాడు. సాంట్నర్ న్యూజిలాండ్ టెస్ట్ జట్టుకు 32వ కెప్టెన్ అవుతాడు. లాథమ్ ఇటీవల ఇంగ్లండ్లో జరిగిన ఓ టీ20 మ్యాచ్ సందర్భంగా గాయపడ్డాడు. జింబాబ్వేతో తొలి టెస్ట్ సమయానికి లాథమ్ పూర్తిగా కోలుకోకపోవడంతో అతనికి ప్రత్యామ్నాయంగా సాంట్నర్ను కెప్టెన్గా ఎంపిక చేశారు.సాంట్నర్ ఇటీవల జింబాబ్వేలోనే జరిగిన ముక్కోణపు టీ20 సిరీస్లో న్యూజిలాండ్ను విజేతగా నిలిపాడు. ఈ టోర్నీ మొత్తంలో అజేయ జట్టుగా నిలిచిన న్యూజిలాండ్.. ఫైనల్లో సౌతాఫ్రికాతో జరిగిన క్లోజ్ ఫైట్లో 3 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ టోర్నీలో ఫైనల్ సహా అన్ని మ్యాచ్లో రాణించిన మ్యాట్ హెన్రీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, సిరీస్ అవార్డులు దక్కాయి.

జింబాబ్వే వర్సెస్ న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ షెడ్యూల్..జులై 30 నుంచి ఆగస్ట్ 3– తొలి టెస్ట్ (బులవాయో)ఆగస్ట్ 7 నుంచి 11– రెండో టెస్ట్ (బులవాయో)జింబాబ్వేతో టెస్ట్ సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టు..హెన్రీ నికోల్స్, విల్ యంగ్, రచిన్ రవీంద్ర, మైఖేల్ బ్రేస్వెల్, నాథన్ స్మిత్, మిచెల్ సాంట్నర్, డారిల్ మిచెల్, డెవాన్ కాన్వే, టామ్ బ్లండెల్, విలియమ్ ఓరూర్కీ, అజాజ్ పటేల్, జేకబ్ డఫీ, మాథ్యూ ఫిషర్, మ్యాచ్ హెన్రీ.

# ఇంగ్లండ్... తగ్గేదేలే



బాసెల్: డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్ మహిళల జట్టు యూరో ఫుట్బాల్ చాంపియన్షిప్లో టైటిల్ నిలబెట్టుకుంది. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి దాటాక జరిగిన హోరాహోరీ తుది పోరులో ఇంగ్లండ్ జట్టు పెనాల్టీ షూటౌట్లో 3–1తో స్పెయిన్పై విజయం సాధించింది. నిర్ణీత సమయంలో ఆఖరి క్షణం దాకా పోటా.పోటీగా పోరాడిన స్పెయిన్ పెనాల్టీ షూటౌట్లో అనూహ్యంగా చిత్తయ్యింది. కేవలం ఒకే ఒక్క స్ట్రయికర్ గోల్ చేయడం గమనార్హం. మరోవైపు ఇంగ్లండ్ బృందంలో ఇద్దరు బంతిని లక్ష్యాన్ని చేర్చడంలో విఫలమవగా... ముగ్గురు గోల్స్ చేశారు. అంతకుముందు నిర్ణీత సమయం ముగిసేసరికి ఇంగ్లండ్, స్పెయిన్ జట్లు 1–1 స్కోరుతో సమఉజ్జీలుగా నిలిచాయి. ముందుగా స్పెయిన్ శిబిరం నుంచి గోల్ నమోదైంది. తొలి అర్ధభాగంలోనే మరియాన కాల్డెంటే (25వ నిమిషంలో) గోల్ చేసి జట్టుకు శుభారంభాన్నిచ్చింది. 1–0తో ఆధిక్యంతోనే ప్రథమార్ధాన్ని ముగించింది. ద్వితీయార్ధం మొదలవగానే ఇంగ్లండ్ ప్లేయర్లు దాడులకు పదును పెట్టారు. ఈ క్రమంలో అలెసియా రుసో (57వ నిమిషంలో) గోల్ చేసి స్కోరును 1–1తో సమం చేసింది. తర్వాత ఇరుజట్ల ప్లేయర్లు ఎంతగా శ్రమించిన ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. నిర్ణీత సమయంలో ఫలితం తేలకపోవడంతో అదనపు సమయం ఆడించారు. అయినా... స్కోరులో ఏ మార్పు లేకపోవడంతో పెనాల్టీ షూటౌట్ అనివార్యమైంది. ఇక్కడ తొలి షాట్ నుంచే 'డ్రా' మొదలైంది. స్పెయిన్ ఒకటే గోల్ చేసినా... ఇంగ్లండ్ గెలిచేందుకు ఆఖరి షాట్ గోల్దాకా వేచిచూడక తప్పలేదు. ఎందుకంటే మొదట కిక్ మొదలుపెట్టిన ఇంగ్లండ్ జట్టులో బెత్ మీడ్ విఫలమైంది. స్పెయిన్ తరపున ప్యాట్రిసియా గూజారో గోల్ కొట్టడంతో నిర్ణీత సమయం మ్యాచ్లోలానే 1%–%0తో 'షూటౌట్'లోనూ తొలుత పైచేయి సాధించింది. అయితే ఇంగ్లండ్ ప్లేయర్లు అలెక్స్ గ్రీన్వుడ్, నియామి చార్లెస్లు వరుసగా షాట్లు కొట్టడంతో రేసులో పడగా... మరోవైపు స్పెయిన్ శిబిరంలో మరియానా, ఐతాన బొన్మటి విఫలమవడంతో ఇంగ్లండ్ అనూహ్యంగా 2–1తో ఆధిక్యంలోకి దూసుకొచ్చింది. నాలుగో షాట్ లియా విలియమ్సన్ (ఇంగ్లండ్), సాల్మ పారాల్యులో (స్పెయిన్) ఎవరి వల్లా కాలేదు. 2%–%1తో ఇక ఆఖరి ప్రయత్నానికి సిద్ధమయ్యారు. ఒకవేళ ఇంగ్లండ్ ఐదో షాట్ విఫలమై, స్పెయిన్ చేసి ఉంటే 2%–%2తో సమమై విజేత కోసం డ్రామా కొనసాగేది. కానీ క్లో కెల్లీ (ఇంగ్లండ్) స్పెయిన్కు ఆ ఆఖరి ఛాన్స్ ఇవ్వకుండా గోల్ చేసింది. 3%–%1తో ఫలితం రావడంతో స్పెయిన్ ఆఖరి షాట్ తీసుకోలేదు. 2022లో జరిగిన అమ్మాయిల యూరోలోనూ ఇంగ్లండే చాంపియన్గా నిలిచింది. సెయింట్ జాకబ్ పార్క్లో జరిగిన ఈ టైటిల్ పోరుకు 'రాయల్' హాజరు లభించింది. తుదిపోరును ప్రత్యక్షంగా తిలకించేందుకు బ్రిటన్ యువరాజు విలియమ్స్ (కింగ్ చార్లెస్ తనయుడు) కుమార్తె ప్రిన్సెస్ చార్లెట్తో విచ్చేశారు. ప్రిన్స్ విలియమ్స్ ఇంగ్లిష్ ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నారు. మరోవైపు స్పెయిన్ రాజవంశానికి చెందిన యువరాణి ప్రిన్సెస్ లియోనర్ తన సోదరి ఇన్ఫాంటా సోఫియాతో కలిసి టైటిల్ పోరును వీక్షించింది. సోఫియా 2023లో సిడ్నీలో జరిగిన ప్రపంచకప్ ఫైనల్ను తల్లి, స్పెయిన్ రాణి లెటిజియాతో కలిసి వీక్షించింది. ఆ మ్యాచ్లో స్పెయిన్ విజేతగా నిలిచింది. మొత్తానికి 2023 ప్రపంచకప్, 2024 యూఈఎఫ్ఏ నేషన్స్ లీగ్ టైటిళ్లతో జోరుమీదున్న స్పెయిన్ వరుసగా మూడో ఏడాది ప్రతిష్టాత్మక టైటిల్ గెలవాలనే గంపెడాశలతో బరిలోకి దిగింది. కానీ తుదిమెట్టుపై చతికిలబడింది. దీంతో 'యూరో' కప్ స్పెయిన్ మహిళల జట్టుకు ఇన్నేళ్లయినా అందని ద్రాక్షగానే ఉంది.

# సమ్మర్కు రెండు స్వర్ణాలు



సింగపూర్: అగ్రశ్రేణి స్విమ్మర్ సమ్మర్ మెకింటోష్ ప్రపంచ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ను ఘనంగా ఆరంభించింది. ఆమె రెండు రోజుల్లో రెండు స్వర్ణాలు ఖాతాలో వేసుకుంది. 18 ఏళ్ల ఈ కెనడా అమ్మాయి సోమవారం 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లీ రేసును 2 నిమిషాల 6.69 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. అంతకుముందు ఆమె 400 మీటర్ల ఫ్రీస్టైల్ రేసునూ నెగ్గింది. ఒక ప్రపంచ ఛాంపియన్షిప్లో అయిదు స్వర్ణాలు సాధించిన అమెరికా దిగ్గజం మైకేల్ ఫెల్ప్స్ రికార్డుపై సమ్మర్ గురి పెట్టింది. ఆమె 400 మీటర్ల వ్యక్తిగత మెడ్లీ, 800 మీటర్ల ఫ్రీస్టైల్, 200 మీటర్ల బటర్ఫ్లై ఈవెంట్లలోనూ పోటీ పడనుంది.

సాజన్ ప్రకాష్ విఫలం: ప్రపంచ స్విమ్మింగ్లో భారత క్రీడాకారుల పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. తొలి రోజు ఆర్యన్, లిఖిత్ నిరాశపరచగా.. రెండో రోజు సాజన్ ప్రకాష్ విఫలమయ్యాడు. 200 మీటర్ల ఫ్రీస్టైల్ను 1 నిమిషం 51.57 సెకన్లలో పూర్తి చేసిన ప్రకాష్ 43వ స్థానానికి పరిమితమయ్యాడు.

# ఆగస్ట్ 2న 'కూలీ' ట్రైలర్



సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేర తో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు.

ఈ రోజు మేకర్స్ బిగ్ అప్డేట్ ఇచ్చారు. ఎంతగానో ఎదురుచూస్తున్న కూలీ ట్రైలర్ ఆగస్ట్ 2న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. రజనీకాంత్, నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్ర.. స్టార్స్ అందరూ పవర్ ఫుల్ లుక్స్ లో కనిపించిన ట్రైలర్ ఎనౌన్స్ మెంట్ పోస్టర్ అదిరిపోయింది.

డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఈ చిత్రంలో సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్ గ్రాండ్ గా విడుదల చేయనుంది.

# వార్ 2 లోని అన్ని భాషల్లో లవ్ సాంగ్



సూపర్ స్టార్ హృతిక్ రోషన్ కియారా అద్వానీ నటించిన వార్ 2 నుండి మొదటి పాట జూలై 31న తెలుగు, తమిళం, హిందీ భాషలలో విడుదల కానుంది. ఈ పాటను కియారా అద్వానీ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయబోతున్నారు. హృతిక్ రోషన్ మరియు కియారా అద్వానీ నుండి వస్తోన్న ఈ రొమాంటిక్ ట్రాక్ ఒక ఫ్లాష్బ్యాక్ సాంగ్, ఇది హృతిక్ కబీర్ మరియు కియారా కావ్య గా ఎమోషన్ సాంగ్ గా తెరకెక్కింది, ఈ సాంగ్ కబీర్ గతాన్ని తిరిగి గుర్తుచేసే లవ్ సాంగ్ గా చెప్పవచ్చు.

ఈ రొమాంటిక్ సాంగ్ హృతిక్ యొక్క రహస్యమైన గూఢచారి మరియు కియారా ఫ్రాంచైజీకి కొత్తగా జోడించబడిన వారి మధ్య నేపథ్య కథలోకి తీసుకొనివెళుతోంది. వార్ 2 టీజర్ మరియు ట్రైలర్ కబీర్ యొక్క మోసపూరిత పంథాను మరియు అధిక-పనుల యాక్షన్ను టీజ్ చేయగా, ఫ్లాష్బ్యాక్ ట్రాక్ భావోద్వేగాలను జోడిస్తుంది, అభిమానులకు ఈ మిషన్ వెనుక ఉన్న వ్యక్తి గురించి తెలియజేస్తోంది.

రోమ్ ,టస్కానీతో సహా ఉత్కంఠభరితమైన యూరోపియన్ ప్రదేశాలలో చిత్రీకరించబడిన ఈ పాట, సెట్ నుండి లీక్ అయిన విజువల్స్ వైరల్ అయినప్పుడు ఇప్పటికే భారీ సంచలనాన్ని సృష్టించింది. ఇప్పుడు, అభిమానులు ఆ విజువల్స్ను సజీవంగా ఉండే పాటలో చూడటానికి ఎదురు చూడవచ్చు, ఈ సాంగ్ వినడానికి మరియు చూడడానికి ఇంప్రెసివ్ గా ఉండనుంది.

# ఆగస్టు 1 థాంక్యూ డియర్ ట్రైలర్



మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా తోట శ్రీకాంత్ రచన దర్శకత్వంలో ఆగస్టు 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘుముద్ర, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్యపాత్రలు పోషించగా వీర శంకర్ నాగ మహేష్ రవి ప్రకాష్ చత్రపతి శేఖర్ బలగం సుజాత సంక్రాంతి శ్రీనివాస్ నాయుడు తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారు. ఈ చిత్రానికి పి.ఎల్.కె రెడ్డి డిఓపిగా పని చేయగా సుభాష్ ఆనంద్ సంగీతాన్ని అందించారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి ఒక పాటను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ లాంచ్ చేయగా చిత్ర టీజర్ ను సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ లాంచ్ చేశారు. చిత్ర విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా నేడు థాంక్యూ డియర్ చిత్ర బృందం ఈ చిత్ర ట్రైలర్ ను విడుదల చేయడం జరిగింది. ఇక ఈ చిత్ర ట్రైలర్ చూస్తుంటే ఇద్దరు అమ్మాయిల మధ్య నలిగిపోయే ఒక ప్రేమికుడు కనిపిస్తున్నాడు. అయితే అప్పటికే రేఖ నిరోషాతో పెళ్లయిన ధనుష్ రఘుముద్ర ట్రైలర్ చూస్తుంటే హెబ్బా పటేల్తో ప్రేమలో పడినట్లు తెలుస్తుంది. వారి ఇద్దరి మధ్య ధనుష్ ఎలా మేనేజ్ చేశాడు ట్రైలర్లో చూస్తుంటే ఎంతో ఆసక్తికరంగా అనిపిస్తుంది. ట్రైలర్ లోని డైలాగులు అటు హాస్యంగా అలాగే ఇటు ట్రెండ్ కు తగ్గట్లు ఉన్నాయి. అదేవిధంగా సినిమాలో ఎన్నో మలుపులతో కూడిన సస్పెన్షన్ ఉన్నట్లు అర్థమవుతుంది. ట్రైలర్ లోని బిజిఎం సినిమాకు ప్లస్ అవ్వడానికి సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ట్రైలర్ విజువల్స్ వస్తుంటే నిర్మాణ విలువలు అద్భుతంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది.

# ఉస్తాద్ భగత్ సింగ్ క్లైమాక్స్ చిత్రీకరణ పూర్తి



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవన్ కళ్యాణ్-హరీష్ శంకర్ కలయికలో వస్తున్న చిత్రం కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ తన బాధ్యతలతో బిజీగా ఉన్నప్పటికీ, క్యాబినెట్ సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ, హరి హర వీరమల్లు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నప్పటికీ.. 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పవర్ స్టార్ యొక్క అంకితభావం మరియు కష్టపడి పనిచేసే స్వభావానికి ఇది నిదర్శనంగా చెప్పవచ్చు.

ఈ సినిమా క్లైమాక్స్ చిత్రీకరణను తాజాగా చిత్ర బృందం పూర్తి చేసింది. దర్శకుడు హరీష్ శంకర్ భావోద్వేగాలు మరియు యాక్షన్ తో కూడిన అద్భుతమైన క్లైమాక్స్ ను రూపొందించారు. ఈ చిత్రానికి ప్రధాన బలాలలో ఒకటిగా నిలిచే ఈ అత్యంత పవర్ ఫుల్ సీక్వెన్స్ కు నబకాంత మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు.

పవన్ కళ్యాణ్ యొక్క అత్యుత్తమ ప్రదర్శనతో ఈ సీక్వెన్స్ అద్భుతంగా వచ్చింది.

చిత్రీకరణ పూర్తయిన తర్వాత, నబకాంత మాస్టర్ బృందానికి మరియు ఫైటర్లు అందరికీ ఫోటోగ్రాఫ్స్ ఇచ్చిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, క్లైమాక్స్ సీక్వెన్స్ అద్భుతంగా రావడానికి కృషి చేసినందుకు వారిని అభినందించారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు.. మాస్ ప్రేక్షకులు, యాక్షన్ ప్రియులు మెచ్చేలా ఈ చిత్రం ఉంటుందని నిర్మాతలు హామీ ఇచ్చారు.

ఈ చిత్రంలో శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. పార్థిబన్, కె.ఎస్. రవికుమార్, రాంకీ, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, నాగ మహేష్, టెంపర్ వంశీ తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

# కింగ్డమ్ విజయ్ దేవరకొండ కెరీర్‌లో మైల్ స్టోన్‌గా నిలుస్తుంది



ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం కింగ్డమ్. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న కింగ్డమ్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి తీసుకువెళ్ళింది.

సోమవారం(జూలై 26) సాయంత్రం హైదరాబాద్ లోని యూసఫ్గూడ పోలీస్ గ్రౌండ్స్ లో కింగ్డమ్ ప్రీ రిలీజ్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. అభిమానుల కోలాహలం నడుమ అతిరథ మహారథుల సమక్షంలో వైభవంగా జరిగిన ఈ వేడుకలో అనిరుధ్ సంగీత ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కింగ్డమ్ ప్రీ రిలీజ్ వేడుకలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. మరో రెండు రోజుల్లో జులై 31న మిమ్మల్ని థియేటర్లలో కలవబోతున్నాం. మనసులో కొంచెం భయం ఉంది, అదే సమయంలో ఓ మంచి సినిమా చేశామనే సంతృప్తి ఉంది. కింగ్డమ్ అవుట్ పుట్ పట్ల టీమ్ అందరం సంతోషంగా ఉన్నాము. ఈరోజు నేను అభిమానుల గురించి ప్రత్యేకంగా మాట్లాడాలి అనుకుంటున్నాను. మీరు నాకు దేవుడిచ్చిన వరం. సినిమాలు హిట్ అయినా, ఫ్లాప్ అయినా.. అదే ప్రేమ, అదే నమ్మకం నాపై చూపిస్తున్నారు. ఈ రోజు ఫ్యాన్ మీట్ లో దాదాపు రెండు వేల మందిని కలిశాను. అందులో ఎక్కువమంది నాతో చెప్పిన మాట 'అన్నా ఈసారి మనం హిట్ కొడుతున్నాం'.

నన్ను మీ వాడిని చేసేసుకున్నారు. నా విజయాన్ని చూడాలని మీరు కోరుకుంటున్నాను. సినిమా వల్లే మీకు నేను పరిచయం అయ్యాను. మీ కోసం ప్రతి సినిమాకి ప్రాణం పెట్టి పనిచేస్తాను. మీరందరూ నా నుంచి కోరుకుంటున్న హిట్ కింగ్డమ్‌తో రాబోతుంది. ఇది విజయ్ దేవరకొండ కింగ్డమ్ కాదు.. గౌతమ్ తిన్ననూరి కింగ్డమ్. ఈ కథ ఆలోచన పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఈ సినిమా పని మీదే ఉన్నాడు గౌతమ్. ఒక పర్ఫెక్ట్ సినిమా ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఇప్పటికీ వర్క్ చేస్తున్నాడు. అందుకే ఈ వేడుకకి రాలేకపోయాడు.

ఆ తర్వాత ఇది అనిరుధ్ రవిచందర్ కింగ్డమ్.

పాటలు ఇప్పటికే విన్నాము. నేపథ్యం సంగీతం కూడా అదిరిపోతుంది. నా సినిమాకి అనిరుధ్ సంగీతం అందిస్తే బాగుంటుంది అనుకునేవాడిని. అది కింగ్డమ్‌తో నెరవేరింది. తన సంగీతంతో సినిమాని మరో స్థాయికి తీసుకెళ్ళాడు. ఆ తర్వాత ఇది ఎడిటర్ నవీన్ నూలి కింగ్డమ్. నాలో ఒక ఫైర్ ఉంటుంది. మా వాళ్లకి బెస్ట్ ఇవ్వాలని కోరిక ఉంటుంది. ఈసారి నాకు ఇంత ఫైర్ ఉన్న టీమ్ దొరికింది. అలాగే ఇది నాగవంశీ కింగ్డమ్. ఎంతో రిస్క్ చేసి ఈ సినిమా చేశారు.

## సౌత్‌లో చక్రం తిప్పుతున్న కన్నడ భామ



అదృష్టం ఎప్పుడు ఎలా ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. రుక్మిణి వసంత్ ప్రస్తుతం ఆమె పలు భాషల్లో సినిమాలు చేస్తూ ఎంతో బిజీగా మారిపోయారు. 2019లో బీర్బల్ ట్రయాలజీ సినిమాతో తన కెరీర్ ను మొదలుపెట్టిన రుక్మిణి ఆ తర్వాత బాలీవుడ్ లో అప్స్టార్ట్స్ లో కనిపించారు. అయితే రుక్మిణి ముందు పలు సినిమాల్లో నటించినప్పటికీ ఆమెకు గుర్తింపు తెచ్చిన సినిమా మాత్రం సప్త సాగరాలు దాటి సినిమానే. సప్త సాగారాలు దాటి సినిమాతో నటిగా గుర్తింపు ఆ సినిమాతో నటిగా ఎంతో గుర్తింపు, ఎన్నో అవార్డులను అందుకున్నారు రుక్మిణి. సప్త సాగరాలు దాటి సైడ్ ఎ తర్వాత దానికి సీక్వెల్ లో కూడా నటించి అందరినీ తన గురించి, తన నటన గురించి మాట్లాడుకునేలా చేశారు రుక్మిణి. శివరాజ్ కుమార్ కు జోడీగా భైరతి రణగ్లో ప్రధాన పాత్రను పోషించిన రుక్మిణి ఆ తర్వాత నిఖిల్ తో కలిసి అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమాలో నటించి ఆ సినిమాతో టాలీవుడ్ కు పరిచయమయ్యారు. అయితే ఆ సినిమా దారుణమైన ఫ్లావుగా నిలిచింది. రిలీజ్ కు రెడీ అవుతున్న మదరాసి అయితే ఇండస్ట్రీలోకి వచ్చిన తక్కువ కాలంలోనే ఈ కన్నడ భామ కోలీవుడ్ దృష్టిలో పడ్డారు. అందులో భాగంగానే ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శివ కార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న మదరాసి సినిమాలో ఛాన్స్ దక్కింది. ప్రస్తుతం మదరాసి సినిమా రిలీజ్ కు రెడీ అవుతుండగా, ఆ సినిమా సెట్స్ పై ఉన్నప్పుడే విజయ్ సేతుపతితో కలిసి రుక్మిణి ఏస్ అనే సినిమా చేశారు.

# 'తెలుసు కదా' టీం



స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ డ్రామా తెలుసు కదా, ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. థమన్ ఎస్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. మేకర్స్ ఫస్ట్ సింగిల్ - మల్లికా గంధను లాంచ్ చేయడం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభించారు.మల్లికా గంధ లవ్ అండ్ మ్యూజికల్ మ్యాజిక్ తో మనసును తాకే అద్భుతమైన పాట. ట్యూన్, విజువల్స్ ప్రతీదీ ప్రేమ భావోద్వేగాలను బ్యూటీఫుల్ గా ప్రజెంట్ చేస్తోంది. థమన్ ఎస్ కంపోజిషన్ బ్రిలియంట్ గా వుంది. తంబురా, ఫ్లూట్ లాంటి ట్రెడిషనల్ వాయిద్యాల్ని మోడరన్ టచ్ లో వినిపించడం అదిరిపోయింది.సిద్ శ్రీరామ్ వాయిస్ మాటల్లో చెప్పలేనంత ఫీల్ ని ఇస్తుంది. అతని వాయిస్ లోని ఇంటెన్సిటీ పాటకి ఓ ప్రత్యేక స్టయిల్ ని తీసుకొచ్చింది. దర్శకురాలు నీరజా కోన, సినిమాటోగ్రాఫర్ జ్ఞాన శేఖర్ వి.ఎస్ కలసి ప్రేమ ప్రపంచాన్ని తెరపై అద్భుతంగా మలిచారు. ప్రతీ ఫ్రేమ్ విజువల్ ఫీస్ట్ లా వుంది. సిద్ధు జొన్నలగడ్డ, రాశీ ఖన్నా మధ్య ఉన్న కెమిస్ట్రీ, ఇద్దరి నేచురల్ బాడీ లాంగ్వేజ్ సాంగ్ కు మరింత బ్యూటీని యాడ్ చేశాయి. రొమాంటిక్ సీన్స్, జోష్ నింపే డ్యాన్స్ మూమెంట్స్ తో అదరగొట్టారు. లవ్ అండ్ మ్యూజికల్ సెలబ్రేషన్స్ కు ఇది పర్ఫెక్ట్ సాంగ్ గా నిలిచింది.

# సతీ లీలావతి టీజర్



లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం సతీ లీలావతి. ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్పై నాగమోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి) ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. భార్య, భర్త మధ్య ఉండే అనుబంధాన్ని ఎమోషనల్గానే కాకుండా ఎంటర్టైనింగ్గానూ తెరకెక్కించిన ఫన్నీ ఎంటర్టైనర్ సతీ లీలావతి. మంగళవారం రోజున మేకర్స్ మూవీ టీజర్ను విడుదల చేశారు. టీజర్ను గమనిస్తే లావణ్య, దేవ్ మోహన్ జంట పెళ్లి చేసుకుని ఆనందంగా ఉంటుంది. కానీ నెక్ట్స్ సీన్లోనే దేవ్ మోహన్ను లావణ్య కొట్టి కట్టేసుంటుంది.

వారి మధ్య జరిగే గొడవకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను టీజర్లో మనం గమనించవచ్చు. అలాగే భార్య భర్తల మధ్య జరిగే గొడవలో వి.కె.నరేష్, వి.టి.వి.గణేష్, సప్తగిరి, జాఫర్, మొట్ట రాజేంద్రన్ ఎందుకు ఇన్ వాల్వ్ అయ్యారు. అసలు గొడవేంటి? అనే విషయాలను తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందేనంటున్నారు దర్శక నిర్మాతలు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044